
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



5

మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ

## తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే..

# తెలుగు జాతి పురోగతి

- జల వివాదాల శాశ్వత పరిష్కారం నా లక్ష్యం
- సాగునీటి వ్యవస్థకు దారి చూపించింది ఎన్టీఆర్
- కాళేశ్వరం నిర్మాణానికి నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు
- మాతృభాషను కాపాడుకోవటం మనందరి బాధ్యత
- 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తెలుగుభాష పరిరక్షణ ఉద్యమానికి సీఎం పిలుపు
- తపాలాశాఖ ప్రత్యేక కవర్ ఆవిష్కరణ

2

*ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యాలుగా గుంటూరులో నిర్వహించిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరవ్వడం సంతోషంగా ఉంది. కవిత్రయం నుంచి శ్రీకృష్ణ దేవరాయుల ఆస్థానంలోని అష్టదిగ్గజాల వరకు... గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు తెలుగు భాషకు వైభవాన్ని చేకూర్చిన కవులను, సాహితీవేత్తలను, మహనీయులను స్మరించుకున్నాం. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములును, తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్ సేవలను గుర్తుచేసుకున్నాం. భాష ఉంటేనే జాతి ఉనికి ఉంటుంది. మన సంస్కృతిని, మన జాతిని ముందుకు నడిపించేది మన తెలుగు భాషే. మన మాతృ భాష తెలుగు పరిరక్షణకు, వైభవానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. సభికుల కోరిక మేరకు ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తాం అని ప్రకటించాను. వివిధ దేవాలయాల్లో ఆస్థాన విద్వాంసులను, ఆస్థాన కవులను నియమించాలన్న విన్నపాన్ని పరిగణలోకి తీసుకుంటాం.*

– సీఎం చంద్రబాబు నాయుడు





## వేగం.. పౌర సేవల్లో కీలకం

- అన్ని అంశాల్లోనూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అమలు
- కొత్త ఏడాదిలో ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

4

### ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో..

## ఏపీ వర్సిటీలు మెరుగుపడాలి

- విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించే బోధన కావాలి
- వైస్ చాన్సలర్ల సమావేశంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

6

## ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే..!

- వైసీపీకి సరిగ్గా సరిపోయే నానుడి
- తమ తప్పులకు కూటమిది బాధ్యత అన్నట్టుగా బొంకులు
- 108 అంబులెన్స్‌లు, రాయలసీమ లిఫ్ట్‌పై తొండాట
- వైసీపీ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతున్న కూటమి సర్కార్

10

### ఓఎన్జీసీ డ్రిల్ సైట్‌లో గ్యాస్ లీక్..

## ఎగిసిపడిన అగ్నికీలలు



- కోనసీమలో కలకలం
- ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా
- మంటలు వెంటనే అదుపుచేయాలి
- గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
- రంగంలోకి ఓఎన్జీసీ సాంకేతిక నిపుణులు

5

### నాలెడ్జ్ బేస్డ్ సొసైటీ తయారీలో

## యూనివర్సిటీలది కీలకపాత్ర



- వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు... సంస్కరణల అంబాసిడర్లు
- ఐదు అంశాలపై వీసీలు దృష్టి సారించాలి
- ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి
- పాఠ్యప్రణాళికలను నిరంతరం సమీక్షించి నవీకరించాలి
- ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా తయారుచేయడమే మా లక్ష్యం
- వైస్ చాన్సలర్ల సమావేశంలో మంత్రి నారా లోకేష్

7

చైతన్యరథం

# తెలుగు రాష్ట్రాల ఐక్యతతోనే...

# తెలుగు జాతి పురోగతి

- జల వివాదాల శాశ్వత పరిష్కారం నా లక్ష్యం
- సాగునీటి వ్యవస్థకు దారి చూపించింది ఎన్టీఆర్
- కాళేశ్వరం నిర్మాణానికి నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు
- మాతృభాషను కాపాడుకోవటం మనందరి బాధ్యత
- 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తెలుగుభాష పరిరక్షణ ఉద్యమానికి సీఎం పిలుపు
- తపాలాశాఖ ప్రత్యేక కవర్ ఆవిష్కరణ



గుంటూరు (చైతన్యరథం): తెలుగు రాష్ట్రాలు సమైక్యంగా ఉంటేనే తెలుగు జాతి పురోగతి సాధ్యమవుతుందని... ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలు శాశ్వతంగా పరిష్కారం కావాలన్నదే తన లక్ష్యమని... తెలుగు వారంతా ఐక్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. గుంటూరులో శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు సోమవారం ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజుతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకుని తపాల శాఖ రూపొందించిన ప్రత్యేక కవర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ... మనం రెండు రాష్ట్రాలుగా ఉన్నా, తెలుగే మనకు మాతృభాష అన్నారు. తెలుగు వారంతా ఐకమత్యంగా ఉంటేనే అగ్రస్థానంలో నిలుస్తాం. సాగునీటి వ్యవస్థకు దారి చూపింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ కాలువలు తెచ్చారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి లిఫ్ట్, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశాను. కృష్ణా డెల్టా ఆధునీకరణతో నీటిని పొదుపు చేసి 20 టీఎంసీల నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశాం. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టాం. ఆంధ్రా ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తెచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరు అందించాం. ప్రతి ఏడాది గోదావరి నుంచి 3 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. గతేడాది కృష్ణా, గోదావరి నదుల నుంచి సుమారు 6,282 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వెళ్లాయి. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీళ్లను తెలంగాణ వాడుకున్నా, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదు. ఏపీలో నదులను అన్నింటినీ అనుసంధానించాలి. కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## మాతృ భాష పరిరక్షణ మన బాధ్యత

ఘన చరిత్ర కలిగిన మన మాతృ భాషను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలి. సంక్రాంతికి ముందే మనకు అమ్మ భాష పండుగ వచ్చింది. మాతృభాషకు మనం ఇచ్చే గౌరవ వందనమే ఈ ప్రపంచ తెలుగు మహా సభలు. ఈ మహత్తర కార్యక్రమాన్ని తలపెట్టిన ఆంధ్ర సారస్వత పరిషత్‌కు నా ప్రత్యేక అభినందనలు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరును ఈ వేదికకు పెట్టినందుకు కృతజ్ఞతలు. తెలుగు భాషకు ఎంతో ఘన చరిత్ర ఉంది. వందలాది భాషలున్న మన దేశంలో కేవలం 6 భాషలకే ప్రాచీన హోదా లభించాయి. అందులో తెలుగు ఉండటం మనందరికీ గర్వకారణం. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో తెలుగు మాట్లాడేవారే ఎక్కువ మంది ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారి సంఖ్య 10 కోట్లకు పైగానే ఉంది. ఈ సభలకు 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం సంతోషదాయకం. ఇలాంటి సభలు తెలుగు భాష పరిరక్షణకు, భాష గొప్పదనాన్ని చాటేందుకు ఉపయోగపడతాయి. తమిళనాడు, కర్నాటక, ఒడిశా, బెంగాల్‌లో కూడా తెలుగు చదివే విద్యార్థులు ఉన్నారు. దేశంలో జాతీయ భావన పెరగాలి. ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలి. ఇది దేశ ప్రజల మధ్య ఐక్యత తెస్తుంది. ఏ భాష తక్కువా కాదు... ఎక్కువా కాదు. మాతృభాష అమ్మతో సమానం. భాష అనేది మన సంస్కృతిని ముందుకు తీసుకు వెళుతుంది. మన అస్తిత్వాన్ని కాపాడుతుంది. అమ్మ భాషే లేకపోతే మన జీవితాలకు, మన జాతికి అర్థమే ఉండదని ముఖ్యమంత్రి అన్నారు.

## తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహనీయులు

తెలుగు సాహిత్యంలో మనకు ముందుగా గుర్తు వచ్చేది అదికవి నన్నయ్య రాసిన మహాభారతం. కవిత్రయం నుంచి అష్ట దిగ్గజాల వరకు... గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు... ఎందరో మహానుభావులు తెలుగు భాషకు సేవ చేశారు. తెలుగు వైభవాన్ని చాటారు. పోతన భాగవతం, శ్రీనాథుడి భీమ ఖండం, వేమన, సుమతి, భాస్కర పద్యాలను మర్చిపోలేం. అన్నమయ్య, రామదాసు, వెంగమాంబ, మొల్ల ఇలా భక్తి మార్గంలోనూ తెలుగుకు వన్నె తెచ్చారు. తెలుగును విశ్వవ్యాప్తం చేశారు. తెలుగు సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణ, సి. నారాయణ రెడ్డి, రావూరి భరద్వాజ... జ్ఞానపీఠ్ అవార్డులు సొంతం చేసుకుని మన ఖ్యాతిని మరింత పెంచారు. గ్రాంథిక భాషకే పరిమితమైన తెలుగు వచనాన్ని ప్రజల వ్యవహార భాషగా మార్చిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తిని తెలుగు జాతి మర్చిపోదు. మద్రాసీలని పిలిచిన వారందరికీ తెలుగు వారి ఆత్మగౌరవం ఏమిటో చూపించిన వ్యక్తి ఎన్టీఆర్. నేను తెలుగువాడిని నాది తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. దేశంలో మొదటిసారి భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు. ఆనాడు తెలుగు జాతి ఐక్యత కోసం బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాషకు రామోజీ రావు చేసిన సేవను మరిచిపోలేం. సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిన పీవీ నరసింహారావు తెలుగు వారు కావడం మనకు గర్వ కారణం. ఇటాలియన్ యాత్రికుడు 'నికోలో డి కాంటే' తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్నారు. తమిళ కవి సుబ్రమణ్య భారతి 'సుందర తెలుంగై' అని కీర్తించారు. మన ప్రాస - యాస, మన సంధులు - సమాసాలు, మన సామెతలు-పొడుపు కథలు అన్నీ మనకే ప్రత్యేకం. అందుకే దేశ బాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు కీర్తించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్ సేవలు అభినందనీయం

తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి కోసం ఆంధ్ర సారస్వత్ పరిషత్ సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ సభల ద్వారా విదేశాల నుంచి తెలుగు ప్రతినిధుల్ని ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. కవి సమ్మేళనాలు, సదస్సులు, పుస్తక ప్రదర్శనలతో తెలుగు సంస్కృతిని సదస్సులో చాటారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న వారికి, ప్రతిభ చూపిన వారికి పూర్ణ కుంభ పురస్కారాలు, ఆంధ్ర శ్రీ - ఆంధ్ర సారస్వత రత్న వంటి అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం. నాడు 1911లో చెన్నయ్‌లో నాటిన చిన్న విత్తనం 1949లో హైదరాబాద్‌లో ఆంధ్ర సారస్వత పరిషత్‌గా ఎదిగింది. ఇప్పుడు మరింతగా విస్తరిస్తోంది. గజల్ శ్రీనివాస్, కడిమిళ్ల వరప్రసాద్, మేడికొండ శ్రీనివాస్, చక్రావధానుల రెడ్డప్ప వంటి వారు 2017లో ఆంధ్ర సారస్వత్ పరిషత్‌కు మళ్లీ ఊపిరి పోశారు. 2022లో భీమవరంలో, 2024లో రాజమండ్రిలో, ఇవాళ గుంటూరులో ఈ సంబరాలు చేస్తున్నారు. 2027లో మారిషస్‌లో నిర్వహించ తలపెట్టారు. తెలుగు మహా సభలకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. విలువలు నేర్పేది సంస్కృతి. ఆ సంస్కృతికి మూలం భాష.. భాషాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం. అలాగే వివిధ దేవాలయాల్లో ఆస్థాన విద్వాంసులను, ఆస్థాన కవులను నియమించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. ప్రపంచ మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

## టెక్నాలజీతో భాషను కాపాడుకోవడం సులభం

హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో ప్రజలు మాట్లాడే ఏకైక భాష తెలుగు. మాతృభాష మన మూలాలకు సంకేతం. ముందు మాతృభాషలో రాణిస్తేనే ఏ రంగంలోనైనా రాణిస్తాం. టెక్నాలజీ వల్ల భాషను కాపాడుకోవడం సులభతరం అవుతుంది. ఉద్యోగానికి, ఉపాధికి ఇంగ్లీష్ అవసరం. జీవితానికి మాతృభాష అవసరం. భాష కేవలం కమ్యూనికేషన్ మాత్రమే కాదు. అది మన ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ఆధారం. మాతృభాషను కాపాడితేనే సంస్కృతి నిలబడుతుంది. ఎన్టీఆర్ 1985లో హైదరాబాద్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీని స్థాపించారు. రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం. ఆనాడు తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ఎన్టీఆర్ చాటి చెప్పగా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని నేను పిలుపునిచ్చాను. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగు జాతి ముందుండాలని నాడు సైబరాబాద్ నిర్మించి ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాం. నేను ఇచ్చిన ఐటీ పిలుపుతో ప్రపంచవ్యాప్తంగా మన తెలుగు వారు అద్భుతంగా రాణిస్తున్నారు. సమైక్యాంధ్రలో తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా నవ్యాంధ్రలో రెండోసారి ముఖ్యమంత్రి పనిచేసే అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు జీవితమంతా రుణపడి ఉంటాను. చాలా దేశాల్లో జనాభా తగ్గుతోంది. వయోవృద్ధులు పెరుగుతున్నారు. మన దేశానికి యువత గొప్ప వరం. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములవుదాం. ప్రపంచంలో తెలుగు జాతి గొప్ప స్థానంలో నిలవాలన్నదే నా సంకల్పం. మన కవులు, కళాకారులు, వారసత్వ సంపదను కాపాడుకుందాం. భారతీయ కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పది. మన సంస్కృతిని చాటి చెప్పే పండుగలను ఆనందంగా జరుపుకుందాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఈ సమావేశానికి గోవా గవర్నర్ పి. అశోక్ గజపతి రాజు, ఏపీ శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు.



# ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం చంద్రబాబు

గుంటూరులో 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. వేదికపై ఏర్పాటు చేసిన తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తపాలా శాఖ కవర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం తెలుగు మహాసభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు,శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.















# వేగం.. పౌర సేవల్లో కీలకం

- అన్ని అంశాల్లోనూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అమలు
- కొత్త ఏడాదిలో ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్.. అన్ని అంశాల్లోనూ అమలు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందుతున్న పౌర సేవలు, పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సీఎం స్పష్టం చేశారు. దాదాపు 800 సేవల్ని ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందిస్తున్నాయని సీఎం అన్నారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. కొత్త ఏడాదిలో ప్రభుత్వ శాఖలన్నీ ప్రజలకు అత్యుత్తమంగా సేవలందించాలని సీఎం ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే పౌర సేవలన్నీ క్షేత్రస్థాయిలో మరింత మెరుగ్గా అందించేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహకారం, చేయూత కారణంగా రైతు ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని 50 శాతం మేర ఘన వ్యర్థాలు రీసైకిల్ కావాలని సూచించారు. స్వచ్ఛ రథాల ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ ఆంశంలో ప్రజల నుంచి కూడా సహకారం తీసుకోవాలని.. ఈ ప్రక్రియను వ్యవస్థీకృతంగా నిర్వహించాలని ఆదేశించారు. తడి చెత్తను కంపోస్టు తయారీకి.. ఘన వ్యర్థాలను విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించాలని.. దీనికి సంబంధించి రవాణా ప్రణాళికను కూడా ఖరారు చేయాలని సీఎం సూచించారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంచేందుకు బ్యాండ్ విడ్త్‌ను విస్తరించాలన్నారు. వివిధ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అనుసరిస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను అన్నిటికీ వర్తింప చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఎప్పటికప్పుడు మీడియా సమావేశాల ద్వారా వారిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ సహా వినూత్న విధానాలను అనుసరించాలన్నారు. అనంతరం స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు శాఖ 2026 క్యాలెండర్ ను మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామితో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.


ఈ సమీక్షకు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ విజయానంద్, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా రవాణా, గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్, ఐటీ, ఆర్టీజీఎస్, ఆర్థిక, ప్రణాళిక విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## సీఎం చంద్రబాబు నివాసానికి
# గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

- మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన ముఖ్యమంత్రి
- వివిధ అంశాలపై చర్చలు

అమరావతి (చైతన్యరథం): గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భేటీ అయ్యారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన అశోక్ గజపతిరాజును తన అధికారిక నివాసానికి ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరిద్దరూ వివిధ అంశాలపై చర్చించుకున్నారు. భోగాపురంలో నిర్మించే జీఎంఆర్ – మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీకి భూమిని ఇచ్చినందుకు అశోక్ గజపతిరాజుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర రీజియన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇందుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు.



## గవర్నర్‌కు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌ని సోమవారం సాయంత్రం విజయవాడలోని లోక్ భవన్‌లో కలిసిన ఉప ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ గా ఆయన అందిస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.





## మంత్రి లోకేష్‌ను కలిసిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి బొల్లినేని చంద్రిక

ఉండవల్లి: మంగళగిరికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి బొల్లినేని చంద్రిక కుటుంబ సభ్యులతో సహా ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఇటీవల ఇస్తాంబుల్ లో జరిగిన ఆసియా ఓపెన్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ లో బొల్లినేని చంద్రిక ం84 కేజీ సీనియర్ విభాగంలో ఓవరాల్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా బొల్లినేని చంద్రికను మంత్రి లోకేష్ అభినందించారు. భవిష్యత్‌లో అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పౌర సేవల్లో కీలకంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలు

- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి నూతన కాలండర్ ఆవిష్కరణ



అమరావతి (చైతన్యరథం): స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్ వ్యవస్థలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలు పట్టుకొమ్మలుగా నిలవాలని ఆశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలోని ఆర్టీజీఎస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి మంత్రి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ నూతన క్యాలెండర్‌ని డిఎస్‌బీవీ స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డిఎస్‌బీవీ స్వామి మాట్లాడుతూ... స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్ వ్యవస్థలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలు పట్టుకొమ్మలుగా నిలవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టాం. జిల్లా, డివిజన్,మండల, స్థాయిల్లో మూడంచెల వ్యవస్థ తీసుకొచ్చాం. ఉద్యోగులందరికీ బదిలీలు, పదోన్నతుల కల్పనకు చర్యలు చేపట్టాం. ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి డిఎస్‌బీవీ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, డైరెక్టర్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు మర్యాద పూర్వక భేటీ





గుంటూరు (చైతన్యరథం): మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గుంటూరులో సోమవారం 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ముఖ్యమంత్రి... ఆ కార్యక్రమం అనంతరం మారిషస్ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఏపీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా మారిషస్‌లో నివసిస్తున్న తెలుగు వారి యోగక్షమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. గతంలో మారిషస్ లో సీఎం చంద్రబాబు పర్యటించిన రోజులను ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ గుర్తు చేసుకున్నారు. 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరయ్యేందుకు మారిషస్ అధ్యక్షుడు ఏపీలో పర్యటిస్తున్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు సీఎం చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కి ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని, ప్రజాసేవలో దీర్ఘాయుష్షు పొందాలని కోరుకుంటున్నానన్నారు.



## సచివాలయ సంఘం కొత్త కార్యవర్గానికి సీఎం చంద్రబాబు అభినందనలు

ఏపీ సచివాలయ సంఘం ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించిన అధ్యక్షుడు రామకృష్ణ సహా ఇతర సభ్యులు సోమవారం సీఎం చంద్రబాబు నాయుడుని కలిశారు. కొత్తగా ఎన్నికైన సచివాలయ సంఘం కార్యవర్గాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.



# ఓఎన్జీసీ డ్రిల్ సైట్‌లో గ్యాస్ లీక్.. ఎగిసిపడిన అగ్నికీలలు

- కోనసీమలో కలకలం
- ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా
- మంటలు వెంటనే అదుపుచేయాలి
- గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి
- మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
- రంగంలోకి ఓఎన్జీసీ సాంకేతిక నిపుణులు



మలికిపురం/అమరావతి (చైతన్యరథం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకై మంటలు ఎగిసిపడ్డాయి. రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో సుమారు 2 గంటలుగా గ్యాస్ పైకి చిమ్ముతోంది. దీంతో మంటలు చెలరేగటంతో గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. ఘటనాస్థలాన్ని తహసీల్దార్ శ్రీనివాసరావు పరిశీలించి ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించటంతో ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు.

గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని... సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్టు సీఎంకు మంత్రులు తెలిపారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షత ప్రాంతాలకు తరలించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్న ఆదేశించారు.

ఈ ఘటనతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. రెవెన్యూ అధికారుల అప్రమత్తతతో గ్రామాన్ని ప్రజలు ఖాళీ చేశారు. ఇరుసుమండలో పెద్ద ఎత్తున కొబ్బరితోటలు దగ్ధమవుతున్నాయి. ఇరుసుమండ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో స్థానికులు ఆందోళన పడుతున్నారు. మంటల ధాటికి 500కి పైగా కొబ్బరి చెట్లు కాలిపోయినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పరిస్థితులను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీ పర్యవేక్షస్తున్నారు. చుట్టుపక్కల 5 కి.మీల పరిధిలో ఉన్న ప్రజలను ఖాళీ చేయిస్తున్నట్లు తెలిపారు.

### మంత్రులు అచ్చెన్న, సుభాష్ స్పందన

ఈ ఘటనపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి శుభాష్ స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓఎన్‌జీసీ ప్రతినిధులతో మాట్లాడి సాంకేతిక నిపుణులను రప్పించి మంటలను వెంటనే అదుపుచెయ్యాలన్నారు. స్థానికులు గ్యాస్‌ను పీల్చకుండా జాగ్రలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మాస్కులను అందచేయాలని అధికారులకు సూచించారు.

### మంటల అదుపునకు యత్నిస్తున్నారు

ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీక్ ఘటనలో మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ తెలిపారు. మలికిపురం ఘటనపై కలెక్టర్ వివరాలను వెల్లడించారు. మంటలు అదుపులోకి వస్తాయో లేదో తెలియాలంటే 24 గంటలు ఆగాలన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. అధికారులు, ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓఎన్జీసీకి కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. మోరీ – 5 ఆయిల్ వెల్‌కు, గెయిల్ పైప్‌లైన్‌కు సంబంధం లేదు. పరిసర గ్రామాల పాఠశాలల్లోని విద్యార్థులను ఖాళీ చేయించామని కలెక్టర్ తెలిపారు.

### ఓఎన్జీసీ లేఖ

గ్యాస్ లీక్ ఘటనపై ఓఎన్జీసీ లేఖ విడుదల చేసింది. ఘటనాస్థలానికి ఫైర్ ఫైటింగ్ సిబ్బందిని పంపిస్తున్నామని తెలిపింది. గ్యాస్ లీక్ ఘటన మారుమూల ప్రాంతంలో జరిగింది. ఘటనాస్థలానికి 600 మీటర్ల వరకు నివాస ప్రాంతం కాదు. గ్యాస్ లీక్ ఘటనలో ఎవరూ గాయపడలేదు. గ్యాస్ లీక్, మంటలను అరికట్టేందుకు అన్ని చర్యలను తీసుకుంటున్నాం. గ్యాస్ లీక్ అరికట్టేందుకు అంతర్జాతీయ నిపుణులతో సంప్రదింపులు నిర్వహిస్తున్నాం. తమ సంస్థ సీనియర్ నిపుణులు పరిస్థితిని పర్యవేస్తున్నారని లేఖలో ఓఎన్జీసీ పేర్కొంది.

# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో..

# ఏపీ వర్సిటీలు మెరుగుపడాలి



- విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించే బోధన కావాలి
- వైస్ చాన్సలర్ల సమావేశంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

అమరావతి (చైతన్యరథం): ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌ల్లో మరింత మెరుగైన స్థానం కోసం రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రయత్నించాలని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. మన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి.. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2025 ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని 25 పబ్లిక్ విశ్వవిద్యాలయాలలో, కేవలం ఆంధ్ర యూనివర్సిటీ మాత్రమే తొలి 50లో స్థానం సాధించింది.. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్ 100లో ఉంది.. ఈ ర్యాంకింగ్స్ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు తమ పనితీరును మెరుగుపర్చుకోవడం, టాప్ 100లో చోటు సంపాదించడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయన్నారు. విజయవాడ నోవాటెల్‌లో సోమవారం పబ్లిక్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ల సమావేశంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేస్తూ... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య ప్రస్తుత స్థితి, భవిష్యత్తులో దాన్ని మరింత బలోపేతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై దృష్టి సారించడానికి ఈ సమావేశం ఒక చక్కటి వేదిక అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తృతమైన, సమగ్ర ఉన్నత విద్యా వ్యవస్థను నిర్మించింది. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగి యువత ఉన్నత విద్య ప్రవేశానికి మార్గం సులువైంది. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను ప్రోత్సహించే విద్యా వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలి. నాణ్యతను బయటి అవసరంగా కాకుండా, అంతర్గత సంస్కృతిగా చూడాలి. అది రోజువారీ నిర్ణయాలు, దీర్ఘకాల ప్రణాళికలను మార్గనిర్దేశనం చేస్తుంది. స్వామి వివేకానంద చెప్పినట్లుగా "విద్య అంటే మెదడును నింపడం కాదు, మనసుకు శిక్షణ ఇవ్వడం". అంటే విద్య అనేది భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా మనసును తీర్చిదిద్దడం - కేవలం పాఠాలు కంఠస్థం చేసుకోవడం కాదు, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి తెలుసుకునేలా బోధన చేపట్టాలి. తదుపరి సవాలు ఏమిటంటే .. మన విశ్వవిద్యాలయాల్లో చేరే ప్రతి విద్యార్థి తన విద్యను ధైర్యంగా, నైపుణ్యంతో పూర్తి చేసేలా సహాయం చేయడం. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు, తొలి తరం విద్యార్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి. సమానత్వం అనేది కేవలం ప్రవేశ గణాంకాల్లోనే కాకుండా... విద్యార్థుల విజయాల్లో, వారి జీవన ఫలితాల్లో కూడా ప్రతిఫలించాలి. ఇప్పుడు మనం అసాధారణ సాంకేతిక పురోగతి యుగంలో జీవిస్తున్నాం. ఈ నేపథ్యంలో, కేవలం డిగ్రీ మాత్రమే సరిపోదు. విద్యార్థులను అనుకూల నైపుణ్యాలు, డిజిటల్ అవగాహన, నిరంతరం నేర్చుకునే సామర్థ్యంతో తీర్చిదిద్దాలి. ప్రముఖ తత్వవేత్త నికోస్ కజాంట్జాకిస్ మాటలను ఈ సందర్భంగా నేను ఉటంకిస్తాను. "ఆదర్శ ఉపాధ్యాయులు విద్యార్థులకు వంతెనలుగా ఉపయోగపడి, తరువాత ఆనందంగా తమ ప్రయాణాన్ని ముగిస్తారు, భవిష్యత్తులో తమ శిష్యులు స్వంతంగా వంతెనలను నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారు'.





### విద్యాప్రమాణాలు పెరగాలి

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువతతో పాటు తొలితరం వారికి విశ్వవిద్యాలయాల ప్రవేశాల్లో సమాన అవకాశాలు లభించడం శుభసూచకం. ఉన్నత విద్యలో మహిళల ప్రాతినిధ్యం పెరగడం కూడా ఆశాజనకమైన, ప్రోత్సాహకరమైన పరిణామం. అయితే 2023-24 సంవత్సరానికి గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం జాతీయ సగటుకంటే రాష్ట్రంలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉండటం ప్రతికూల పరిణామం. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన ఆవశ్యకతను ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా స్థితిని అంచనా వేయడానికి అత్యంత ముఖ్యమైన సూచికలలో ఒకటి స్థూల ప్రవేశ శాతం (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేట్-జీఈఆర్). మన రాష్ట్రంలో మొత్తం జీఈఆర్ 36.5గా ఉంది, ఇది జాతీయ సగటు 28.4 కంటే ఎక్కువ. అలాగే లింగ సమానత సూచిక (జెండర్ ప్యారిటీ ఇండెక్స్) 0.93గా కొనసాగుతోంది. ఈ విజయాలు ప్రశంసనీయమైనప్పటికీ, తరువాత దశలో నాణ్యతా ప్రమాణాలు పెరగాల్సిన అవసరం ఉంది. జాతీయ విద్యా విధానం -2020 అమలుతో భారతదేశంలోని ఉన్నత విద్యా రంగం గణనీయమైన మార్పు దిశగా పయనిస్తోంది. ఇది 2040 నాటికి ఒక విశిష్టమైన పరివర్తన లక్ష్యంగా పెట్టుకుంది. నాణ్యత అనేది ఏదైనా బలమైన ఉన్నత విద్యా వ్యవస్థకు మూల స్తంభం. అది విద్యార్థుల అభ్యాస అనుభవం, పట్టభద్రుల నైపుణ్యం, పరిశోధన విశ్వసనీయతలో ప్రతిబింబిస్తుందని గవర్నర్ అన్నారు.

### యూనివర్సిటీల్లో బలమైన విద్యాపునాదులు

విశ్వవిద్యాలయాలు బలమైన విద్యా పునాదులను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. విద్య అనేది సృజనాత్మకత, నైతిక నిర్ణయం తీసుకునే సామర్థ్యం, సామాజిక బాధ్యత వంటి గుణాలను పెంపొందించాలి. ఇవి కేవలం సాంకేతికతతో మాత్రమే భర్తీ చేయలేం. డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా "విద్య అంతిమ లక్ష్యం నైపుణ్యం, నిపుణత కలిగిన మంచి మనుషులను తయారు చేయడం". స్వయంప్రతిపత్తి ఉన్న చోట బాధ్యత కూడా పెరుగుతుంది, సమర్థవంతమైన పాలన అత్యవసరం. పారదర్శక నిర్ణయాలు, నిజాయితీ, ప్రజా వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవడం సంస్థ విశ్వసనీయతకు చిహ్నాలుగా నిలుస్తాయి. విశ్వవిద్యాలయాలు బోధన కేంద్రాలే కాదు, అవి జ్ఞానం సృష్టించే ఇంజిన్లుగా కూడా వ్యవహరిస్తాయి. పరిశోధనను ప్రోత్సహించడం, యువ పరిశోధకులకు మద్దతు ఇవ్వడం ఆవిష్కరణను పెంపొందించడం ద్వారా చురుకైన విద్యా వాతావరణాన్ని నెలకొల్పాలి. ఉపకులపతులుగా మీరు విశ్వాసం, ప్రభావవంతమైన కీలక స్థానంలో ఉన్నారు. మీ నాయకత్వం సంస్థలను తీర్చిదిద్దుతుంది, వేలాది మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కేవలం భౌతిక వసతులు, ఆర్థిక పెట్టుబడులపై కాకుండా మానవ వనరుల బలోపేతంపై ఆధారపడి ఉంటుంది. మన విశ్వవిద్యాలయాలు ఈ లక్ష్య సాధనలో ప్రధాన కేంద్రాలుగా నిలవాలి. ఈ సదస్సులో జరిగే చర్చలు ఆలోచనాత్మక నాయకత్వానికి మార్గం చూపుతాయని, తద్వారా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగం రానున్న దశాబ్దాల సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటుందని తనకు నమ్మకం ఉందని గవర్నర్ అబ్దుల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# దేశ కీర్తి, ప్రతిష్టలు పెంచారు



- స్టార్ అథ్లెట్ జ్యోతి యర్రాజీకి మంత్రి లోకేష్ అభినందనలు
- ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో స్వర్ణం సాధించినందుకు ప్రశంసలు
- వచ్చే ఏషియన్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధతకు రూ.30.35 లక్షల ఆర్థిక సాయం అందజేత

ఉండవల్లి (చైతన్యరథం): ఇటీవల దక్షిణ కొరియాలోని గుమి వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో స్వర్ణ పతకం గెలిచిన విశాఖకు చెందిన స్టార్ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి నివాసంలో సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో 12.96 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరి సరికొత్త చాంపియన్ షిప్ రికార్డు నెలకొల్పిన జ్యోతి యర్రాజీని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు.

అంతర్జాతీయ వేదికపై భారత కీర్తిప్రతిష్టలను పెంచారని ప్రశంచారు. జ్యోతి యర్రాజీ కుటుంబ యోగ క్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇందుకు అన్ని విధాల తాము అండగా నిలుస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. కసి, పట్టుదలే వల్ల ఈ స్థాయికి వచ్చారని, భవిష్యత్ లో దేశం మొత్తం తన వెంట నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వచ్చే ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ సన్నద్ధత కోసం జ్యోతి యర్రాజీకి రూ. 30.35 లక్షల ఆర్థిక సాయాన్ని మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.







దీర్ఘాయుష్షుతో మరింత కాలం

## ప్రజాసేవలో కొనసాగాలి

- గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు మంత్రి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ పెట్టారు. ఆయన మంచి ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్ని ఏళ్లపాటు సేవ చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. లోతైన రాజ్యాంగ జ్ఞానం, గొప్ప న్యాయ అనుభవంతో ప్రజా జీవితానికి మార్గదర్శకులిగా నిలిచారన్నారు గవర్నర్‌గా ఆయన స్థిరమైన నాయకత్వం, ఆలోచనాత్మక సలహాలు ఆంధ్రప్రదేశ్‌లో పాలనను, ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడానికి అర్థవంతంగాదోహదపడతాయని మంత్రి లోకేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.



## నాలెడ్జ్ బేస్డ్ సొసైటీ తయారీలో

# యూనివర్సిటీలది కీలకపాత్ర

- వీసీలు కేవలం పరిపాలన అధిపతులు కాదు... సంస్కరణల అంబాసిడర్లు
- ఐదు అంశాలపై వీసీలు దృష్టి సారించాలి
- ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి
- పాఠ్యప్రణాళికలను నిరంతరం సమీక్షించి నవీకరించాలి
- ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా తయారుచేయడమే మా లక్ష్యం
- వైస్ చాన్సలర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్యరథం): నాలెడ్జి బేస్డ్ సొసైటీని తయారుచేయడంలో యూనివర్సిటీలదే కీలకపాత్ర అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పబ్లిక్ యూనివర్సిటీల వైస్ చాన్సలర్లతో సోమవారం విజయవాడలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరు కాగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..విద్యారంగాన్ని నడిపించే నాయకులు, సంస్కరణల అంబాసిడర్లుగా వైస్ ఛాన్సలర్లు పనిచేయాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గవర్నర్‌కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. పుట్టినరోజున కూడా సమావేశానికి హాజరైన గవర్నర్ అంకితభావం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

### పాదయాత్ర మార్గదర్శనం

నా సుదీర్ఘపాదయాత్రలో ఆంధ్రప్రదేశ్ యువతను నేను ప్రత్యక్షంగా కలిసి వారి ఆశలు, ఆకాంక్షలను తెలుసుకున్నాను. వారిలో చాలామందికి సర్టిఫికెట్లు ఉన్నా, ఉన్నతవిద్య పూర్తిచేసి బయటకొచ్చినపుడు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు.విద్యార్థులు, యువత ప్రశ్నలకు జవాబు చెప్పేందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నాను. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసినప్పుడు ఆయన ఒక కీలక రాజకీయ ప్రముఖుడు హెచ్ఆర్‌డి శాఖను చేపట్టటం మొదటిసారిగా చూస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగ అభివృద్ధిపై తమ నిబద్ధతకు ఇదే నిదర్శనమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

పబ్లిక్ యూనివర్సిటీల బలోపేతానికి ఉన్నత విద్యలో ఐదు అంశాలపై వీసీలు దృష్టిసారించాలని మంత్రి లోకేష్ సూచించారు.

### మొదటిది:

బోధన, అవసరాల మధ్య వ్యత్యాసం. ఈరోజు మనం ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు నాణ్యతా ప్రమాణాలు లేని విద్య. మన డిగ్రీలకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ తక్కువగా ఉంది. ఇటీవల నేను స్టాన్‌ఫర్డ్ పూర్వ విద్యార్థుల సమావేశానికి వెళ్లగా, స్టాన్‌ఫర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఎంబీఏ ప్రోగ్రామ్ నిర్వహించే సంస్థ) తమ మొత్తం కరికులం మార్పులు చేసిన విషయాన్ని గమనించాను. నేను ఎంబీఏ చేస్తున్న సమయంలో ఒకసారి మార్చారు, ఇప్పుడు మళ్లీ పూర్తిగా కొత్త పాఠ్యాంశాల రూపకల్పన చేస్తున్నారు. అందుకే కాలానుగుణంగా పాఠ్యాంశాలు పూర్తిస్థాయిలో మార్పులు చేపట్టడంపై దృష్టి పెట్టాలని వీసీలను కోరుతున్నాను.

### రెండో సవాలు:

ఉద్యోగావకాశాలు లేని డిగ్రీలు. తగిన ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ వ్యవస్థలు లేకపోవడంతో మనం ఇచ్చే డిగ్రీలకు విశ్వసనీయత తగ్గిపోతోంది. పరిశ్రమలతో విద్యా సంస్థల అనుసంధానం అంతంత మాత్రమే ఉండడంతో ఇది మరింత కష్టతరం అవుతోంది.

### మూడో సవాలు:

ప్రయోజనం లేని పరిశోధనలు. పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. మన సంస్థల్లో ఆవిష్కరణలు, స్టార్టప్ ఎకోసిస్టమ్‌లు బలహీనంగా పనిచేస్తున్నాయి.

### నాలుగవ సవాలు:

విద్యపై కన్నా అధిక సమయం పరిపాలనా అంశాలపై వెచ్చిస్తున్నారు. మన విద్యాసంస్థల్లో పాలన, నాయకత్వం, అధ్యాపక లోటు వంటి సమస్యలు ఉన్నాయని నాకు తెలుసు. ఈ సమస్యలు మనం తీసుకున్న నిర్ణయాల వల్ల కాకుండా, పాత వారసత్వ నిర్ణయాల కారణంగా వచ్చాయి. అయినప్పటికీ, మనం అకడమిక్ స్టాండర్డ్స్ పై మరింత సమయం కేటాయించాలి. అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంచి, మన నిర్ణయాలు పాత పద్ధతులపై కాకుండా డేటా ఆధారంగా ఉండేలా చూసుకోవాలి.

### ఐదవ సవాలు:

విద్యార్థుల అనుభవంలో సమానత్వం, నిలకడ లోపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మార్గదర్శకత, సంక్షేమం, మానసిక మద్దతు లేమి పెద్ద సవాలుగా ఉంది.

### భవిష్యత్ అవకాశాలపై దృష్టిపెట్టాలి

ఉన్నత విద్యా వ్యవస్థలో ఈ ఐదు లోపాలు ఉన్నాయి. వీసీల సమావేశంలో ఈ ప్రాథమిక అంశాల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని నేను ఆకాంక్షిస్తున్నాను. ఆర్థిక ఒత్తిడిని అధిగమించేందుకు ఆర్థిక స్వావలంబన వైపు యూనివర్సిటీలు అడుగులు వేయడం కూడా అవసరం. మన విద్యాసంస్థలు



ఇప్పటికే ప్రపంచ స్థాయి ప్రతిభను తయారు చేశాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల సిఇఓలలో మన పూర్వ విద్యార్థులు ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం దీనికి ఉదాహరణ.ఈ నెట్‌వర్క్‌ను వినియోగించి ఆర్థిక స్వావలంబనను పెంచడం మన బాధ్యత. అదనంగా ప్రాంతీయ, సామాజిక, లింగ అసమానతలు అనే అంశంపై కూడా దృష్టి పెట్టాలని మంత్రి లోకేష్ సూచించారు.

ముఖ్యంగా యువతకు ఏది అవసరం, మనం ఏం నేర్పుతున్నాం అన్న దానిపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశ్రమలతో అనుసంధానం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం. నేను వెళ్లిన ప్రతి విశ్వవిద్యాలయంలో దీన్నే ప్రధానంగా చెప్పాను. రాబోయే దశాబ్దానికి సరిపోయేలా మన సిలబస్‌లో మార్పులు చేయాలి. ఎందుకంటే నాలెడ్జి చాలా వేగంగా మారుతోంది. రాబోయే 10 సంవత్సరాల్లో వచ్చే ఉద్యోగాలలో 80% ఇప్పటికీ తెలియని రంగాల్లో ఉండబోతున్నాయి. ఇవే మనం ఎదుర్కొనే ఆర్థిక సవాళ్లు అని మంత్రి లోకేష్ అన్నారు.

### పాతపద్ధతులను విడనాడాలి

ఇందుకోసం మనం యావత్ విద్యా విధానాన్ని ప్రక్షాళన చేయాలి. నాణ్యత కొలమానంగా విద్యార్థి ఏమి అర్థం చేసుకుంటాడు, దాన్ని ఎలా ఆచరణలో పెడతాడు అనే అంశంపై దృష్టిపెట్టాలి. పాతకాలపు పాఠాలను బోధించడం కొనసాగిస్తే, మనం సమయాన్ని వృథా చేయడం మాత్రమే కాదు.. మన పిల్లలకు ద్రోహం చేసినట్లవుతుంది. అందుకే విశ్వవిద్యాలయాలు తమ పాఠ్యప్రణాళికలను నిరంతరం సమీక్షించి నవీకరించాలి. మల్టీ డిసిప్లినరీ విద్యను స్వీకరించాలి. బోధనను వాస్తవ జీవిత అవసరాలతో అనుసంధానం చేయాలి. ఇది మనందరి సామూహిక బాధ్యత. రెండవ అంశం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలు, పరిశ్రమలతో అనుసంధానం. డిగ్రీలు పనికి గౌరవాన్ని, ఆత్మగౌరవాన్ని తీసుకురావాలి. నేను నా పాదయాత్రలో చూసినట్లు, మన సంస్థల నుంచి పట్టభద్రులైన విద్యార్థులు వెంటనే ఉద్యోగాలు పొందలేకపోయినా, అమీర్‌పేటలో నాలుగు నెలల శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగం పొందగలిగారు. అమీర్‌పేట ఎక్కడుందో మీ అందరికీ తెలుసు. ఇది మనం పరిష్కరించాల్సిన ప్రధాన అంశం. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు.. ఇది మన సంస్థల వైఫల్యం. విశ్వవిద్యాలయాలు విద్య, ఉపాధి మధ్య వారధిగా మారాలి. ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు, పరిశ్రమ ఆధారిత కోర్సులు, పూర్వ విద్యార్థుల మార్గదర్శకత్వం ప్రధాన పాత్ర పోషించాలి. మూడవ అంశం పరిశోధన, ఆవిష్కరణ, జ్ఞాన ప్రభావం. ఇది కేవలం పత్రికలలో ప్రచురణలకే పరిమితం కాకుండా ప్రయోజనాత్మక పరిశోధనల వైపుమారాలి. పరిశోధన అనేది విశ్వవిద్యాలయ ఆత్మ. విశ్వవిద్యాలయాలు నీటికొరత, వాతావరణ మార్పులు, వ్యవసాయ ఉత్పాదకత, ప్రజారోగ్యం, పోషకాహార సవాళ్లు వంటి సమస్యలకు పరిష్కారం అందించే సంస్థలుగా మారాలి. ఆవిష్కరణలు, స్టార్టప్స్, పేటెంట్లు, టెక్నాలజీ బదిలీలు విద్యా వ్యవస్థ విస్తరణకు దోహదపడాలి. నాల్గవ అంశం పాలన, నాయకత్వం, బోధకుల ప్రతిభ ప్రభావంతంగా పనిచేస్తుందని మంత్రి లోకేష్ చెప్పారు.

### విద్యార్థులతో మాట్లాడండి

విశ్వవిద్యాలయాలు ఆర్థికంగా సుస్థిరంగా ఉండాలి, వనరులను విభిన్నంగా అభివృద్ధి చేసుకోవాలి, అల్యూమ్నీతో అనుసంధానం ఏర్పరచుకోవాలి. ప్రాంతీయ అభివృద్ధిలో భాగం కావాలి. విద్యార్థుల అనుభవాలను పట్టించుకోని విశ్వవిద్యాలయం అది ఎంత పాతదైనా, ఎంత ప్రతిష్టాత్మకమైనదైనా.. సమయానుకూలత కోల్పోతే ప్రమాదకరం. అందుకే నేను వైస్ చాన్సలర్లను ప్రతి వారం కొద్ది గంటలైనా విద్యార్థులతో నేరుగా మాట్లాడే "ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నాను. విద్యార్థులతో ఎక్కువ పరస్పర చర్చలు జరగడం అవసరమని మంత్రి లోకేష్ అన్నారు.

### ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా మారాలి

ప్రపంచ స్థాయి పబ్లిక్ విశ్వవిద్యాలయాలు మన లక్ష్యం. ఇది మన చాన్సలర్ నాకు స్పష్టంగా ఇచ్చిన మార్గదర్శకం. నాకు ప్రపంచ స్థాయి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు కావాలి. మనం అందరం కలిసే దానిని సాధించగలం. మీ స్వతంత్రతను పరిరక్షిస్తాం, ప్రతిభను గుర్తిస్తాం, నేను మా చాన్సలర్‌కి హామీ ఇస్తున్నాను. ఆయన నాయకత్వంలో మనందరం కలసి రాష్ట్ర పబ్లిక్ విశ్వవిద్యాలయాలను గర్వపడేలా తయారు చేస్తాం. మన సరికొత్త ప్రయాణం ఈరోజు నుంచే ప్రారంభం కావాలి. ఇక్కడ చర్చించిన ప్రతి అంశంలో మీరు విజేతలై తదుపరి సమావేశంలో ఫలితాలు చూపాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ కే మధుమూర్తి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకి గుంటూరులో ఘనస్వాగతం

- గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం

గుంటూరులో 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జిల్లా ప్రతినిధులు, అధికారులు, కూటమి నేతలు, తెలుగు మహా సభల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, ఇతర ప్రతినిధులు సంప్రదాయ పూర్వకంగా పూర్ణ కుంభంతో ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజుని కలిశారు.

























## ఎన్టీఆర్ పై అభిమానంతో మా ఊళ్లో గుడికట్టించా...!

### పసుపుజెండాపై అభిమానంతోనే సైకిల్‌పై పార్లమెంటుకు!

# వాళ్లిద్దరూ నాకు దైవసమానులు



కలిశెట్టి అప్పలనాయుడు
విజయనగరం ఎంపి



*(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)*

తెలుగుదేశం పార్టీ ఓ రాజకీయ విశ్వవిద్యాలయం. ఎంతోమంది సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దింది.విజయనగరం జిల్లాలోని ఓ మారుమూల పల్లెలో సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన కార్యకర్తను ఏకంగా పార్లమెంటుకు పంపి బలహీనవర్గాలపై తమకున్న ప్రేమను చాటుకున్నారు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు. ఈనాడులో విలేకరిగా పనిచేసిన కలిశెట్టి అప్పలనాయుడుకు ఏకంగా ఎంపిని చేశారు. బాల్యం నుంచి అన్న ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీకి అప్పలనాయుడు వీరాభిమాని. ఆ అభిమానంతోనే తమ గ్రామంలో ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలతో దేవాలయాన్ని నిర్మించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యంలేని రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ను ఎంపిని చేసిన చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ నాకు దైవ సమానులు. వారి అండదండలు, ప్రోత్సాహంతోనే ఈస్థాయికి చేరుకున్నానని అంటున్న ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు అంతరంగం ఆయన మాటల్లోనే...!

### నా కోసం ఒక ఎస్ఐని కేటాయించారు

మాది విజయనగరం పార్లమెంటరీ పరిధిలోని రణస్థలం మండలం వి.ఎన్ పురం గ్రామం. నాన్న గారి పేరు కలిశెట్టి బోడి నాయుడు, అమ్మ సూరప్పమ్మ. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మా సొంతూరు వి.ఎన్ పురంలో చదివాను. ఆరు నుంచి పదో తరగతి వరకు మెట్టవలస హైస్కూల్, ఇంటర్ రణస్థలం, ఆర్ట్స్ కాలేజీ శ్రీకాకుళంలో డిగ్రీ పూర్తిచేశాను.ఆ తరువాత విజయనగరం ఎమ్.ఆర్ కాలేజీలో లా చదివాను. చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి, జైలులో ఉంచినపుడు నన్ను బయటకు రానీయకుండా ప్రతిరోజూ ఇబ్బందులకు గురిచేశారు. ప్రత్యేకంగా నా కోసం ఒక ఎస్సైను కేటాయించి ఉదయం, సాయంత్రం నిరంతరం నన్నే వెంబడించారు. ఆ సమయంలో యువనేత లోకేష్ ఇచ్చిన ధైర్యంతో ప్రైవేట్ కేసులు వేసి పోరాడా.కార్యకర్తలకు భరోసాఇస్తూ. క్యాడర్ మనోధైర్యాన్ని ఇచ్చా.

### అప్పట్లో అవకాశం మిస్ అయింది

తెలుగుదేశం పార్టీ స్థాపించనప్పటి నుంచి మా కుటుంబానికి పసుపుజెండాతో అనుబంధం ఉంది. మా అన్నయ్య సహదేవుడు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆ తరువాత మా నియోజక వర్గంలో నారా చంద్ర బాబు నాయుడు గారు పర్యటించారు. ఆయన సమక్షంలో నేను పార్టీలో చేరాను. మొదట బూత్ కమిటీ సెక్రటరీగా పని చేశాను. అనంతరం పార్టీలో సమన్వయ కమిటీ, జిల్లా పార్టీ తెలుగు యువత అధ్యక్షుడుగా పని చేశాను. 2003లో ఉత్తమ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చంద్రబాబు చేతుల మీదుగా అవార్డు అందుకున్నాను. తెలుగు రైతు అధ్యక్షుడుగా పని చేశాను. ఆ తరువాత జిల్లా పార్టీ అధ్యక్షులుగా అవకాశం దగ్గరగా వచ్చి చేజారింది, కానీ నేను బాధపడలేదు. నా ఆవేదనను వ్యక్తంచేస్తూ హైదరాబాద్ పార్టీ ఆఫీస్‌కు లేఖ రాశాను. నా పేరు పరిశీలించినందుకు ధన్యవాదాలు చెప్పాను. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు నన్ను చాలా మెచ్చుకున్నారు.

### పార్టీ ఆఫీసుపై దాడి కలచివేసింది

నా లాంటి చిన్నపాటి కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద అవకాశం ఇచ్చింది. ఎంపీగా ఎన్నికైన తరువాత మరింత బాధ్యత పెరిగింది. పార్లమెంట్ సమావేశాలకు ఇంత వరకు ఒక్కరోజు కూడా దుమ్మా కొట్టలేదు. మా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను కేంద్రం దృష్టికి తీస్తుళ్తున్నాను. చర్చ సమావేశాల్లో ఏం జరుగుతుందో తెలుసుకుంటు న్నాను. ఇది నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాను. పార్టీపై మొదటి నుంచి నాకున్న అంతులేని అభిమానంతో ఎండ, వాన, మంచు అనే తేడా లేకుండా సైకిల్ మీదనే పార్లమెంట్ సమావేశాలకు వెళ్తున్నాను. ఢిల్లీలో కాలుష్యంపై అవగాహన,పార్టీ సింబల్ దృష్టిలో పెట్టుకొని అలా వెళ్తున్నాను. ఇటీవల పార్టీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల శిక్షణా






శిబిరానికి హాజరయ్యాను. ఆఫీసులో కార్యకర్తల బాగోగులు తెలుసు కుంటూ వారితోనే నిద్రించాను. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదం నాకు స్ఫూర్తి. పార్టీ కార్యాలయం మాకు దేవాలయంతో సమానం. ప్రతిపక్షంలో ఉండగా కేంద్ర కార్యాలయంపై వైసిపి ముష్కరులు దాడిచేసినపుడు తీవ్రంగా కలతచెంది, రెండురోజులు భోజనం మానేశాను.

### గేమ్ ఛేంజర్ భోగాపురం విమానాశ్రయం

తాజాగా భోగాపురం ఎయిర్ పోర్టులో విజయవంతంగా ట్రయల్ రన్ చేసిన తొలివిమానంలో ప్రయాణించడం నాజీవితంలో మరువలేని అనుభూతి. భోగాపురం విమానాశ్రయ అభివృద్ధి పనులకు గతంలో చంద్రబాబుగారి హయాంలోనే పునాది రాయి పడింది. భూ సమీకరణ నుంచి ఎన్.జి.టి అనుమతి వరకు అన్ని అప్పుడే జరిగాయి. ఆ తరువాత జగన్ వచ్చి పనులు నిలుపుదల చేశారు. ఎయిర్ పోర్టు కోసం కేటాయించిన భూమిని తగ్గించాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేగంగా పనులు కొనసాగాయి. నిర్ణీత గడువుకు ముందే విజయవంతంగా తొలి విమానాన్ని ల్యాండ్ చేశాం. ఈ విమానాశ్రయ రాకతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారిపోతాయి. భోగాపురం ప్రపంచ పటంలో నిలుస్తుంది. ఎయిర్ పోర్టు పనులు ఊపందుకున్నాక మా ప్రాంతంలో భూముల ధరలు అమాంతం పెరిగాయి. స్టార్ హెూటల్స్ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు గారి విజన్, లోకేష్ కృషితో మా ప్రాంతంలో అనేక పరిశ్రమలు వచ్చాయి. విశాఖలో 15 బిలియన్ డాలర్లతో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. టిసిఎస్, కాగ్నిజెంట్, సిఫీ డాటా సెంటర్ వంటి సంస్థల రాకతో వేలాది యువతకు ఉద్యోగాలు రాబోతున్నాయి.

### 18నెలల్లో ఎంతో అభివృద్ధి చేశా!

ఎంపీగా గెలిచిన 18నెలల్లోనే విజయనగరం పార్లమెంటు పరిధిలో ఎంతో అభివృద్ధి చేశాను. భోగాపురం విమానాశ్రయ భూ సమస్యలన్నీ పరిష్కరించా. చీపురుపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పూర్తి చేసి ఆంధ్ర-ఒడిశా ప్రజల ప్రయాణ కష్టాలుతీర్చాం. ఈ బ్రిడ్జ్ అందుబాటులోకి రావడంతో ప్రతిరోజూ సుమారు 3లక్షల మందికి ప్రయాణం భారం తగ్గింది. తద్వారా 8 నియోజకవర్గాల ప్రజలకు మేలు చేకూర్చాం. చీపురుపల్లి నుంచి పాలకొండ మీదుగా ఒడిశా వరకు నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించబోతున్నాం.న్యూ రైల్వేలైన్ కోసం పార్లమెంట్‌లో ప్రస్తావించాం. చీపురుపల్లి నుంచి పాలకొండ మీదుగా సీతంపేట గిరిజన ప్రాంతం మీదుగా ఒడిశా వరకు కొత్తలైన్ ప్రతిపాదించాం, డీపీఆర్ కూడా సిద్ధం అవుతోంది. సుమారు రూ.100 కోట్లతో ఉత్తరాంధ్రలో అనేక రైల్వే స్టేషన్లను ఆధునికరించాం. మత్సకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుంది. సుమారు 1,29,178 మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్లు విడుదల చేశాం. అలానే వలలు, జెట్టీలు, డీజిల్ రాయితీ ఇస్తున్నాం. బంగ్లాదేశ్‌లో చిక్కుకున్న మత్సకారులను వెనక్కి రప్పిస్తున్నాం. నికిల చార్టిబుల్ ట్రస్టు పేరు మీదుగా నా సొంత నిధులతో అనేక కార్యక్రమాలు చేస్తున్నా. ముగ్గురు ఆడ పిల్లలు పుట్టిన తల్లులకు రూ.50వేలు ఇస్తున్నాను. ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగ బిడ్డ పుడితే ఆవు, దూడ ఇస్తున్నాను. పార్టీ నాకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా ప్రజాసేవకే అంకితం చేస్తున్నాను.







# ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే..!

- వైసీపీకి సరిగ్గా సరిపోయే నానుడి
- తమ తప్పులకు కూటమిది బాధ్యత అన్నట్టుగా బొంకులు
- 108 అంబులెన్స్ వ్యవస్థ, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై తొండాట
- వైసీపీ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతున్న కూటమి సర్కార్
- ఆధారాలు, సాక్ష్యాలు, డాక్యుమెంట్లతో గట్టిగా కౌంటర్లు ఇస్తున్న ప్రభుత్వం
- దుష్ప్రచారం చేస్తూ దొంగల్లా దొరికిపోతున్న వైసీపీ నేతలు



అమరావతి (చైతన్యరథం): ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే. దొంగే.. పోలీసును చూసి.. దొంగ, దొంగ అని అరవడం. ఇప్పుడు వైసీపీ వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ రాజకీయ వర్గాలు ఆ పార్టీ గురించి, ఆ పార్టీ నేతల గురించి ఇదే అనుకుంటున్నారు. ఉల్టా చోర్ కొత్వాల్ కే డాంటే అనే నానుడికి ఉదాహరణగా వైసీపీని చూపిస్తే సరిపోతుందనే సెటైర్లు వినిపిస్తున్నాయి. దొంగే పోలీసుపై ఆరోపణలు చేస్తున్నట్టు అనే ఆ సామెత సారాంశాన్ని... ఆ థియరీని వైసీపీ బాగా అలవాటు చేసుకున్నట్టుగా కన్పిస్తోంది. ఇటీవల కాలంలో వరుసగా జరిగిన సంఘటనల్లో వైసీపీ ఇదే తరహాలో వ్యవహరించింది. 108 అంబులెన్సుల వ్యవస్థ, అలాగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశాలపై కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలతో తప్పుడు ప్రచారం చేస్తోంది. ఫేక్ ప్రచారంతో ప్రభుత్వాన్ని బద్నాం చేయడం... ప్రజల దృష్టిని మళ్లించడం... వంటి అంశాలే అజెండాగా కొన్ని రోజులుగా వైసీపీ కుట్రలకు తెర లేపింది. అయితే వైసీపీ కుట్రలను కూటమి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంటోంది... గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తూ... ప్రజల మెప్పును పొందుతూ పరిపాలన సాగిస్తోంది. అలాగే ఎక్కడైనా పొరపాటు జరిగితే.. బేషజాలకు పోకుండా వాటిని సరిదిద్దుకుంటోంది. ఈ క్రమంలో వైసీపీ పూర్తిగా అభూత కల్పనలతో వార్తలు పుట్టించే దిశగానే ఆలోచన చేస్తున్నట్టుగా కన్పిస్తోంది. ఇటీవల కాలంలో 108 అంబులెన్సుల వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆధార రహితంగా పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని కార్నర్ చేసే ప్రయత్నం చేసింది. అయితే వైసీపీ చేపట్టిన ఈ దుష్ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం, టీడీపీ ఎమ్మెల్యేలు సమర్థంగా తిప్పికొట్టారు. క్షేత్ర స్థాయికి వెళ్లి వాస్తవాలను మీడియాకు, ప్రజలకు వివరించారు. అలాగే వైసీపీ హయాంలో 108 అంబులెన్సుల వ్యవస్థ ఏ విధంగా భ్రష్టు పట్టిందనే అంశాన్ని కూడా సాక్ష్యలతో సహా వివరించారు. దీంతో వైసీపీకి దిమ్మ తిరిగి బొమ్మ కనబడింది.

### కడుపు మంటతో వైసీపీ కుట్రలు

రాష్ట్ర ప్రభుత్వంపై ఏదోక కుట్ర పన్నటం.. ప్రజలను తప్పుదోవ పట్టించడం అనేది వైసీపీకి అలవాటుగా మారింది. దీంట్లో భాగంగా ప్రతి అంశంలోనూ కుట్రలకే ప్రాధాన్యమిస్తోందనే ఆ పార్టీ వ్యవహరిస్తున్న తీరుబట్టి అర్థమవుతోంది. వెనుకబడిన రాయలసీమ మీద ప్రభుత్వం ఫోకస్ పెట్టడం... దానికి మంచి రెస్పాన్స్ రావడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోందనే భావన వ్యక్తమవుతోంది. అలాగే సీమ జిల్లాలను పూర్వోదయ స్కీం కింద అభివృద్ధి చేసేలా ప్రభుత్వం సిద్దం చేస్తున్న ప్రణాళికలు కార్యరూపం దాల్చితే... సీమ ప్రజల తలరాత మారే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. దీంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అందిపుచ్చుకుని విష ప్రచారంతో వైసీపీ రెచ్చిపోతోంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆధారం చేసుకుని కట్టుకథ అల్లిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. రేవంత్ చేసిన కామెంట్లను ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబుపై వైసీపీ అర్థం లేని ఆరోపణలు చేసింది. అసలు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మూలనపడింది... అటక ఎక్కిందే వైసీపీ హయాంలోననే అంశాన్ని కూటమి స్పష్టం చేస్తోంది. ఈ విషయాన్ని ఆ పార్టీ దాచిపెట్టి... తాను చేసిన తప్పును... తన నిర్వాకాన్ని కూటమి ప్రభుత్వానికి ఆపాదించే ప్రయత్నం చేస్తోందనేది ప్రభుత్వ వాదన. రాయలసీమ ప్రాజెక్టుపై వైసీపీ చేసిన విమర్శలతో కొన్ని కీలకాంశాలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. ఎన్జీటీ ఇచ్చిన తీర్పులు, కేంద్రం ఇచ్చిన ఆదేశాలు, సీడబ్ల్యూసీ చేసిన సూచనలు మరోసారి చర్చకు వచ్చాయి. దీంతో వైసీపీ రక్తి కట్టించాలనుకున్న డ్రామా అట్టర్ ఫ్లాప్ అయినట్టుగా కన్పిస్తోంది. ఎటువంటి అనుమతులు లేకుండా జగన్ హమాంలో రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని ఏపీ ఇరిగేషన్ వర్గాలు చెప్పాయి. 2020లోనే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును నిలిపేయాలని ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చాయి. జగన్ అనాలోచిత చర్యల వల్లే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు ఆగిపోయిందని ఇరిగేషన్ వర్గాలు స్పష్టం చేశాయి. అనుమతి లేకుండా ప్రాజెక్టు చేపట్టొద్దంటూ 2020 ఆగస్టులోనే కేంద్ర జలశక్తి, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుంటే పనులు చేపట్టవద్దంటూ 2020 జులైలో కేఆర్ఎంబీ స్పష్టం చేశాయి. పర్యావరణ అనుమతులు లేనందున రాయలసీమ పనులు చేపట్టవద్దంటూ 2024లో ఎన్జీటీ ఆదేశించింది. ఇంత తతంగం గత ప్రభుత్వంలో జరిగినా... ఎలాంటి కౌంటర్లు దాఖలు చేయలేదు నాటి వైసీపీ ప్రభుత్వం. వైసీపీ నిర్వాకం వల్ల నిలిచిపోయిన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు ఎన్జీటీలో నేడు కూటమి ప్రభుత్వం న్యాయ పోరాటం చేస్తోంది. ఇప్పుడు వాటికి కౌంటర్లు దాఖలు చేస్తూ... రాష్ట్ర వాదనలను కూటమి సర్కార్ వినిపిస్తోంది. గతేడాది మార్చిలోనే ఏపీ ఇరిగేషన్ శాఖ ఎన్జీటీలో కౌంటర్ దాఖలు చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే... దీనికి పూర్తి విరుద్దంగా వైసీపీ దుష్ప్రచారం చేయడంతో ఆ పార్టీ తప్పుడు విధానాలు మరోసారి బయటపడ్డాయి. సాక్ష్యలు, డాక్యుమెంట్లు. తీర్పులను దాచిపెట్టి.. వైసీపీ ఆడిన డ్రామాలను కూటమి ప్రభుత్వం ఎండగట్టింది.

### పీపీపీతో పరువుపోయిందని... అంబులెన్సుల వ్యవస్థపై అబద్దాలు

పీపీపీ విధానంతో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వ విధానాన్ని తప్పు పట్టి... ఏదో లబ్ధి పొందాలని వైసీపీ ప్రయత్నించింది. అయితే పీపీపీ పద్దతిలో మెడికల్ కాలేజీల నిర్మాణాలపై పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన సిఫార్సులపై వైసీపీ ఎంపీ గురుమూర్తి సంతకం పెట్టారు. దీంతో పీపీపీ విధానంపై పోరాడుతున్నామని వైసీపీ చెప్పటం ఒట్టి బూటకమని తేలింది. పైగా పీపీపీ మెడికల్ కాలేజీల అంశంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా లేఖ రాయడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోయింది. దీంతో ఆ పార్టీ నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టు అయింది. దానికితోడు పీపీపీ మెడికల్ కాలేజీల విషయంలో స్వయంగా జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి... ఆ పార్టీని మరింత డామేజ్ చేశాయి. దీంతో ఈ విషయంలో వైసీపీ ఇక మాట్లాడలేకపోతోంది. ఈ క్రమంలో 108 అంబులెన్సుల అంశాన్ని తెర పైకి తెద్దామనే ప్రయత్నం కూడా కూటమి ప్రభుత్వం ఎండగట్టడంతో అదీ బూమరాంగ్ అయింది. దీంతో వైసీపీకి ఎటూ దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో పీపీపీ మెడికల్ కాలేజీల విషయంలో పిచ్చోళ్లమయ్యాం... 108 విషయంలో పరువు పోగొట్టుకున్నామని ఆ పార్టీలోనే చర్చ జరుగుతోంది.

### తలలు పట్టుకుంటున్న వైసీపీ నేతలు

తాము ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ తెరపైకి తెస్తున్న వివిధ అంశాలు తమకే చుట్టుకోవటంతో ఏం చేయాలో పాలుపోని పరిస్థితుల్లో ఉన్నారు వైసీపీ నేతలు. ప్రభుత్వాన్ని బద్నాం చేయబోయి... తాము కుడితిలో పడ్డ ఎలకల్లా మారిపోతున్నామనే అంశంపై తర్జన భర్జనలు పడుతున్నట్టు తెలుస్తోంది. ప్రభుత్వాన్ని టార్గెట్ చేసే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకుండా... ఎలాంటి గ్రౌండ్‌వర్క్ ప్రిపరేషన్ లేకుండా చేస్తున్న ఈ వ్యవహారం పట్ల పార్టీ పరువు పోతోందనే చర్చ వైసీపీ వర్గాల్లో జరుగుతోందని సమాచారం.

## ఎన్టీఆర్‌తోనే తెలుగువారికి గుర్తింపు

**- ప్రపంచ తెలుగు మహాసభల్లో మంత్రి నిమ్మల**



గుంటూరు (చైతన్యరథం): తెలుగు భాష ఔనత్యాన్ని, గొప్పదనాన్ని, ఉనికిని చాటి చెప్పడం లో తెలుగు మహాసభలు ఎంతగానో దోహదం చేస్తున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో సోమవారం పాల్గొన్న మంత్రి నిమ్మల మాట్లాడుతూ తెలుగు భాషను, తెలుగు దేశం పార్టీని విడదీసి చూడలేమన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం తరువాతే మన అమ్మ భాషకు అన్న నందమూరి తారకరామారావు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారు. తెలుగుదేశం ఆవిర్భావానికి ముందు తెలుగు వారంటే, మద్రాసీలు, సాంబారీలు అనే పిలిచేవారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని, ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి అన్న నందమూరి తారకరామారావు. తెలుగువారి ఆత్మ విశ్వాశాన్ని సీఎం చంద్రబాబు నేడు ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్తున్నారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

## సీమ లిఫ్ట్ ఆపింది జగన్‌రెడ్డే

**- దాని గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు**

**- రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**- మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు**



అనంతపురం (చైతన్యరథం): రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూటమి ప్రభుత్వానికి, చంద్రబాబుకు వ్యతి రేకంగా అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు డిమాండ్ చేశారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో అనునిత్యం తపించే విజనరీ లీడర్, రాయలసీమ అభివృద్ధి ప్రదాత చంద్రబాబుపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోవడానికి కారణం జగన్‌రెడ్డేనని స్పష్టం చేశారు. ఆయన అధికారంలో ఉండగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణా నికి అవసరమైన అనుమతులను తీసుకోలేదు. దీంతో తెలంగాణ ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ) కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ఈ కేసులను విచారించిన ఎన్జీటీ ప్రాజెక్టు పనులను నిలిపివేసింది. ఈ విషయాన్ని రేవంత్‌రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం, తన గొప్పతనాన్ని చెప్పుకోవడం కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. రాయలసీమ చివరి భాగం వరకు కృష్ణా జలాల ను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే.. ఈరోజు రాయలసీమ సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం. అన్న ఎన్టీఆర్, చంద్రబాబు రాయలసీమ కోసం హంద్రీనీవా, సుజల స్రవంతిని తీసుకొచ్చారు. అలాగే రాయలసీమకు తాగు, సాగునీటి ప్రాజెక్టులు తెచ్చిన ఘనత చంద్రబాబుది. జగన్మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాయలసీమ నీటి ప్రాజెక్టులకు చేసింది శూన్యం. రాయలసీమ ద్రోహిగా చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆయన వల్లే ఆగిపోయిందని తెలిసినా కప్పిపుచ్చుకునేందుకు దురుద్దేశంతో సాక్ష మీడియాలో చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేయడాన్ని ఖండించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకుని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబు కృషితోనే భోగాపురం ఎయిర్‌పోర్టు

- ఆ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ ఆయనే
- 2014లో దూరదృష్టితో నిర్ణయం తీసుకున్నారు
- ఐదేళ్లూ వైసీపీ పాలనలో పనులను ఆపి వేశారు
- కూటమి ప్రభుత్వంలో 95 శాతం పూర్తి చేశాం
- మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టి, పట్టుదల, చిత్తశుద్ధికి నిదర్శనం మహత్తర ప్రాజెక్టు భోగా పురం అంతర్జాతీయ విమానాశ్రయమని మంత్రులు బి.సి.జనార్దన రెడ్డి, కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాలలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఒకటన్నారు. ఈ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ సీఎం చంద్రబాబు అని పున రుద్ఘా టించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో వారు మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి పారిశ్రా మిక, ఆర్థిక, పర్యాటక రంగాలలో విస్తృత అవకాశాలు కల్పిం చాలనే సంకల్పంతో 2014లో చంద్రబాబు ఈ ప్రాజెక్టును ఆలో చించి ప్రారంభించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలకు సమాన దూరంలో ఉండే భోగాపురం ప్రాంతాన్ని ఎంపిక చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం నిర్మిం చాలనే దూరదృష్టితో నిర్ణయం తీసుకున్నారు. 2019లో ప్రభుత్వ మార్పు తర్వాత భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు పనులు ఐదేళ్ల పాటు నిలిచిపోయాయి. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇచ్చాం. ప్రధానమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడం, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా తీసుకున్న శ్రద్ధ ఫలితంగా ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని సాంకేతిక, పరిపాలనా అనుమతు లు రావడం జరిగింది. ఫలితంగా కేవలం 18 నెలల్లోనే 95 శాతం పనులు పూర్తయి తొలి విమానం ట్రయల్ రన్ విజయ వంతమై రాష్ట్ర అభివృద్ధికి కొత్త మైలురాయిగా నిలిచిందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ఎన్నో ఆటంకాలు సృష్టించిన ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పుడు తామే నిర్మించామని చెప్పడం రాజకీయ నిస్సిగ్గుకు నిదర్శనమన్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే 2019 మే నాటికే భూసేకరణలో 2500 ఎకరాలు పూర్తయ్యాయని, మిగిలిన భూములకు సంబం ధించిన కేసులు కోర్టుల్లో ఉన్నాయన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులు మాత్రమే కాకుండా కర్నూల్ ఎయిర్‌పోర్ట్, వెలు గొండ ప్రాజెక్ట్, పోలవరం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా తమ ప్రభుత్వ హయాంలోనే రూపుదిద్దుకున్నాయన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులు అన్నింటినీ నిలిపివేసి విధ్వంసానికి పాల్పడగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం తిరిగి అభివృద్ధి మార్గంలో నడిపిస్తోందన్నారు. చంద్రబాబు దూరదృష్టి కారణంగానే ఉత్తరాం ధ్ర ప్రాంతం భవిష్యత్తులో పారిశ్రామిక, ఆర్థిక, పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాం ధ్ర ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్టు ద్వారా పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు విస్తృతంగా మెరుగు పడతాయన్నారు. 2014లో భోగాపురం విమానాశ్రయానికి శ్రీకా రం చుట్టిన వారే 2026లో దాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా జాతిక అంకితం చేయనున్నారని స్పష్టం చేశారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర రహదా రులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సమాధానమిస్తూ 2019 మే నాటికే దాదాపు 2,500 ఎకరాల భూ సేకరణ పనులు పూర్తయ్యాయని, అందుకు దాదాపు రూ.670 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ఆ తర్వాత 2019-2024 మధ్య కాలంలో మిగిలిన భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ పనులకు గాను రూ.249 కోట్లు వెచ్చించడం జరిగిందని తెలిపారు.




## అంబేద్కర్ గురుకులాల్లో బేసిక్ కంప్యూటర్ కోర్సు

- విగ్రహాలు, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు
- ఖాళీగా ఉన్న కేర్ టేకర్ పోస్టుల భర్తీకి చర్యలు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి(చైతన్యరథం): బీఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు మెరుగైన సంక్షమం, సౌకర్యాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. సోమవారం తాడేప ల్లిలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు మెరుగైన సంక్షమం, సౌక ర్యాల కల్పనపై చర్చించారు. రాష్ట్రంలో 15 నూతన డిగ్రీ కాలేజీల ఏర్పాటు, అన్ని గురుకులాల్లో విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ కోర్స్, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు, అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు, ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్‌లలో విద్యార్థు లకు వాషింగ్ మిషన్ సౌకర్యం తదితర అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. అంబేద్కర్ గురుకులాల పార్ట్ టైం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రమాద బీమా కల్పన, ఖాళీగా ఉన్న కేర్ టేకర్ పోస్టులు పోస్టు లను అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా భర్తీ, నాన్ బీఈడీ తెలుగు పండిట్లకు ప్రిన్సిపాళ్లుగా లేదా పదోన్నతి, గ్రేడ్ 2 ప్రిన్సిపాళ్లకు గ్రేడ్ 1 ప్రిన్సిపాల్‌గా అడహక్ పదోన్నతి కల్పించే అంశాలపై సమావేశంలో చర్చించారు.

## కాగ్ నివేదికలో వైసీపీ బండారం బట్టబయలు

- సంక్షేమం ముసుగులో జగన్‌రెడ్డి విధ్వంసం
- డూప్లికేట్ చెక్కులు, నకిలీ అకౌంట్లు, సీఎంఎఫ్ బిల్లులు
- అనేక సార్లు చెల్లింపులు.. పీడీ అకౌంట్లలో లోపాలు
- రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని ఎత్తిచూపింది
- అనధికార పింఛన్లతో రూ.218.15 కోట్ల నష్టం
- బాధ్యత ఉంటే ఆ లెక్కలకు సమాధానం చెప్పాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

మంగళగిరి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షమ ముసుగులో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్ల గడ్డ వెంకట్రావు ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెట్టుబడుల ద్వారా కూటమి ప్రభుత్వం నిలబెడు తుందని చెప్పుకొచ్చారు.

### కూటమిపై విశ్వాసంతో రాష్ట్రానికి ప్రపంచ దిగ్గజ సంస్థలు

"ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను ఇస్తేనే అసెంబ్లీకి వస్తా మని చెప్పుకుంటూ ప్రెస్ మీట్‌లతో వైసీపీ నేతలు కాలయాపన చేస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా-సీఎంఈఐ తాజాగా ఇచ్చిన నివేదికతో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనుకూల రాష్ట్రమని స్పష్టమైంది. గడిచిన 9 నెలల్లోనే దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం పెట్టుబడులు ఏపీకే రావడం, దేశంలోనే నెం.1గా నిలవడం గర్వకారణం. ఇది వైసీపీ నేతలకు మింగుడుపడడం లేదు. 975 కి.మీ సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న మన రాష్ట్రంలో నేడు యువనేత తీసుకువచ్చినన్ని కంపెనీలు గతంలో ఎన్నడూ రాలేదు. ఫార్ఛ్యూన్ 500 కంపెనీలు సైతం మన రాష్ట్రలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తున్నాయి. ప్రపంచ స్థాయి కంపెనీలు ఏపీకి వస్తుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేక దుష్ప్రచారం చేస్తున్నా రు. వైసీపీ హయాంలో అసలు పెట్టుబడులు కాదు కదా.. ఉన్న కంపెనీలే పారిపోయే పరిస్థితి నెలకొంది. దానికి ముఖ్య ఉదాహరణ గన్నవరం నియోజకవర్గంలోని అశోక్ లే ల్యాండ్ కంపెనీ. టీడీపీ హయాంలోనే పూర్తయి ప్రొడక్షన్‌కు సిద్ధంగా ఉన్నా గత ప్రభుత్వ విధానాల వల్ల కంపెనీ ప్రారంభానికి నోచుకోలేదు. నేడు మన ప్రభుత్వం రాగానే ప్రభుత్వంపై విశ్వాసం పెరిగి సంస్థ ప్రారంభానికి ముందుకు వచ్చి ఉత్పత్తి మొదలుపెట్టింది. దీనితో పాటు మరో ఐటి కంపెనీలను మేధా టవర్స్‌లో మంత్రి లోకేష్ ప్రారంభించారు. విధానాలపై విశ్వాసం, పాలనపై నమ్మకంతో తరలిపోయిన పెట్టుబడిదారులు సైతం నేడు రాష్ట్రానికి క్యూ కట్టారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుతుంటే ఇక్కడ మాత్రం గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు అన్ని ఒక్కొక్క టిగా బయటపడుతున్నాయని తెలిపారు.

### వైసీపీ అక్రమాలకే కాగ్ నివేదిక నిదర్శనం

"నాడు జగన్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చర్చించు దామంటే వైసీపీ నేతలు అసెంబ్లీకి రావడం లేదు. జగన్‌రెడ్డి ఖాళీగానే ఉంటున్నాడు కాబట్టి కాగ్ ఇచ్చిన నివేదకను ఒకసారి చదువుకోవాలి. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలన్నింటినీ కాగ్ నివేదిక బయటపెట్టింది. సీఎఫ్ఎంఎస్‌లో డూప్లికేట్ బిల్లుల చెక్ లేకపోవడం వల్ల 1,41,917 బిల్లులపై రూ.968 కోట్లు అదనం గా చెల్లించారు. ఈ చెల్లింపులు 2018 నుంచి 2021 మధ్య జరిగాయి. ఇది వ్యవస్థ బద్ధ వైఫల్యం. పెన్షన్ల విషయంలో కూడా లిమిట్ చెక్ లేకపోవడం వల్ల 2,545 మందికి అర్హతకు మించి పెన్షన్లు ఇచ్చారు. మొత్తం నష్టం రూ.218.15 కోట్లు. ఈ పెన్షన్ మోసాల్లో 193 ట్రెజరీ అధికారులు /డీడీవోలు భాగస్వాములయ్యా రు. బెనిఫిషియరీ వివరాలు అనధికారంగా మార్చడం వల్ల రూ.43 లక్షల ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం జరిగింది. సీఎఫ్ఎంఎస్ బ్యాండ్ ద్వారా 1,44,493 పీడీ అకౌంట్లు అనుమతి లేకుండా తెరిచారు. పీడీ అకౌంట్ల నుంచి రూ.71,568 కోట్లు అధికారులకు తెలియకుండానే ల్యాప్స్ చేశారు. దీన్ని బట్టి సీఎఫ్ఎంఎస్‌లో డిజైన్ లేదు, కంట్రోల్ లేదు, బాధ్యత లేదు అని కాగ్ తేల్చింది. రాష్ట్ర రెవెన్యూ డెఫిసిట్ రూ.13,899 కోట్ల నుంచి రూ.43,487 కోట్లకు పెరిగింది. రాష్ట్రం అప్పులు తెచ్చి కూడా అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.రూ.7,244 కోట్లు మాత్రమే. అప్పులు అభి వృద్ధికి కాకుండా రోజువారీ ఖర్చులు, పాత అప్పుల చెల్లింపులకే వాడారు. ఫిస్కల్ డెఫిసిట్ రూ.52,508 కోట్లకు చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదంలోకి నెట్టారని కాగ్ స్పష్టం చేసింది. జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రం, ప్రజలపై ఏ మాత్రం బాధ్యత ఉన్నా కాగ్ నివేదిక, లెక్కలకు సమాధానం చెప్పాలి. ఇన్ని చేసింది చాలక నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులపై విషం చిమ్ముతారా? అని దుయ్యబట్టారు.

### పీపీపీపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా?

"దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం ద్వారా మెడికల్ కాలేజీలు అభివృద్ధి చెందుతున్నాయి. అయినా వైసీపీ మాత్రం పీపీ మోడల్‌పై బురద జల్లుతుంది. మధ్యప్రదేశ్‌లో దార్, బీటల్, కట్నీ, పానా, గుజరాత్‌లో బ్రౌన్ ఫీల్డ్ 7 మెడికల్ కాలేజీలు పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చెందుతున్నాయి. పీపీపీపై బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా? అని ప్రశ్నించారు. ఎక్కడైతే పీపీపీ మో డల్‌లో మెడికల్ కాలేజీలు అభివృద్ధి చెందుతున్నాయో ఆ ప్రాంతా లు పీపీపీ విధా నంపై సంతకాల సేకరణ చేసి రాష్ట్రపతికి ఇవ్వా ల్సిన అవసరం ఉందని అన్నారు.

### చంద్రబాబు బాటలోనే యువనేత పయనం

"హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చిన నాయకుడు చంద్రబాబు. మైక్రోసాఫ్ట్‌ను తీసుకొచ్చి దేశానికి ఐటీ క్యాపిటల్‌గా హైదరాబాద్‌ను నిలిపారు. హైటెక్ టవర్ నిర్మాణం అంటే కేవలం బిల్డింగ్ నిర్మాణం అని వైసీపీ నేతలు అనుకుంటారు. ఒక్క



హైటెక్ టవర్ నమూనా ద్వారా ప్రపంచ దిగ్గజ కంపెనీలు, ఫార్ఛ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి లక్షల కోట్లలో ఐటీ ఎక్స్‌పోర్ట్స్ జరగడానికి కారణం అయ్యారు. ఈ గవర్నెన్స్‌కు శ్రీకా రం చుట్టారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విప్లవం తీసుకొచ్చారు. అదే బాట లోనే యువనేత, మంత్రి లోకేష్ కూడా పయనమవుతున్నారు. విశాఖకు టెక్ దిగ్గజం గూగుల్‌ను తీసుకొచ్చి పెట్టుబడులకు స్వర్గధామిగా ఏపీని నిలిపారు. విద్యా రంగంలో నూతన సంస్కరణలకు ఆద్యం పోశారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగా లు, కంపెనీలను ఆకర్షించి యువతకు ఉద్యోగాలు సృష్టిస్తు న్నారని ప్రశంసించారు.

### భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ

"భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణంపై వైసీపీ నేతలు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు భోగా పురం ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనివ్వమని, భూములిచ్చిన రైతులకు తిరిగి భూమి ఇస్తామని, అక్రమంగా సంపాదించు కోవడానికే జీఎంఆర్‌కు అంటూ విషం కక్కిన జగన్‌రెడ్డి నేడు ఏ రకంగా క్రెడిట్ చోరీకి పాల్పడతాడు. ఐదేళ్లు భోగాపురం నిర్మా ణాన్ని గాలికి వదిలేశారు. నేడు కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్‌నాయుడు నేతృత్వంలో భోగాపురం విమా నాశ్రయం వేగంగా నిర్మాణం జరుగుతుంది. దాంట్లో భాగంగానే నిన్న రన్ వేపై ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేసుకు న్నామని హర్షం వ్యక్తం చేశారు.

# ఏడాది లోగా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

**రైతులకు పూర్తి హక్కులతో పాసుపుస్తకాలు: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు(చైతన్యరథం): అధికారం చేపట్టిన వెంటనే రైతుల హక్కులు హరించే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసి మీ భూమి మీ హక్కు" నినాదంతో ప్రభుత్వ రాజముద్రతో పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి తెలిపారు. ఆత్మకూరు రూరల్ మండలం నువ్వూరుపాడు గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వ రాజముద్ర, క్యూ ఆర్ కోడ్‌తో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాలు... తమ ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాలకు ఉన్న తేడాను రైతులకు అర్థమయ్యేలా వివరించారు. గత ప్రభుత్వం ఇచ్చిన పాస్ పుస్తకాలు చెల్లని నోటుతో సమానం.. విలువ లేనివి.. తమ ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాలు రిజర్వ్ బ్యాంకు జారీ చేస్తున్న కరెన్సీ నోట్లలా విలువ ఉన్న చట్టబద్ధత కలిగినవని వివరించారు. ప్రభుత్వ రాజముద్రతో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఉన్న క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన అన్ని వివరాలు అప్పటికప్పుడే కనిపిస్తాయని తెలిపారు. రైతుల భూ హక్కులకు చట్టబద్ధ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ లోని లోపాలను పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు, రైతన్నలకు అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం నువ్వూరు పాడు గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. ఆగస్టు నాటికి భోగాపురం అంతర్జాతీయ విమా నాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం... దగదర్తిలో ఈ డిసెంబర్ చివరి నాటికి విమానాశ్రయాన్ని పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

# మామిడిలో తెగుళ్ల నివారణకు ముందస్తు చర్యలు

- అన్ని పంటల ధరలపై అంచనాలు సిద్ధం చేయాలి
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి(చైతన్యరథం): వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ కే.శ్రీనివాసులు, సీనియర్ ఆఫీసర్లు ఎం. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏపీఎంఐపీ సీబీ హరినాథ్‌రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ (ఎంఐ) డీహెచ్ అశోక్‌కుమార్, జాయింట్ డైరెక్టర్ (ఆయిల్ పామ్)లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. మామిడి పూత, పిందె దశలో తెగుళ్ల నివారణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కోకోతో పాటు అన్ని పంటల ధరలపై ముందస్తు అంచనాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే మిరప సదస్సులో రైతులు, భాగస్వాములతో కలిసి సాగు పద్ధతులు, రేట్లు, నాణ్యతా ప్రమాణాలపై విస్తృత చర్చలు నిర్వహిం చాలని ఆదేశించారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్, తుంపర సేద్య పరికరాలు కోరిన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు మైక్రో ఇరిగేషన్‌లోని కొత్త విధానాలు, ముఖ్యంగా రైన్‌పోర్ట్, ఆటోమేషన్ విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రధాన పంటల వారీ ప్రణాళికలు, రేట్ల ముందస్తు అంచనాలను సిద్ధంగా ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు.

# ‘భోగాపురం’ ఘనత సీఎం చంద్రబాబుదే

- ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకన్న జగన్
- ఎయిర్ పోర్టు, రాయలసీమల ఎత్తిపోతలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా...
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత సవాల్

విజయవాడ (చైతన్యరథం): భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం క్రెడిట్ మొత్తం సీఎం చంద్రబాబుదేనని, జగన్ ఫేక్ ప్రచారం మానుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జగన్‌కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. తన నీలి మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, జగన్ పద్ధతి మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని మంత్రి సవిత హెచ్చరించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్‌లో సోమవారం బెస్త కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ పాలక మండళ్ల ప్రమాణ స్వీకారాలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భోగాపురం విమానాశ్రయ నిర్మాణంలో కర్త, కర్మ, క్రియ అంతా టీడీపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబునేనని తేల్చి చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది కూడా సీఎం చంద్రబాబేనన్నారు. ఆదివారం భోగాపురం ఎయిర్ పోర్టు విమానం ల్యాండ్ కావడంతో ఉత్తరాంధ్ర ప్రజల్లో కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. మరో ఆరు నెలల్లో ఎయిర్ పోర్టు ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**అసెంబ్లీకి రా చర్చిద్దాం...**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధంతా తన వల్లేనని జగన్ ఫేక్ ప్రచారాలు చేసుకుంటున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. ఎర్ర బస్ రాని భోగాపురంలో ఎయిర్ పోర్టు ఎందుకని విమర్శలు గుప్పించిన విషయం జగన్‌కు గుర్తు లేదా అని ప్రశ్నించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి కారణం సీఎం చంద్రబాబేనంటూ జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆ ప్రాజెక్టు నిలిచిపోవడానికి జగన్ అసమర్థతే కారణమన్నారు. జగన్‌కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని, సభలో తప్పెరిదో తేలుద్దామని మంత్రి సవిత సవాల్ విసిరారు. అయిదేళ్ల పాలనలో తొమ్మిది



పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి జగన్ ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడి అమరావతిని పట్టించుకోవడం మానేశారని, పోలవరం ప్రాజెక్టును గాలి కొదిలేశారని మండిపడ్డారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేవారన్నారు. జగన్ ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే ఇబ్బందులు తప్పవని మంత్రి సవిత హెచ్చరించారు.

# వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి

- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ
- కందుకూరులో ఆకస్మిక పర్యటన
- డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలన



కందుకూరు(చైతన్యరథం): పురపాలక మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పట్టణంలో అకస్మికంగా పర్యటించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పలు అభివృద్ధి పను లను పరిశీలించారు. టిడ్కో కాలనీ, ఎంఐజీ లేఅవుట్, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. జనగణన పూర్తయిన తర్వాత 2027లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎంఐజీ లేఅవుట్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. జగన్ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసింది. ఐదేళ్లలో 50 వేల ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తి చేయలేకపోయా రు. వచ్చే జూన్ నాటికి 163 ప్రాంతాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు. టిడ్కో కాలనీకి ఇళ్లు, కొళాయి కనెక్షన్లు వెంటనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. సీఎం కందుకూరు అభివృద్ధికి ప్రకటించిన రూ.50 కోట్లలో ఇప్పటికే 20 కోట్లు విడుదల చేశామని, మరో 30 కోట్ల నిధులను త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు.

# విద్యుత్ ప్రైవేటీకరణకు కూటమి పూర్తి వ్యతిరేకం

- ఉద్యోగుల సహకారంతోనే అధికారంలోకి వచ్చాం
- అందరూ కష్టపడినందుకే ట్రూ డౌన్ సాధ్యమైంది
- వారి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తాం
- 6000 మెగావాట్ల రికార్డు స్థాయి ఉత్పత్తి గర్వ కారణం
- ఏపీఎస్ఈబీ డైరీ ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి



విజయవాడ(చైతన్యరథం): విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏపీ ఎస్ఈబీ ఇంజనీర్స్ అసోసియేషన్ -2026 డైరీని సోమవారం విజయవాడలో ఆవిష్కరించారు. ఉద్యోగుల సహకారంతోనే కూటమి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ రంగానికి సంబంధించి లైన్ మెన్ నుంచి ఇంజనీర్ వరకు అందరూ కష్టపడితేనే ప్రజలకు ట్రూ డౌన్ రూపంలో ఊరట లభించిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పేరుతో బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేసిందని విమర్శించారు. అవసరంలేని పవర్ పర్చేజ్‌లతో గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 9 సార్లు ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిందని ధ్వజమెత్తారు.

**రెండురోజుల్లో మెడికల్ ఇన్సూరెన్స్ సమస్య పరిష్కారం**

విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ ఇన్సూరెన్స్ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పీఆర్సీతో పాటు ఇంజనీర్ల కొరత అం శాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని స్పష్టం చేశారు. ఏఈల కొరతకు సంబంధించి కూటమి ప్రభు త్వం నుంచి త్వరలోనే ఉద్యోగులు శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. శ్రీకాకుళంలో నూతన పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి సానుకూల నిర్ణయం వచ్చేలా స్థానికులతో చర్చిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శామ్యూల్, ప్రధాన కార్యదర్శి నాగప్రసాద్, రామారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల్లో

# ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంపుపై సమీక్ష

- క్యాబినెట్ సబ్ కమిటీకి హాజరైన మంత్రులు
- ప్రభుత్వంపై పడే ఆర్థిక భారంపై చర్చ
- మరో సారి సమావేశం కావాలని నిర్ణయం

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల వయోపరిమితి పెంపుపై సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ ఆన్‌లైన్‌లో జరిగిన సమావేశానికి హాజరైన మంత్రులు నారాయణ, కేశవ్, అధికారులు హాజరయ్యారు. అమరావతి క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్‌లు, 9,10 షెడ్యూల్ సంస్థల ఉద్యోగు లకు పదవీ విరమణ వయసు పెంపుపై చర్చించారు. కోర్టు ఆదేశాలతో 62 ఏళ్ల వయోపరిమితితో 2831 మంది ఉద్యోగులు కొనసాగుతున్నారు. వయోపరిమితి పెంపుతో ప్రభుత్వంపై పడే ఆర్థిక భారంపై సబ్ కమిటీ సభ్యులు చర్చించారు. కార్పొరేషన్‌ల వారీగా ఉద్యోగులు, ఆర్థిక భారం వివరాలతో మరోసారి సమా వేశం కావాలని నిర్ణయించారు.

# పాయకరావుపేటలో మంత్రులకు ఘన స్వాగతం

**పాల్గొన్న అనిత, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర - అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రజల హర్షం**

అనకాపల్లి (చైతన్యరథం): పాయకరావుపేట నియోజకవర్గంలో సోమవారం హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రులు అనగా ని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పర్యటించారు. అడ్డరోడ్డు జంక్షన్ వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అడ్డరోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్డరోడ్డు రూపురేఖలు మారనున్న నేపథ్యంలో సుమారు 3 వేల మంది స్థానికులు పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనంతరం అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని వారు సందర్శించారు.

**కస్తూర్బా విద్యాలయం హాస్టల్ ప్రారంభం**

ఆర్ఎంఎస్ఏ నిధులు రూ.3.44 కోట్ల వ్యయంతో నిర్మించిన నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం టైప్-4 హాస్టల్‌ను ప్రారంభించారు. హాస్టల్‌లోని వివిధ గదులను పరిశీలించి విద్యా ర్థులతో కలిసి దింసా నృత్యంలో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.



**గ్రామ సచివాలయం ప్రారంభం, బైక్ ర్యాలీ**

అనంతరం ఉపాధి నిధులు రూ.35 లక్షలతో నిర్మించిన ఉపమాక గ్రామ సచివాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఉపమాక ఆర్చ్ నుంచి నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని స్వయంగా బైకులు నడిపారు. నాయకులు, యువకులు భారీగా పాల్గొన్నారు.

**పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై మాజీ సీఎం ఫొటో వేసి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. నేడు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇప్పుడు అందిస్తున్నామని తెలిపారు.

పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షాళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అడ్డరోడ్డు జంక్షన్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాయ కరావుపేట నియోజకవర్గ పరిధిలో 2600 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.

## రోడ్డు భద్రత లక్ష్యం కావాలి

**- ప్రమాదాల నివారణకు కృషిచేయాలి**

**- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



ఆత్మకూరు(చైతన్యరథం): రోడ్డు ప్రమాదాల నివారణే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నిబంధనలను తప్ప నిసరిగా పాటిస్తూ సురక్షతంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాల ని సూచించారు. మనకోసం, మన కుటుంబసభ్యుల కోసం, మన తోటి వారి ప్రాణాల రక్షణ కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించ డం ప్రతిఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. విద్యార్థిని, విద్యార్థు లు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించే అలవాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెరిగితే ప్రమాదాలను గణనీ యంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, రవాణా శాఖ అధికారి రాము లు, పోలీసు శాఖ అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా

**- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**- నిడదవోలులో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



నిడదవోలు(చైతన్యరథం): ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసానిచ్చి, ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పనిచేస్తుం దని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 61 మంది బాధితులకు రూ.44, 80,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలు పంపిణీ పంపిణీ చేశారు. అందులో 57 మందికి రూ. 31,80,458 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక్కొక్కరికి రూ.3 లక్షల చొప్పున ముగురికి రూ.9 లక్షల ఆర్థిక సాయం, రూ.4 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి కింద 556 మందికి రూ.4,09,17,825 కోట్లు లబ్ధి చేకూర్చా మని వెల్లడించారు. ఒక పక్క పేదరికం, మరో పక్క అనారో గ్యంతో ఉన్న ప్రజలకు తామున్నామన్న భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపన్నుల పాలిట బాసటగా నిలిచి అడిగిన వెంటనే ఆర్థికసా యం అందించడం గొప్ప విషయమని తెలిపారు.

# రైతులకు పారదర్శకంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు

- **విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం**
- **యూనిట్‌పై 13 పైసలు తగ్గింపుతో ఉపశమనం**
- **జగన్‌రెడ్డి రూ.32 వేల కోట్ల భారాన్ని మోపారు**
- **స్త్రీశిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**
- **మక్కువలో వీజూ కార్యాలయానికి శంకుస్థాపన**



సాలూరు(చైతన్యరథం): మక్కువ గ్రామంలో రూ.53 లక్షల వ్యయంతో నిర్మించనున్న వీజూ కార్యాలయానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే విద్యా పరిపాలన బల పడేలా, పాఠశాలలకు అవసరమైన సేవలు వేగంగా అందించేం దుకు ఈ కార్యాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనంతరం అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్త కాలు అందజేశారు. భూ రికార్డులు పారదర్శకంగా ఉండేలా, రైతుల భూ హక్కులకు చట్టబద్ధత కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 76,752 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభు త్వం పట్టాదారు పాస్ పుస్తకాలపై తమ నాయకుడి ఫొటోలు పెట్టి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. ప్రస్తుతం వాటిపై కేవలం ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. 1999లో ఏర్పడిన ఏపీఈఆర్సీ చరిత్రలోనే తొలిసారి ట్రూడౌన్ ఛార్జీలు నమోదు కావడం, ముఖ్యమంత్రి చేపడుతున్న సంస్కర ణలకు నిదర్శనమని మంత్రి చెప్పారు. ట్రూడౌన్ అమలు ద్వారా యూనిట్‌కు 13 పైసలు తగ్గడం ప్రజలకు నేరుగా లాభమని వివరించారు.

**రైతులకు, వినియోగదారులకు నేరుగా లాభం**

అక్వా రైతులకు గతంలో యూనిట్ రూ.3.50 వసూలు చేయగా..ఇప్పుడు యూనిట్ రూ.1.50కు తగ్గించడం రైతులకు పెద్ద ఉపశమనమని తెలిపారు. గతంలో రూ.5.19కు విద్యుత్ కొనుగోలు చేస్తే.. ఇప్పుడు రూ.4.70కు తక్కువ ధరకు కొనుగోలు చేయడం వల్ల బరువు తగ్గిందని చెప్పారు. రెన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇస్తూ సోలార్ పవర్ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు కేంద్ర సబ్సిడీతో పాటు అదనంగా రూ.20 వేల ప్రత్యేక సబ్సిడీ అందించడం ద్వారా కుటుంబాలపై ఖర్చు తగ్గుతుందని వెల్లడించారు.

# సత్వర సేవల కోసమే రెవెన్యూ డివిజన్ల విభజన

**- సమర్థ పాలన..సుస్థిరాభివృద్ధి కూటమి లక్ష్యం**

**- నాడు జగన్ బొమ్మలతో ప్రజాధనం దుర్వినియోగం**

**- నేడు ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు**

**- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



అనకాపల్లి(చైతన్యరథం): ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడం.. సుస్థిరమైన అభివృద్ధిని సాకారం చేయడం లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో పాయకరావుపేటలో ఎస్.రాయవరం, అనకాపల్లి ఆర్డీవో కార్యాలయాల ప్రారంభోత్సవాల్లో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ సీఎం రమేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజ లకు పాలన సులభతరం చేయడం లక్ష్యంగా జిల్లాలు, రెవెన్యూ డివిజన్లను విభజించాం. 26 జిల్లాలను 28 జిల్లాలుగా విభజించాం. మన తాత ముత్తాతల నుండి వచ్చిన ఆస్తులకు సంబం ధించిన పత్రాలపై తమ ఫొటోలను ముద్రించుకుని గత పాలకులు ఆనందం పొందారు.

భూముల సరిహద్దు రాళ్లపై తన బొమ్మ ముద్రించుకుని వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. కానీ నేడు ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు అందించడం సంతోషంగా ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తు.చ తప్ప కుండా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే.

ఒకప్పుడు శంషాబాద్ విమానాశ్రయం, నేడు భోగాపురం విమనాశ్రయం.. ఒకప్పుడు ఐటీ కేంద్రంగా సైబరాబాద్ నిర్మిం చాం. నేడు ఐటీకి కేంద్రంగా విశాక మహానగరాన్ని మారుస్తు న్నాం. అప్పుడు ఐటీ, విమానాశ్రయం గురించి ఎంతో మంది ఎన్నో రకాలైన విమర్శలు చేశారు. తర్వాత జరిగిన అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నారు. ఇప్పుడు కూడా భోగాపురంలో అంతర్జాతీయ విమనాశ్రయం ఏర్పా టు అంటే.. రక రకాలైన విమర్శలు చేశారు.

ఎర్రబస్సులు కూడా రాని భోగాపురానికి ఎయిర్ బస్సులు అవసరమా అని ఎద్దేవా చేసి.. ఇప్పుడు ఆ అభివృద్ధిని తమ ఖాతాల్లో వేసుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం విమానాశ్రయం కీలకంగా మారబోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోంది.. ప్రభుత్వంపై కుట్రలు చేస్తామంటే ఉపేక్షంచేది లేదని హెచ్చరించారు.

# ఏపీ విద్యుత్ శాఖ దేశానికే ఆదర్శం

- విద్యుత్ చార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వానికే సాధ్యం
- గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలనూ భరిస్తున్నాం
- ట్రాన్స్ మిషన్ నష్టాలను 16 నుంచి 11 తగ్గించాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి



అమరావతి(చైతన్యరథం): విద్యుత్ రంగ సంస్కరణలతో విని యోగదారులకు లబ్ధి చేకూర్చడం ద్వారా దేశానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శిగా నిలిచిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే ట్రూ డౌన్‌తో యూనిట్‌కు 13 పైసలు తగ్గించి విద్యుత్ వినియోగదారులకు ఊరట కలిగించామని పేర్కొన్నారు. అంతేగాక గత వైసీపీ ప్రభుత్వం వినియోగదారులపై విధించిన రూ.4,498 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం స్వయంగా భరిస్తోందని స్పష్టం చేశారు. విజయవాడ అంతర్జా తీయ విమానాశ్రయం వద్ద ఏపీ ట్రాన్స్‌కో నిర్మించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, విప్, స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, డైరెక్టర్లు ఎ.కె.వి.భాస్కర్, జె.వి.రావు, ఎన్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం అనవసరమైన విద్యుత్ కొనుగోలు నిర్ణయాలతో పలు మార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపిందని విమర్శించారు. సుమారు రూ.30 కోట్ల వ్యయంతో సబ్‌స్టేషన్‌ను నిర్మించామని తెలిపారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు విమానాశ్రయం, చుట్టుపక్కల ప్రాంతా లు, రైతులకు వోల్టేజ్ సమస్యలు రాకుండా విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ల బలోపేతానికి విస్తృత చర్యలు చేపడుతున్నామని తెలిపా రు. ప్రజలపై అదనపు ఆర్థిక భారం లేకుండా చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సుమారు 16 శాతంగా ఉన్న లైన్ నష్టాలను ప్రస్తుతం 11 శాతం కంటే తక్కువకు తగ్గించామని మంత్రి వెల్లడించారు.

# వైద్య ఆరోగ్యంపై నిరంతర సమాచారం

- కూటమి పాలనలో రోజుకొక పత్రికా ప్రకటన
- ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా కృషి
- మీడియాకు మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు




అమరావతి (చైతన్యరథం): సమగ్ర పురోభివృద్ధికి అత్యంత కీలకమైన నాణ్యమైన మానవ వనరుల ఏర్పాటుకు ప్రజారోగ్య భద్రత అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని గత 19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఈ దిశగా వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రతి ప్రయత్నాన్ని ప్రజలకు తెలియజేయడంపై దృష్టి సారించామని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ ప్రయత్నంలో భాగంగా గత 19 నెలల్లో వివిధ అంశాలపై మంత్రిత్వ శాఖ 413 పత్రికా ప్రకటనలు జారీ చేసిందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్యఆరోగ్య సమాచారం అందజేయడంపై వైద్యారోగ్య శాఖ దృష్టిపెట్టిందని మంత్రి తెలిపారు. రోజుకొక ప్రకటన జారీగత 19 నెలల కాలంలో సుమారు మొత్తం 380 పనిదినాలుండగా ప్రజల సమాచారం కోసం కనీసంగా ప్రతి పనిరోజుకు ఒక పత్రికా ప్రకటన జారీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 413 పత్రికా ప్రకటనల్లో 132 ప్రకటనలు తమ కార్యాలయం నుంచి వివిధ ప్రధానాంశాలపై జారీ చేయడం జరిగిందని వివరించారు. ఇందుకు సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదిమూలపు అండతో వారసత్వ భూమి కబ్జా

- వాలంటీర్ సహాయంతో భూమి ఆక్రమణ
- ప్రజావినతుల్లో న్యాయం చేయాలని బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ





మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజావినతుల్లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ అర్జీలు స్వీక రించారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామా నికి చెందిన కామిశెట్టి చెన్నకేశవరావు తన సమస్యను వివరిస్తూ సర్వే నెం.363లో య.2.50 సెంట్ల సాగు భూమిలో య.1.50 సెంట్ల భూమిని వేరొకరి పేరుకు మార్చి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు అధికారుల అండతో అక్రమం గా దస్తావేజులు సృష్టించి వేరొకరి పేరుపై నమోదు చేయించారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించాడు.

## వైసీపీ నేత అండతో భూమి కబ్జా చేయించారు

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన సాలమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.28లో య.4.50 సెంట్ల భూమిని తమ కుటుంబం గత 60 ఏళ్లుగా సాగు చేస్తోంది. ఈ భూమికి సంబం ధించిన ఒరిజినల్ సాగు పత్రాలను గతంలో తహసీల్దార్ వాడల వీరయ్య ఎంక్వయిరీ పేరుతో తీసుకుని తిరిగి ఇవ్వలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కీలక పాత్ర పోషించి గోగిరెడ్డి అంకమ్మ భర్త నారాయణరెడ్డి, షేక్ కరీముల్లా బేగ్, కొత్తమాను సురేష్‌లు ఒక ప్రణాళిక ప్రకారం తమ భూమిని అక్రమంగా కబ్జా చేయించారు. భూమిలోకి వెళ్లనివ్వకుం డా బెదిరింపులకు పాల్పడుతున్నారు. కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు ఇచ్చినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## భూమిని కబ్జా చేసి బెదిరిస్తున్నారు

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన పెద్దయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.132/1లో 1.88 ఎకరాల భూమిని 1980 లో ప్రభుత్వమే తమ తండ్రి టి.వెంకన్న పేరుపై పట్టా మంజూరు చేసింది. గ్రామానికి చెందిన వైసీపీ నేత అనుచరుడు రామకృష్ణ రాజకీయ కక్షతో తమ పొలాన్ని అక్రమంగా కబ్జా చేశారు. తమ కుటుంబం టీడీపీకి చెందినదని, భార్య గంగా జన్మభూమి కమిటీ మెంబర్‌గా పనిచేసిందనే కారణంతోనే బెదిరింపులు, కబ్జాలు జరుగుతున్నాయి. అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చట్టప రమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## తప్పుడు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌తో భూమి ఆక్రమణ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి మండలం చాటగొట్ల గ్రామానికి చెందిన మస్తానయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ తల్లిదండ్రుల పేరిట గ్రామంలో సర్వే నెం.102/2లో య.2.50 సెంట్ల భూమి ఉండగా, తల్లిదండ్రుల మరణానంతరం వారసత్వంగా తమ చెందాల్సి ఉంది. అయితే గ్రామానికి చెందిన చిడదల సుధాకర్ అనే వ్యక్తి, ఎలాంటి ఆధారాలులేని చిడదల మంగమ్మ పేరుతో దొంగ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తయారు చేయించి, గత ప్రభుత్వంలో వాలంటీర్ సహా యంతో తమ డేటాను అక్రమంగా ఉపయోగించుకున్నారు. దీనివల్ల తమ వారసత్వ భూమిపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను వెంటనే రద్దు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమ భూమిని తమకే దక్కేలా న్యాయం చేయాలని కోరాడు.

## భూమి రికార్డులు మార్చేశారు

మార్కాపురం జిల్లా బెస్తవారిపేట మండలం పంగపాడు గ్రామానికి చెందిన వెంకటరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.170లో 0.50 సెంట్లు (ఖాతా నెం: 672) విస్తీర్ణంలో భూమి ఉంది. ఈ భూమి గతంలో ఆన్‌లైన్ రికార్డుల్లో తమ పేరు మీదే ఉన్నాయి. మూడేళ్ల క్రితం కామిరెడ్డి వెంకట రంగారెడ్డి, కామిరెడ్డి రంగారెడ్డి, సిలార్ సాహెబ్‌లు కలిసి ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండానే అక్రమంగా భూమి రికా ర్డులను మార్చి తమ పేర్లకు నమోదు చేయించుకున్నారు. అంతే కాకుండా షేక్ కాశింబి అనధికారికంగా భూమిలోకి ప్రవేశించి సోలార్ తీగలను కత్తిరించడం, పంటను నాశనం చేయడం, కుటుంబసభ్యులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నా రు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్క రించాలని కోరాడు.

## సర్వేను అడ్డుకుంటున్నారు

వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సంచర్ల గ్రామానికి చెందిన రవణమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.205/2, ఎ.2.13 సెంట్ల తన స్వంత భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారు. సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని 10 సార్లు స్పందనలో ఫిర్యాదులు, చలానా చెల్లించినా సర్వే జరగలేదు. ఆక్రమణదారులు రెవెన్యూ, పోలీస్ అధికారులతో కుమ్మక్కై లంచాలు ఇచ్చి సర్వే అడ్డుకుంటూ తమపై తప్పుడు కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. ఒక సంవత్సరం నుంచి తమ పొలం బీడుగా ఉండగా ఆక్రమణదారులు సాగు చేసుకుంటున్నారు. అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి భూమిని అప్పగించాలని కోరారు.

## భూమిని ఆక్రమించి అమ్ముకున్నారు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం గొల్లపాళ్యం గ్రామానికి చెందిన కరుణాగరన్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ తాత కాలం నుంచి వారసత్వంగా వచ్చిన సర్వే నెం.176/1లోని భూమి తల్లిదండ్రుల మరణానంతరం తనకు చెందింది. ఆరోగ్య సమస్యల కారణంగా యూపీ రాష్ట్రంలో చికిత్స పొందుతూ బయట ఉండగా... సిద్దప్ప, ఫ్లోరీ అనే వ్యక్తులు తన భూమిని అక్రమంగా ఆక్రమించి అనంతరం శ్రీసిటీ సంస్థకు విక్రయించారు. ఈ భూమికి సంబంధించిన వ్యవసాయ కార్డు తదితర ఆధారాలు తన వద్ద ఉన్నాయి. ఆక్రమించి విక్రయించిన భూమిని తిరిగి తనకు అప్పగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరాడు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్లాట్లు వేశారు


మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన తూమాటి చెన్న కేశవులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.28లో ఉన్న ప్రభుత్వ వాగు భూమి సుమారు 2 ఎకరాలను మొగల సబీహా బేగం, కరీముల్లా అక్ర మంగా ఆక్రమించి పక్కన ఉన్న ప్రైవేట్ భూములతో కలిపి రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లు వేసి సిమెంట్ రోడ్లు, ప్రహరీ గోడలు నిర్మించి అమ్మకానికి పెట్టారు. గతంలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా కొంత మేర గోడలు తొలగించినప్పటికీ ఆయన బదిలీ తర్వాత మళ్లీ చొరబడి అక్రమ నిర్మాణాలు చేస్తు న్నారు. వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వం భూమిని కాపాడాలని కోరారు.



# భోగాపురం ఎయిర్‌పోర్టు చంద్రబాబు ఘనత

- వైసీపీ నాయకులు చర్చకు సిద్ధమా?
- జగన్ క్రెడిట్ అనడం హాస్యాస్పదం
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

మంగళగిరి (చైతన్యరథం): భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకు స్థాపన చేసింది తెలుగుదేశం ప్రభుత్వమైతే..ఎయిర్ పోర్టు క్రెడిట్ తమదని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. సోమవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. మంచి పనులు చేస్తే మెచ్చు కోవాలి కానీ.. అడ్డగోలు వాదనలు వద్దన్నారు. కొబ్బరికాయ కొట్టగానే క్రెడిట్ రాదని జగన్ గ్రహించాలి. గూడుపువలస, భోగాపురం, పులివెందుల, రాష్ట్రంలో ఎక్కడైనా భోగాపురంపై చర్చకు తాము సిద్ధం. వైసీపీ నాయకులు సిద్ధమా? సవాల్ విసు రుతున్నాం. జీఎంఆర్ సంస్థను విమర్శించిన వారే మీ హయాం లో జీఎంఆర్‌కు టెండరివ్వలేదా? ఎవరి సమయంలో విధ్వంసా లు జరిగాయో, ఎవరొచ్చి దాన్ని సరిచేశారో ప్రజలకు బాగా తెలుసు. కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారు. వార్డు మెంబర్ మొదలు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వరకు ఎన్డీయే గెలుపు ఖాయం. భోగాపురం ఎయిర్ పోర్టును శంఖుస్థాపన చేసిందే తెలుగుదేశం ప్రభుత్వమైతే తామని వైసీపీ నాయకులు బుకాయించడం ఎంతవరకు సమంజసం? భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ ఆలోచన చేసింది చంద్రబాబు ప్రభుత్వమే. నిర్మాణం పూర్తి చేసేది కూటమి ప్రభుత్వం. 2014-19లో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐదేళ్లు జగన్ ప్రభుత్వం దాన్ని మూలన పడేసింది. తరువాత కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక భోగాపురం పనులు పరుగులు పెట్టించింది. నేడు భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి విమానం ల్యాండ్ అయింది. ఐదారు నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తవుతుంది. దాదాపు జూన్ నెల నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. భోగాపురం ప్రాజెక్టును ప్రధాని మోదీ సహాయ సహకారాలతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే 95 శాతం పనులు పూర్తి చేసింది. మరికొద్ది రోజుల్లో ప్రజలకు అంకితం చేయడా నికి సిద్ధం అవుతున్న సమయంలో భోగాపురం ఎయిర్ పోర్టును మేమే సహాయ సహకారాలు అందించామని జగన్ ట్వీట్ చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఉత్తరాంధ్ర ప్రజానీకం విని నవ్వుకుంటున్నారు. ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ పోర్టా? అని అప్పుడు వ్యంగంగా మాట్లాడారు. విశాఖ ఎయిర్ పోర్టులో దోమలు, ఈగలు వస్తాయి గాని మనుషులొస్తారా? అని ఉత్తరాంధ్ర ప్రజానీకాన్ని జగన్ అవమానపరిచారని మం డిపడ్డారు. ఇప్పటికైనా జ్ఞానోదయం పొంది జగన్ వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.



# రెవెన్యూ వ్యవస్థను వెంటాడుతున్న జగన్ పాపాలు

**- ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ వస్తున్నాం: మంత్రి అనగాని సత్యప్రసాద్**

అనకాపల్లి (చైతన్యరథం): జగన్ ప్రభుత్వ పాపాల కారణంగానే ఇప్పటికీ భూముల వివరాల్లో తప్పులు చోటుచేసుకుంటున్నాయని రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో సోమవారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న మంత్రి అనగాని మాట్లాడుతూ ప్రజల ఆస్తులను దోచుకునేందుకు జగన్ రెడ్డి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను తెచ్చారన్నారు. ప్రజల భూములను కబళించేందుకే తప్పుల తడకగా రీ సర్వే నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. గ్రామ సభలు నిర్వహించి రీ సర్వేపై 2.5 లక్షలకు పైగా వచ్చిన అర్జీలను పరిష్కరించాం. ఇంకా ఏమైనా ఒకటి, రెండు తప్పులంటే వెంటనే పరిష్కరిస్తాం. రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించే అధికారాలను ఎమ్మార్వోలకు బదిలీ చేశాం. రైతులు తప్పులను చూపిస్తే సరిచేసి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తాం. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ మాత్రమే కాక సూపర్ 18 కార్యక్రమాలు చేశాం. జగన్ రెడ్డి రూ.10 లక్షల కోట్లు అప్పుల భారం మోపితే.. కేవలం ఉత్తరాంధ్రకే మేం రూ. 10 లక్షల పెట్టుబడులు తెచ్చాం. విశాఖ సిటీ ఐటి హబ్‌గా మారుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 26 లక్షల పెట్టుబడులతో 22 లక్షల మందికి ఉపాధి రానుందని మంత్రి అనగాని అన్నారు.

# బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తెస్తాం

- జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయింపు
- ఆదరణ-3 పథకం ద్వారా ఆధునిక పనిముట్లు, టెక్నాలజీ అందజేత
- స్వర్ణాంధ్ర -2047 లక్ష్య సాధనలో భాగస్వాములవ్వండి
- బెస్త కార్పొరేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సవిత



విజయవాడ (చైతన్యరథం): బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. విజయవాడ రూరల్ గొల్లపూడి బీసీ సంక్షమ భవన్‌లో సోమవారం ఏపీ బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్‌గా బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు, షేక్ కార్పొరేషన్ ముక్తార్, డైరెక్టర్లతో మంత్రి సవిత ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు జీవో నెం.217 రద్దు చేశామన్నారు. చేపల వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి 20 వేల పెంచామన్నారు. మత్స్యకారులకు డీజిల్‌ను రూ.6లకు అందజేస్తున్నామన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేస్తున్నామన్నారు. త్వరలో అమలుచేయబోయే ఆదరణ 3.0 పథకంలో మత్స్యకారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు.

బీసీల ఆత్మ గౌరవానికి ప్రాధాన్యమిస్తూ, త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్.. బీసీల కష్టాలను పాదయాత్రలో స్వయంగా తెలుసుకున్నారని కొనియాడారు. రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు, వేధింపులు జరిగాయని, బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.

అమరావతి రాజధాని పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామన్నారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో భృతిని రూ. 10,000 నుండి రూ. 20,000కు పెంచామని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు గుర్తుచేశారు.

బీసీ హాస్టళ్లు, గురుకులాల ఆధునికీకరణ జరుగుతోందని, మెగా డీఎస్సీ ద్వారా బీసీ వర్గాలకు చెందిన వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరిందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని దీనిలో భాగంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక వృద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

**చంద్రబాబు బ్రాండ్‌తోనే..**

దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రానికి ఎక్కువ పెట్టుబడులు రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని పేర్కొన్నారు. ప్రజలను రెచ్చగొట్టాలని చూసిన వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పారని మంత్రి అన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు. బీసీ సోదరులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన బెస్త సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ బొమ్మన్ శ్రీధర్ , డైరెక్టర్లను మంత్రి అభినందిస్తూ ఛైర్మన్, డైరెక్టర్లు ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తారని ఆశిస్తున్నామని మంత్రి ఎస్. సవిత ఆకాంక్షించారు.

**మరో పదేళ్లు సీఎంగా చంద్రబాబు: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**

బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు వేసిన పునాది వల్లే నేడు బీసీలకు పార్టీలో ప్రత్యేక స్థానం లభించిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా ముందుకు వెళు తున్నాయని, రాబోయే కాలంలో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనీసం మరో 10 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని పాలించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతుతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

డైరెక్టర్లుగా బెస్తా పవన్ కుమార్, బెస్తా శ్రీనివాసులు, బెస్తా మల్లికార్జున,బెస్తా మనోహర్, చంద్రశేఖర్, కరిమద్దెల భాస్కర్ రావు, కొడిపర్తి శ్రీధర్, మల్లె వెంకట సుబ్బయ్య, పి. అమరావతి, పి. తిరుమగళ్, పళని బొమ్మన, బెస్తా రామాంజనేయులు, సిహెచ్ సోమయ్య, టి. జి. రమేష్ బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు.

కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, ఆఫ్కాఫ్ మాజీ ఛైర్మన్ కొండూరు పాల్ శెట్టి, బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

అంతకుముందు మంత్రి సవితను మత్స్యకార సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు పేరేపి ఈశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, సీహెచ్.పాపారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'భోగాపురం' ఆలోచన సీఎం చంద్రబాబుదే

- పూర్తిచేసింది కూటమి ప్రభుత్వమే
- మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం
- భోగాపురం ఎయిర్ పోర్టుపై వివిధ సందర్భాల్లో జగన్ మాటలను ఉటంకించిన మంత్రి



నిడదవోలు (చైతన్యరథం): భోగాపురం విమానాశ్రయంపై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి దుర్గేష్ తీవ్రంగా ఖండించారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకు అని, కోర్టులకు వెళ్లి ఎయిర్ పోర్టును ఆపేద్దామని చేసిన బహిరంగ ప్రకటనలు, విశాఖ ఎయిర్ పోర్టులోనే మధ్యాహ్నం పూట ఈగలు తోలుకుంటున్నారు..ఇక కొత్త ఎయిర్ పోర్టు ఎందుకు.. అంటూ వివిధ సందర్భాల్లో భోగాపురం ఎయిర్ పోర్టుపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను, అడ్డుకున్న తీరును మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్ పోర్టును కట్టేందుకు స్థానికులు అంగీకరించడంలేదని ఈ క్రమంలో అడ్డుకుంటామని గతంలో జగన్ మోహన్ రెడ్డి బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎయిర్ పోర్టు కోసం రైతుల భూములు తీసుకోవడానికి వీల్లేదని, ఇక్కడ విమానాశ్రయం రావాల్సిన అవసరమే లేదని నాడు జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం సింగవరంలో సోమవారం జరిగిన గ్రామసభలో మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఇలాంటి జగన్ భోగాపురం తానే కట్టానని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శరవేగంగా పరుగులు పెట్టిస్తుండటం,రాష్ట్రాభివృద్ధిలో విశాఖను నెంబర్ 1గా తీర్చిదిద్దుతుండటం, సీఎంకు, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుండటం, అనతి కాలంలోనే ట్రయల్‌రన్ సక్సెస్ అవడం చూసి ఓర్చుకోలేక తప్పుడు ప్రచారానికి దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 2026 నాటికి పూర్తిస్థాయిలో భోగాపురం ఎయిర్ పోర్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రికార్డు టైమ్‌లో ఎయిర్ పోర్టులో ట్రయల్ రన్ పూర్తి చేసినందుకు సీఎం చంద్రబాబునాయుడుకు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సమర్థుడు ఎవరైనా ఉన్నారంటే అది సీఎం చంద్రబాబునాయుడు అని గుర్తుంచుకోవాలన్నారు. పేదవారికి రాజ్యాధికారం రావాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తపిస్తున్నారన్నారు. కేంద్రం నుండి ప్రధాని మోదీ సహకారం మరవలేనిదన్నారు. ఈ త్రయం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి పరుగులు పెట్టిందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందన్నారు.

2019-24 వరకు పాలించిన గత ప్రభుత్వం కొత్త రోడ్లు వేయకపోగా ఏనాడూ పాత రహదారులపై తట్టెడు మట్టి కూడా వేయలేదని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. కనీసం రోడ్లను మరమ్మతులు కూడా చేసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ, ఆర్ అండ్ బీ రోడ్లను వేస్తున్నామన్నారు. వైసీపీ నేతలే కూటమి ప్రభుత్వంలో వేస్తున్న రోడ్లను ప్రశంసిస్తున్నారని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం, కేంద్రం, స్థానికంగా ఉన్న కూటమి నాయకులు అందరం కలిసి సమష్టిగా రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని, జిల్లాను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. త్వరలోనే కొత్తగా 60 ఏళ్లు నిండిన వారికి, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. స్పౌజ్ పెన్షన్లను అందిస్తామన్నారు.

# మరో మూడు ప్రాంతాల్లో బీసీ స్టడీ సర్కిళ్లు

## *అమరావతిలో 5 ఎకరాల్లో నిర్మాణం: బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత*



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో మరో మూడు చోట్ల బీసీ ఐఏఎస్ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయనున్నామని, వాటి ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందజేయనున్నామని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అమ రావతిలో ఐదెకరాల్లో రాష్ట్రస్థాయి బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్న ట్లు వెల్లడించారు. గొల్లపూడి బీసీ భవన్‌లో బీసీ కార్పొరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ సెంటర్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత కోచింగ్ పొందు తున్న అభ్యర్థులతో ముచ్చటించారు. విద్యా బోధన, వసతి సౌకర్యా ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడు తూ బీసీ బిడ్డలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమ న్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాల్లోని కీలక స్థానాల్లో బీసీలు ఉండాల న్నది ఆయన ఆకాంక్ష అని అన్నారు. ఈ ఏడాది కూడా ఉచిత సివిల్స్ కోచింగ్ ప్రారంభించామని, 100 మంది అభ్యర్థులకు నాణ్యమైన ఆహా రం, వసతులతో కూడిన విద్య అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అంది స్తున్న ఈ సౌకర్యాన్ని విని యోగించుకుని, బీసీ అభ్యర్థులు సివిల్స్ పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా మరో మూడు చోట్ల బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసి సివిల్ సర్వీసెస్‌లో ఉచిత కోచింగ్ అందివ్వనున్నట్లు తెలిపారు. అమరావతిలో ఐదు ఎకరాల్లో రాష్ట్ర స్థాయి బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ అధికారులు భీమశంకర్, తనూజరాణి పాల్గొన్నారు.

### అవకాశం సద్వినియోగం చేసుకుంటా

ఢిల్లీకి వెళ్లి రూ.5 లక్షలు వెచ్చించి సివిల్స్ కోచింగ్ తీసుకున్న ఇటువంటి సౌకర్యాలు, వసతి దొరకవు. ఆయా సబ్జెక్టుల్లో నిష్ణా తులతో బోధన, ప్రోటీన్‌తో కూడిన ఆహారం అందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను.

**- లావణ్య, విజయనగరం**

### గ్రామీణులకు ఎంతో మేలు

సివిల్స్ కోచింగ్ ఎంతో ఆర్థిక భారమైనది. గ్రామీణ ప్రాంతా లకు యువతకు సాధ్యం కానిది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ పేద, మధ్య తరగతి బీసీ అభ్యర్థులకు ఎంతో మేలు కలుగుజేస్తోంది. ఐఏఎస్ కావాలన్న కల ఉచిత కోచింగ్‌తో నెరవేర్చుకుంటాం. ఎంత ఖర్చుచేసినా ప్రభుత్వం అందిస్తున్న సేవల కంటే మిన్నగా ఉండవు. కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు.

**- వెంకటేశ్, కర్నూలు**

# ఆరోగ్యాంధ్ర కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అత్యాధునిక సౌకర్యాలతో 108, 104 వాహనాలు
- వైసీపీ పాలనలో వాటి పనితీరును కాగ్ తప్పుపట్టింది
- ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్‌పర్సన్ పీతల సుజాత

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయా లన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత తెలిపారు. సోమ వారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా వైద్యసేవలందిస్తోంది. 108 వాహనాలు నిమిషాల వ్యవధిలోనే సేవలందిస్తున్నాయి. వైసీపీ హయాంలో 108 వాహ నాల పనితీరును కాగ్ కూడా తప్పుపట్టిన విషయం అందరికీ తెలి సిందే. కూటమి ప్రభుత్వం కొత్త టెక్నాలజీ, శ్రద్ధతో వైద్యసే వలందిస్తోంది. వైసీపీ ముఠా ఘోరంగా దిగజారిపోతోంది. ఇకనై నా దుష్ప్రచారాలు మానకపోతే వైసీపీని రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయం. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో అత్యాధునిక సౌకర్యాలతో 108, 104 వాహనాలను నడుపుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్తమ వైద్యసేవలు అందిస్తోంది. ప్రజలకు మేలు చేయాలనే సత్సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకెళు తోంది. 104 ద్వారా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి దాదాపు 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం కూటమి ప్రభుత్వం ఘనత. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 300కు పైగా కొత్త అంబులెన్స్‌లను వినియోగంలోకి తేవడం జరిగింది. వైసీపీ హయాంలో 108 వాహనాలను నిరుపయోగ పరిచారు. ఈ వాహనాలపై నిర్లక్ష్యం వహించడంతో అవి తుప్పు పట్టిపోయాయి. అనేక జిల్లాల్లో ఈ సంఘటనలు స్పష్టంగా గమనించొచ్చు. వైసీపీ ప్రభుత్వం తప్పులు చేసి మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని తప్పు పడుతోంది. అంతేకాక తప్పుడు ప్రచారాలు చేస్తోంది. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ నాయకులు ఘోరంగా దిగజారారు. వైసీపీ సోషల్ మీడియా ద్వారా కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పాల్పడుతోంది. సోషల్ మీడియాను దుర్వినియోగపరుస్తోంది. కూటమి ప్రభుత్వమొచ్చాక 300 కొత్త అంబులెన్సులను తెచ్చాం. వైసీపీ ప్రభుత్వంలోకన్నా కూటమి ప్రభుత్వంలో 50 శాతానికి పైగా కొత్త అంబులెన్సులు తెచ్చాం. వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. చంద్రబాబు సారథ్యంలో ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందిస్తుంటే వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తుంటుంది. 108 వాహనాల ద్వారా వందలాది మంది ప్రాణాలు రక్షంచగలిగాం. రాత్రి, పగలు అనే తేడా లేకుండా 108, 104 వాహనాలు ప్రజలకు సేవలం దిస్తున్నాయి. అవసరమైన చోటికి నిమిషాల వ్యవధిలోనే వాహ నాలను పంపి ప్రాణాలు కాపాడుతున్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఎక్కడైనా సరే నిమిషాల వ్యవధిలోనే ప్రజలకు సేవలు అందుతున్నాయి. గతానికి భిన్నంగా నేడు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందు తున్నాయి. చాలా అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజల ప్రాణాలు కాపాడటం జరుగుతోంది. ప్రజల ప్రాణాలు తమ ప్రాణాలుగా



కూటమి ప్రభుత్వం చూసుకుంటోంది. కొత్త కొత్త వెంటిలేటర్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. సీపీఆర్ చేయటా నికి అత్యాధునికమైన మిషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్ష యంత్రాలు వచ్చాయి. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్‌లను అందుబాటులో ఉంచాం. కూటమి ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాలకు బయోమైనింగ్ విస్తరణ

● స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామ పంచాయతీ సభలో చైర్మన్ పట్టాభిరామ్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): పేరుకుపోయిన చెత్త తొలగింపునకు గ్రామీణ ప్రాంతాలకు కూడా బయోమైనింగ్ విస్తరణ జరుగుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ చెప్పారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో సోమవారం జరిగిన స్వచ్ఛ సంక్రాంతి ఉ స్వచ్ఛ గ్రామ పంచాయతీ సభలో ఆయన ప్రసంగించారు. ఆధునిక యంత్రాల ద్వారా గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి, మార్పు తీసుకురావాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సంకల్పమని చెప్పారు. దానికి అనుగుణంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ పని చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తని ఆధునిక యంత్రాల(లిట్టర్ పిక్కర్స్) సహాయంతో తొలగించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అటువంటి యంత్రాలను కనీసం మండలానికి ఒకటి అందించాలన్న ఉద్దేశం ఉందన్నారు. తొలుత ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి ఒక యంత్రం అందించే ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తర్వాత 175 నియోజకవర్గాలకు అందజేయాలన్న ఆలోచన ఉన్నట్లు తెలిపారు. మునిసిపాలిటీలలో ఏర్పాటు చేసే చెత్త ప్రాసెసింగ్ సెంటర్ల పరిధిలోకి గ్రామాలను కూడా చేర్చి, గ్రామాలలోని చెత్తని ఏరోజుకారోజు తొలగించే ఏర్పాటు చేస్తామన్నారు.

**గ్రామీణ శానిటేషన్ వర్కర్స్‌కి కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం**

గ్రామీణ శానిటేషన్ వర్కర్స్‌కి కూడా అర్బన్ ప్రాంతాలలోని వర్కర్స్ మాదిరిగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు పట్టాభిరామ్ చెప్పారు. వారికి కూడా గ్లౌజులు మాస్కులు, షూస్ అందజేయనున్నట్లు తెలిపారు. శానిటేషన్ వర్కర్స్‌కి అవసరమైన కిట్స్ కొరత ఉంటే, ఆ విషయం తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని సమకూరుస్తామని చెప్పారు. వారికి కావలసిన కిట్స్ అందజేస్తే, వారు ఆరోగ్యకరంగా ఉండటానికి, ఉత్సాహంగా పని చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్న ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఏటుకూరు హైవేలోని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. తెలుగు ప్రపంచం సభలకు గుంటూరు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇతర ప్రముఖులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మోహనకృష్ణ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల్ని ఒక వేదికపైకి తీసుకువచ్చి, తెలుగు భాష, సంస్కృతి, సాహిత్యం, వారసత్వ పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించడమే ఈ మహాసభల ప్రధాన లక్ష్యమన్నారు. దేశవిదేశాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు భాషాభిమానులు, సాహితీవేత్తలు, మేధావులు, యువత ఈ కార్యక్రమానికి హాజరై, మహాసభలను విజయవంతం చేశారని పేర్కొన్నారు. తెలుగు భాష ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన భాషలలో ఒకటని, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే తెలుగు భాషను మరింత విస్తరించి, రాబోయే తరాలకు బలంగా అందించవచ్చని అన్నారు.

## సీఎం చంద్రబాబు విద్యుత్ సంస్కరణలతో ప్రజలకు ఊరట : గద్దె అనురాధ



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా ముందుకు సాగుతున్నాయని గద్దె అనురాధ వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో పేర్కొనకపోయినా, ప్రజలపై భారం తగ్గించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు విద్యుత్ ఛార్జీలను తగ్గించి గొప్ప నిర్ణయం తీసుకున్నారని ఆమె కొనియాడారు. 2019లో వైఎస్ జగన్ అధికారం చేపట్టే నాటికి ఆంధ్రప్రదేశ్‌ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపిన ఘనత చంద్రబాబుదేనని గుర్తుచేశారు. అయితే, వైఎస్ జగన్ తన అవివేకపూరిత నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని పూర్తిగా అప్పులపాలు చేశారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని హామీలు ఇచ్చిన జగన్, ఐదేళ్ల పాలనలో ఐదు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై సుమారు రూ.32 వేల కోట్ల భారం మోపారని గద్దె అనురాధ ఆరోపించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమగ్ర సంస్కరణలు చేపడుతోందని తెలిపారు. గత ప్రభుత్వం మిగిల్చిన వేల కోట్ల రూపాయల ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపకుండా, కూటమి ప్రభుత్వం పూర్తిగా భరించిందని స్పష్టం చేశారు. తొలిసారిగా ట్రూ డౌన్ ఛార్జీలు నమోదు కావడం సీఎం చంద్రబాబు తీసుకుంటున్న విద్యుత్ సంస్కరణల ఫలితమని పేర్కొన్నారు. ట్రూ డౌన్ అమలుతో యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించగలిగామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా విద్యుత్ చార్జీలు తగ్గించే అవకాశం ఉందని గద్దె అనురాధ తెలిపారు.

# కొవ్వూరులో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ



కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో 416 మంది సంభ్యులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ జరుగుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే, అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని కూటమి ప్రభుత్వం ఈరోజు నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, బేతిన నారాయణ, జొన్న బాలకృష్ణ, బొల్లా రాగరాజు, కొప్పాక విజయ్ కుమార్, కోమటి కృష్ణంరాజు, పెరుగు శివ, పూటి జగదీష్, చౌటుపల్లి శివ, సుంకర సత్తిబాబు, వీరమల్ల నారాయుడు, గోసాల నాగర్జున, సెక్రటరీ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవడం దిగజారుడుతనమే

● జగన్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ ఫైర్



విశాఖపట్నం (చైతన్యరథం): టీడీపీ తెచ్చిన భోగాపురం ఎయిర్ పోర్టు.. గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నించడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎం.వి.పి. కాలనీ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 2015 ఫిబ్రవరి 12న విజయనగరం పర్యటనలో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్ పోర్టును ప్రకటించారు.. ఏప్రిల్ 9 నుంచి భూసేకరణ ప్రారంభించామని వెల్లడించారు. ఎయిర్ పోర్టు అథారిటీ అనుమతి, ఆర్బీఏ, ఫీజిబిలిటీ రిపోర్టు అదే ఏడాది వచ్చాయన్నారు. ప్రారంభంలో 5 వేల ఎకరాల్లో ఎయిర్ పోర్టు కడదామని భావించినప్పటికీ.. 2,500 ఎకరాలకు పరిమితం చేశామని చెప్పారు. అప్పుడు విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా భూసేకరణను తానే పర్యవేక్షించానన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు మధ్యాహ్నం వేళల్లో ఈగలు తోలుతుంటే, భోగాపురం ఎయిర్ పోర్టు ఎందుకని ప్రశ్నించిన జగన్, అధికారంలోకి వస్తే భూములు వెనక్కి ఇస్తామని రైతులను తప్పుదోవ పట్టించారని తెలియజేశారు. భోగాపురం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి, కాకర్లపూడి శ్రీనివాసరాజు, దాట్ల శ్రీదేవి తదితరులు వేసిన కేసుల కారణంగానే ఎయిర్ పోర్టు పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుందన్నారు. చంద్రబాబు బినామీ జీఎంఆర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేసి ఏ విధంగా భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ తీసుకుంటారని గంటా నిలదీశారు. అదానీ డేటా సెంటర్‌కు 2019 ఫిబ్రవరిలో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని అప్పటి ఫోటోలను చూపించారు. వైసీపీ హయంలో ఒక్క ప్రజోపయోగ ప్రాజెక్టు చేపట్టని జగన్మోహన్ రెడ్డి.. టీడీపీ తీసుకువచ్చిన ప్రాజెక్టులను తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నించి అభాసుపాలవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రచారం పిచ్చి పీక్స్ లోకి వెళ్లి పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్మోహన్‌రెడ్డి తన ఫోటోలు వేసుకున్నారని విమర్శిస్తూ.. రాజముద్రతో కూటమి ప్రభుత్వం జారీ చేసిన పాస్ పుస్తకాలతో పోల్చి చూపించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, గంటా నూకరాజు, లొడగల అప్పారావు, మొల్లి లక్ష్మణరావు, శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయంపై జగన్‌రెడ్డి మొసలి కన్నీరు

● మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): భోగాపురం విమానాశ్రయంపై వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కార్చడం చూస్తుంటే ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన జగన్‌రెడ్డిలో అబద్ధ ప్రచారాలు, ఇతరులను చేసిన పనులు తన వల్ల అయిందని చెప్పుకోవడానికి సిగ్గు పడకుండా మాట్లాడడం జగన్‌రెడ్డికే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టారని ఆనాడు కేంద్రంలో అశోక్ గజపతిరాజు విమానయాన మినిస్టర్‌గా ఉన్నప్పుడు అతను ప్రైవేట్ పిఎగా ఉన్న జాస్తి కృష్ణ కిషోర్ భోగాపురం విమానాశ్రయానికి కావలసిన అన్ని అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ అనుమతులు తీసుకున్న తర్వాత భూ సమీకరణ చేయడానికి పూనుకున్న సందర్భంలో ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్ రెడ్డి భోగాపురం రైతులతో సభలో సమావేశాలు పెట్టి సభలో రైతులతో మాట్లాడుతూ, విశాఖపట్నం ఎయిర్పోర్ట్ 960 ఎకరాల్లో ఉందని చెన్నై విమానాశ్రయం 1280 ఎకరాల్లో ఉందని కొచ్చిన్ విమానాశ్రయం 840 ఎకరాల్లో ఉందని గుజరాత్ అహ్మదాబాద్ విమానాశ్రయం 960 ఎకరాల్లో ఉందని, రైతులను రెచ్చగొట్టి చంద్రబాబు నాయుడు ఇప్పుడు 5,500 ఎకరాల్లో ఇంత పెద్ద విమానాశ్రయము అవసరమా అని కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను తప్పుదోవ పట్టించారని, విమానాశ్రయం నిర్మాణం ఆపి తీరుతాం అవసరమైతే కోర్టుకు వెళ్లి కేసులు వేస్తామని చెప్పి, నాడు మాట్లాడిన వ్యక్తి నేడు నా వల్లే విమానాశ్రయము రావడం అభివృద్ధికి నిదర్శనమని నేడు తనకున్న సాక్షి పత్రికల్లో సాక్షి మీడియాలో సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్స్‌లో హల్‌చల్ చేస్తున్నారని, అబద్ధాలు చెప్పినందుకు, అభివృద్ధిని కుంటిపరిచినందుకు, నిరుద్యోగ సమస్య పెంచినందుకు, ప్రజలు 2024లో జగన్ రెడ్డి పాలనపై 11 సీట్లకి పరిమితం చేసి తీర్పు ఇచ్చినప్పటికీ ఇతనులో కనీసం పరివర్తన రాలేదని, రేపు పోలవరం ప్రాజెక్టు పూర్తయిన, రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు వచ్చిన విశాఖ ఐటీ హబ్‌గా డేటా సెంటర్లో వచ్చిన నా వల్లే వచ్చాయని చెప్పుకోవడానికి సిగ్గుపడని జగన్ రెడ్డిని నాగ జగదీశ్ ఎద్దేవా చేశారు.

# పశుపోషణతో అదనపు ఆదాయం

**●కొవ్వూరు టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వెల్లడి**



కొవ్వూరు (చైతన్యరథం): మండలం పసివేదల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన మరియు పెంపకంపై అవగాహన కార్యక్రమానికి కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంలో లేగదూడల్ని, వాటికి అందిస్తున్న మందుల్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు అళ్ళ హరిబాబు, ఏఎంసీ ఛైర్మన్ నాదేళ్ళ శ్రీరామ్, మండల టీడీపీ అధ్యక్షులు బేతిన నారాయణ, గారపాటి రామచంద్ర, గారపాటి శ్రీను, తుంపల్లి సింహాచలం, తుంపల్లి ఆదినారాయణ, బాలకృష్ణ, కొప్పాక జవహర్, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... వ్యవసాయానికి పశు పోషణ తోడైతే రైతులకు అదనపు ఆదాయమని, రైతులు వ్యవసాయంతో పాటు, అదనపు ఆదాయం కోసం పశు పెంపకంపై కూడా దృష్టి పెట్టాలని, పశు పోషణను ప్రోత్సహిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# విద్యాభివృద్ధికి నారా లోకేష్ నిరంతర కృషి



అనకాపల్లి (చైతన్యరథం): విద్యా వ్యవస్థలో పలు కీలక మార్పులు తీసుకువచ్చిన నాయకుడు నారా లోకేష్ అని నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. సోమవారం అల్లవరం మండలంలో ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. దేవగుప్తం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును మరియు సమావేశ ఆడిటోరియంను ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని, విద్యా వ్యవస్థలో పలు కీలక మార్పులు తీసుకువచ్చి విద్యాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరుకు సంక్రాంతిని ముందే తెస్తున్నాం

**●సరస్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరులోని స్థానిక నల్లపాడు రోడ్డులోని రెడ్డి కాలేజీ ఎదురుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేస్తున్న సరస్ ఆజీవిక మేళ – 2026 ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జాతీయస్థాయిలో ఢిల్లీలో మాత్రమే అన్ని రాష్ట్రాల నుంచి మహిళ స్వయం సహాయక సంఘాలను తీసుకువచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. కానీ మొట్టమొదటిసారి గుంటూరులో ఈ సరస్ మేళను జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న డ్వాక్రా మహిళలకు ఇది ఒక మంచి సదవకాశం. ఈ మేళాలో ఏమేమి ఉంటాయనేది తెలిస్తే ఇక్కడి ఎస్సీహెచ్‌జీ మహిళలకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ మేళా ద్వారా ఇంకా ఏమేమి ప్రొడక్ట్స్ తయారు చేయవచ్చు? వాటిని ఎలా మార్కెట్ చేయవచ్చు? అనే అంశాలపై అవగాహన వస్తుంది. సంస్కృతి యొక్క కార్యక్రమాలు ఫుడ్ ఫెస్టివల్స్ వంటివి కూడా ఈ ప్రాంతానికి పరిచయం అవుతాయి. భారతదేశంలో ఉండే విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు ఈ ప్రాంతానికి పరిచయమవుతాయి. ఈ డ్వాక్రా గ్రూపులను మొట్టమొదటిసారిగా పరిచయం చేసింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఇలాంటి డ్వాక్రా సంఘాలకు మరింత ప్రోత్సాహంగా అవకాశాలు కల్పించేందుకు ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల 8వ తేది నుంచి 18వ తేది వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రహదారి పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



చీపురుపల్లి (చైతన్యరథం):నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నాబార్డ్ నిధులు రూ.2 కోట్ల వ్యయంతో చీపురుపల్లి – లావేరు మీదుగా రావివలస, అర్థివలస మీదుగా యలకలపేట వరకు, రూ.65 లక్షలతో నాగంపేట గురాణపేట, రూ.70 లక్షలతో పీఎస్ లక్ష్మపురం మీదుగా ఇటకర్లపల్లి తారు రోడ్డుకు అనుసంధానం చేసేలా రహదారి పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయించామన్నారు. నాణ్యతతో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ పనస మణికంఠ, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కందుల



నిడదవోలు (చైతన్యరథం): రైతుల సంక్షమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ మార్కెట్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి, రైతాంగం సమస్యల పరిష్కారానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ కృషి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 5వ సాధారణ వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం జరగగా ఇటీవల ఏర్పాటైన నూతన పాలక వర్గంతో తొలి భేటీ ఇదే. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఏఎంసీ ఛైర్మన్ గాలింకి జిన్నా బాబు, వైస్ ఛైర్మన్ పువ్వల రతీదేవి, సభ్యులు కోరశిఖ వెంకటేశ్వరరావు, మారిశెట్టి మీనాక్ష, నల్లూరి అరుణ, పోతబత్తుల శ్రీనివాసరావు, వాకా సత్యనారాయణ, కదలి హేమలత, దిద్దే అరుణకుమారి, దాసం సూర్య సుబ్రహ్మణ్యం, సంగీత పార్వతీదేవి, కాసకాని సతీష్, దేవళ్ళ సత్య శైలజ, కారుమూరి శేషబాబు, హనుమంతు వెంకన్న తదితరులు హాజరైన ఈ సమావేశంలో మంత్రి దుర్గేష్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రైతులకు అందాల్సిన సౌకర్యాలు, మార్కెట్ నిర్వహణలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై సభ్యులతో సుదీర్ఘంగా చర్చించి విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు. గత సమావేశం తీర్మానాలను వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీలు రైతుల ప్రయోజనాలే కేంద్రంగా పనిచేయాలని, నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఎక్స్ అఫీషియో ఛైర్మన్ గా ప్రభుత్వానికి, కమిటీకి మధ్య వారధిగా తాను నిలబడతానని భరోసానిచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో లక్ష్యానికి మించి ధాన్యం సేకరించి రైతాంగానికి మేలు చేశామన్నారు.కేవలం 48 గంటల్లోనే రైతుల నుండి సేకరించిన ధాన్యానికి ఖాతాలో నగదు జమ చేశామని గుర్తుచేశారు. గత ప్రభుత్వం బకాయిపెట్టిన రూ.1684 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రైతాంగానికి చేస్తున్న మేలును, పథకాలను వివరించారు.

# రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది

**●రాజవరం - పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులను అభివృద్ధి చేయడం జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం రూ.3.90కోట్ల రాష్ట్ర హైవే ప్లాన్ నిధులతో నిర్మించనున్న రాజవరం – పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సంక్షమ పథకాలతో పాటు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బొబ్బర్లంక, వద్దిపర్రు రహదారి గుంతలతో అధ్వాన్నంగా ఉందని మరమ్మతుల నిమిత్తం రూ. 70లక్షలు మంజూరు అయ్యాయని, జీవో రావాల్సి ఉందన్నారు. అయినా కాంట్రాక్టరును తాను స్వయంగా సంక్రాంతి పండుగ లోపు మరమ్మతులు చేయమని కోరారని, వారు పనులు మొదలుపెట్టారని అన్నారు. ఈ రహదారిని వెడల్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి వెడల్పు చేయడానికి రూ.35 కోట్ల సెంట్రల్ రోడ్ ఫండ్ నిధుల కోసం కూడా ప్రయత్నిస్తున్నట్లు, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. ఆత్రేయపురం ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఈనెల 11,12,13 తేదీల్లో నిర్వహించనున్న ఆత్రేయపురం ఉత్సవాలు, డ్రాగన్ పడవ పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి రూ.6 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం (చైతన్యరథం): జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలు, ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయనిధికి సంబంధించిన రూ.6,00,122ల విలువైన తొమ్మిది చెక్కులను సోమవారం లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. దరఖాస్తు చేసిన వెంటనే మానవతా దృక్పథంతో పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**◆వితంరాజుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరణ** ప్రజల



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీ రామారావు పేదల పెన్నిధిగా ప్రజల మనసుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని మహనీయులు ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ మండలం వితంరాజు పల్లి గ్రామ కమిటీ వీరపనేని నగర్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ టీడీపీ కమిటీ నాయకులు పల్లె పున్నయ్య, సభ్యులు కలిసి గ్రామంలోని వీరపనేని నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. విగ్రహవిష్కరణకు మాజీ ఎమ్మెల్యే వీరపునేని యలమందరావు హాజరవటం సంతోషకరమన్నారు. రెండుసార్లు వినుకుండా ఎమ్మెల్యేగా పనిచేసిన డాక్టర్ యలమందరావు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి మరువలేనిది అన్నారు. తెలుగు ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని, పేదల కోసం ఎన్నో సంక్షమ పథకాలు అమలు చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌కి దక్కుతుందన్నారు. అన్ని వర్గాల వారికి రాజకీయాల్లో అవకాశాలు కల్పించి, దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షమ పథకాలు మొట్టమొదట పునాది వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పేదల పెన్నిధిగా, అందరికీ అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకు వచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అలాంటి మహనీయుల్ని స్మరించుకుంటూ వితంరాజుపల్లి గ్రామ కమిటీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి పెన్షన్లు మొదలుపెట్టింది స్వర్గీయ ఎన్టీఆర్ అని, పక్కా గృహాలు కల్పించడంతోపాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజకీయాల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్కి దక్కుతుందన్నారు. తాత ఆశయ సాధనకు మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ప్రజల సంక్షమానికై సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షమం రెండు కల్లుగా నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. అటువంటి మహానీయుడు ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరపనేని యలమందరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీలు గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు



గురజాల (చైతన్యరథం): ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా రూ.4,497 కోట్లు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించడం శు భసూచికమని, రాష్ట్రంలో ప్రజలకు విద్యుత్ చార్జీల భారం తగ్గించి కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ట్రూ ఆఫ్ పేరుతో 11 సార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి వినియోగదారులపై విపరీతమైన ఆర్థిక భారం మోపింది. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విద్యుత్తు కొనుగోళ్లలో రూ.1,000 కోట్లు ఆదా చేసింది. దీంతో ట్రూ డౌన్ చేసి ఆదా ఆయన డబ్బును ప్రజల కరెంటు బిల్లులో తగ్గించేందుకు సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. 2024 ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచమని చంద్రబాబు నాయుడు ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయి కరెంటు మారండి కూడా ప్రజలపై వేయలేదు. పైగా 2025 నవంబర్ నుంచి ట్రూ డౌన్‌లో భాగంగా వినియోగదారుడు ఉపయోగించే ఒక్కో యూనిట్‌పై 13 పైసలు తగ్గింపు ఇస్తూ గత ఏడాది సెప్టెంబర్‌లో రూ.923 కోట్లు ట్రూ డౌన్‌తో రికార్డ్ సాధించారు. రెండు రోజుల క్రితం 4,498 భారాన్ని ప్రజలపై మోపకుండా ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకున్నారు. ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే చెల్లించే నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రూ ఆఫ్ ఛార్జీల భారాన్ని తగ్గించడం చేతగాని వైసీపీ విమర్శల పట్ల ప్రజలు చీ కొడుతున్నారు. 11 సార్లు విద్యుత్ ఛార్జీలు ఇచ్చిన వైసీపీ విద్యుత్ అంశాల పట్ల మాట్లాడే అర్హత లేదు. ట్రూ ఆఫ్ ఛార్జీల భారాన్ని తగ్గిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఊరట కలిగించింది. దీనిపై రాజకీయ విమర్శలు చేయటం తగదు.

## కార్యకర్తలే టీడీపీ ఆస్తి : టీడీపీ ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): ఎండనక, వాననక పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి కార్యకర్త కృషి వెలకట్టలేనిదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. కార్యకర్తల త్యాగానికి, కష్టానికి, అంకితభావాన్ని గౌరవిస్తూ సోమవారం సాయంత్రం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలను ఎమ్మెల్యే నసీర్ స్వయంగా సత్కరించి ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రజల కష్టాలను తెలుసుకొని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలిచిన మన కార్యకర్తలే పార్టీకి అసలైన బలమన్నారు. ఈ స్ఫూర్తితోనే మున్ముందు కూడా సుపరిపాలన దిశగా కలిసి అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాసేవే పరమావధిగా, పార్టీ ఆశయాలను ఇంటింటికి తీసుకెళ్లే క్రమంలో అహర్నిశలు కృషి చేస్తోన్న కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని తెలిపారు. పార్టీ విజయాలు కార్యకర్తల నిబద్ధత, త్యాగాల ఫలితమేనని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ, సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న కార్యకర్తలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యేక గుర్తింపు కల్పించామన్నారు. ‹కార్యకర్తలే పార్టీకి ప్రాణం, వారే అసలైన నాయకులు› అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల సేవలు అనిర్వచనీయమని తెలిపారు. రానున్న రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్యకర్తలే ముందుండాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం పార్టీ చేపట్టే ఉద్యమాల్లో కార్యకర్తల భాగస్వామ్యం కావాలన్నారు.

## జగన్ అవినీతితో పతనమైన విద్యుత్ రంగానికి చంద్రబాబు ఊపిరిపోశారు

**◆జగన్ కమీషన్ల కక్కుర్తితో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29లక్షల కోట్ల అప్పులభారం పడింది**



చిలకలూరిపేట (చైతన్యరథం): “జగన్ అవినీతితో చీకట్ల పాలైన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని చంద్రబాబు కేవలం 18 నెలల్లోనే గాడిన పెట్టారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి గాలికోసి పతనావస్థకు చేరిన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు చంద్రబాబు అందించిన చికిత్సే ఊపిరిపోసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిననాడు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పూర్తిగా తగ్గిస్తానని వాగ్దానం చేసిన జగన్.. ఐదేళ్లలో ఏకంగా 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేలకోట్ల భారం మోపాడు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థల పనితీరును నీరుగార్చాడు, కమీషన్ల కక్కుర్తితో విద్యుత్ కొనుగోళ్లు, నిర్వహణలో అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించాడు. జెన్ కో వంటి ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరం చేసే ప్రయత్న చేశాడు. మూర్ఖపు నిర్ణయాలతో, సొంత ఆదాయమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షలకోట్ల అప్పులభారం వేశాడు. కరోనా కాలంలోనూ పేద, మధ్యతరగతి వర్గాలపై విద్యుత్ ఛార్జీల భారం మోపాడు. వాడకం తగ్గినా ఫిక్స్‌డ్ ఛార్జీలు, స్లాబ్‌ల మార్పు పేరుతో దోచుకున్నాడు.

**రూ.4,498 కోట్ల ఛార్జీల భారాన్ని తగ్గించాలన్న చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం**

కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడుతూనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. విద్యుత్ ఛార్జీలు పైసా కూడా పెంచబోమన్న మాటకు కట్టుబడటంతో పాటు.. నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తున్నారు. ప్రజలికిచ్చిన మాటకు కట్టుబడిన చంద్రబాబు.. వైసీపీ ప్రభుత్వం వారిపై మోపిన రూ.4,498కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

**ఆక్వా రైతులకు రాయితీలు.. సోలార్ విద్యుత్ ప్రోత్సాహకాల్లో భాగంగా ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు సబ్సిడీలు**

1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటినుంచి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు తప్ప.. ట్రూ డౌన్ లు లేవు. కానీ నేడు చంద్రబాబు తొలిసారి ప్రజలకు ట్రూ డౌన్ ను పరిచయం చేశారు. నవంబర్ నుంచి వినియోగించే విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ ట్రూ డౌన్‌ను రాష్ట్రప్రజలకు సంక్రాంతి కానుకగా అమల్లోకి తీసుకొచ్చారు. అదే విధంగా పారిశ్రామిక, వ్యవసాయరంగానికి విద్యుత్ రాయితీలు అందించారు. జగన్ ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.3.50పైసలకు అందిస్తే, కూటమిప్రభుత్వం దానిలో రూ.1.50పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. యూనిట్ రూ.2లకే ఆక్వారైతులకు అందిస్తోంది. జగన్ కమీషన్ల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా యూనిట్ విద్యుత్ ను రూ.5.19 పైసలకు కొనుగోలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడ్డాక యూనిట్ రూ.4.70పై.ల కొనుగోలుకు చేస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా అధికంగా రెన్యుబుల్‌ఎనర్జీ ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తూనే, సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తిని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సోలార్ పవర్‌ను ప్రోత్సహించే క్రమంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్‌లు అందిస్తోంది. బీసీలకు కేంద్రమిచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు చెల్లిస్తోంది.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఏటుకూరు బైపాస్ రోడ్డులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక ప్రాంగణంలో జరుగుతున్న తెలుగు మహాసభలకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీతో మహాసభల ప్రాంగణానికి తరలివెళ్లారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఆమె భర్త గళ్ళా రామచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. తదనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలుగు మహాసభలకు హాజరై, తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి, ముఖ్యమంత్రి సభలో పాల్గొన్నారు.

**తెలుగుదేశం పార్టీని కేవలం ఒక రాజకీయ పార్టీగా కాకుండా ఒక సాంఘిక విప్లవం తేవడానికి ఉద్దేశించిన ఉద్యమంగా మార్చిన వ్యక్తి ఎన్టీఆర్**

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# 2027లో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు ఖాయం

## పురపాలక మంత్రి నారాయణ, జనగణన వల్లే ఆలస్యమని వెల్లడి



కందుకూరు, (చైతన్యరథం): కందుకూరు మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చేఏడాది తప్పక జరుగుతాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. కందుకూరులో సోమవారం ఆకస్మిక పర్యటనకు వచ్చిన ఆయన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి ఎమ్మెజీ లేఅవుట్, స్విమ్మింగ్ ఫూల్, టిడ్కో కాలనీని పరిశీలించారు. అక్కడ నివాసం ఉండే వారితో మాట్లాడారు. ఇళ్ల లోపలికి వెళ్లి చూశారు. అంతకుముందు పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద జరుగుతున్న డివైడర్ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ 26 వరకు దేశవ్యాప్తంగా జనగణన జరుగుతుందన్నారు. అందువల్ల పునర్విభజనకు అవకాశం ఉండదన్నారు. ఆ కారణంగా ఏడాది కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించడం కుదరదన్నారు. వచ్చే ఏడాది తప్పకుండా ఎన్నికలు జరుపుతామని స్పష్టం చేశారు. కందుకూరు ఈసారి తనకు కొత్తగా కనిపిస్తోందన్నారు. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులు బాగున్నాయన్నారు. వీధులు ముచ్చటగా ఉన్నాయి. నిరంతరం ప్రజల కోసం పరితపిస్తూ, అభివృద్ధిలో దూసుకెళ్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 50 కోట్లలో, ఇప్పటికే 20 కోట్లు విడుదల చేశామని మిగిలిన 30 కోట్లు త్వరలో విడుదల చేస్తామన్నారు. జిల్లా మారినప్పటికీ, కందుకూరు మాత్రం నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ (నుడా) పరిధిలోనే ఉంటుందని నిధులు కూడా నుడా నుంచే వస్తాయని వివరించారు. సబ్ డివిజన్ సరిగా చెయ్యకపోవటంవల్ల, ఎమ్మెజీ లేఅవుట్ మొత్తం దేవాదాయ శాఖ భూమిగా గతంలో నమోదయిందని ఇటీవల ఆ భూమిని నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించామని, లేఔట్ పనులు త్వరలోనే మొదలవుతాయని వెల్లడించారు.

జగన్ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో 7 లక్షల టిడ్కో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోగా, ఐదేళ్లలో కనీసం 50 వేలు కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాది జూన్ నాటికి 163 ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. కందుకూరులోని టిడ్కో కాలనీవాసులు కొన్ని సమస్యలు నా దృష్టికి తెచ్చారు. కాలనీకి వచ్చే రోడ్డు త్వరలో కొత్త రోడ్డుగా మారబోతోంది. ఇప్పటికే టెండర్లు కూడా పూర్తయ్యాయి. కాలనీలో గుడి నిర్మాణానికి రూ. 25 లక్షలు ఇవ్వడానికి ప్రతిపాదన పంపాలని ఎమ్మెల్యేకి సూచించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరులో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందంటే అందుకు మంత్రి నారాయణ సహాయ సహకారాలే కారణం. మున్సిపాలిటీ ఏర్పడిన 40 సంవత్సరాల నుంచి అభివృద్ధి పెద్దగా జరగలేదు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, పట్టణ టీటీడీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు మంత్రికి స్వాగతం పలికారు.

# ఆపదకాలంలో ఆదుకునే సీఎం సహాయనిధి

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. వైసీపీ పాలనలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారన్నారు. ఎవరు చేయని లూటీని మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేశారని ధ్వజమెత్తారు. ఒక్క విద్యుత్ శాఖలోనే రూ.1 కోటి 29 లక్షల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం పాలనలో విద్యుత్ అన్ని విధాలా ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ యూనిట్లు అందిస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో 9 వేల ఇళ్లను సోలార్ పథకానికి గుర్తించామన్నారు. బీసీలకు సోలార్ కోసం రుణాలు మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి సోలార్ అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. 18 నెలల కాలంలోనే 862 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. మొత్తం రూ.7 కోట్ల 26 లక్షల ఆర్థిక సహాయం అందజేశామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ఏపీలో కావలి నియోజకవర్గం 3వ స్థానంలో నిలిచిందన్నారు.

# చెత్త రహిత గ్రామాలే లక్ష్యం

## ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెల్లడి



గిద్దలూరు, (చైతన్యరథం): చెత్తరహిత గ్రామాలే లక్ష్యంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలు జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామంలో నిర్వహించిన (స్వచ్ఛ సంక్రాంతి – స్వచ్ఛ గ్రామ పంచాయతీ( ప్రత్యేక గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడారు. స్వచ్ఛతే లక్ష్యం – సంక్రాంతి సంకల్పమని గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా అమలు చేసి, రోగాల బారి నుండి ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మానవ కార్యకలాపాల వల్ల వెలువడే చెత్తను సేకరించడం, రవాణా చేయడం, శాస్త్రీయ పద్ధతిలో పునర్వినియోగం లేదా నిర్మూలన చేయడమే స్వచ్ఛ సంక్రాంతి ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. గతంలో 100 రోజులుగా ఉన్న వేతన ఉపాధిని ఇప్పుడు 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. త్వరితగతిన చెల్లింపులు: పని పూర్తి చేసిన 10 రోజుల్లోపే కూలీ డబ్బులు నేరుగా ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒకవేళ ఆలస్యమైతే పరిహారం చెల్లించేలా స్పష్టమైన విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వసతి విద్యుత్ సరఫరా మెరుగుపరచడమే వికసిత్ భారత్ – వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, పార్లమెంట్ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుప్పా రంగసాయి, మండల నాయకులు, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పామూరు మండలం చింతలపాలెం పంచాయతీ మోట్రావులపాడులో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పాల్గొన్న అధికారులు, నాయకులు

# భోగాపు˜ంఋయుర్ డ్ోట్ నిర్మాణం˜బ్రద౩బు˜చే

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ అంతా తెలుగుదేశం ప్రభుత్వం, అధినేత చంద్రబాబు పుణ్యమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఆలోచన చేసింది, చంద్రబాబు ప్రభుత్వం. నిర్మాణం పూర్తి చేసింది. కూటమి ప్రభుత్వమేనని ఆయన తెలిపారు 2014–19 మధ్య కాలంలోనే భోగాపురం ఎయిర్ పోర్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని. ఇప్పుడు ఐదేళ్ల గ్యాప్ తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చాక ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను పరుగులు పెట్టించిందని. 95 శాతం మేర పనులను పూర్తి చేయించిందని ఆయన తెలిపారు 2026 జనవరి 4 తేదీన భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి ఫ్లైట్ ల్యాండ్ అయిందని మరో ఐదారు నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం కానుందని ఆయన తెలిపారు. ఆలోచన మొదలు అనుమతులు వరకు టీడీపీ ప్రభుత్వమే కృషి చేసిందని. శంకుస్థాపన మొదలు నిర్మాణం పూర్తి చేయడం వరకు కూటమి ప్రభుత్వమే పని చేసిందని ఆయన తెలిపారు. అయితే ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి కావడానికే తామే కారణం అన్నట్టుగా వైసీపీ పేటియం బ్యాచ్ ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు భోగాపురం ఎయిర్ పోర్టు గురించి వివిధ సందర్భాల్లో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలను ఉత్తరాంధ్ర ప్రజలు మరిచిపోలేదని అన్నీ గుర్తుంచుకున్నారని ఆయన తెలిపారు. ఎర్రబస్సు కూడా రాని భోగాపురానికి ఎయిర్ పోర్టు ఎందుకంటూ జగన్ మోహన్ రెడ్డి అన్న మాట వాస్తవం కాదా...? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా...? అని ఆయన మండిపడ్డారు. కోర్టులకు వెళ్లి భోగాపురం ఎయిర్ పోర్టును ఆపేద్దామని జగన్ బహిరగంగా ప్రకటించింది వాస్తవం కాదా..? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా...? అని ఆయన సవాల్ విసిరారు విశాఖపట్నం ఎయిర్ పోర్టులోనే మధ్యాహ్నం పూట ఈగలు తోలుకుంటున్నారని. ఇంకా కొత్త ఎయిర్ పోర్టు ఎందుకు అని ఉత్తరాంధ్రను అవమానించేలా కామెంట్ చేసింది వాస్తవం కాదా.? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా? అని ఆయన వైసీపీ నేతలను నిలదీశారు భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్మాణం చేయడమైనది దిక్కుమాలిన ఆలోచన అని జగన్ వ్యాఖ్యానించటము వాస్తవం కాదా? లేదంటే ఆ వీడియో క్లిప్పింగ్ చూపించమంటారా? అని ఆయన సవాల్ విసిరారు దోపిడీ కోసమే జీఎమ్మార్ సంస్థకు ఎయిర్ పోర్ట్ నిర్మాణ బాధ్యతలు నిర్మాణం బాధ్యతలు అప్పచెప్పుతున్నారని కామెంట్ చేసిన జగనే, రెండోసారి శంకుస్థాపన చేస్తూ జీఎంఆర్ లాంటి సంస్థకు ఎయిర్ పోర్ట్ ఇవ్వడం గర్వకారణం అని కామెంట్ చేసింది నిజం కాదా? ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వమే కొనసాగి ఉంటే. ఇప్పటికే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయిద్దని. భోగాపురం నుంచి 200 విమానాలు రాకపోకలు జరిగేవని ఆయన పేర్కొన్నారు.



యర్రగొండపాలెం మండలం చిన్న బోయలపల్లి గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాలను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుపంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండపాలెం మండల అధ్యక్షుడు చిట్యాల వెంగళ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డీ.. దిగజారుడు రాజకీయాలు మానవా!

## మెడికల్ కళాశాలల టెండర్ల అంశంపై జగన్ తీరుపై పరిటాల శ్రీరామ్ ఫైర్

ధర్మవరం, (చైతన్యరథం): అధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు, దౌర్జన్యాలతో పెట్టుబడులు రాకుండా చేశారని, ఇప్పుడు అధికారం పోయాక కూడా అదే ధోరణితో వ్యవహరిస్తున్నారని వైసీపీ అధినేత జగన్ పై ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విమర్శలు గుప్పించారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు 12లక్షల 90 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకుల పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తోపాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజవర్గంలో తమ ద్వారా 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరుఫున కృతజ్ఞతలు తెలియజేశారు. పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని.. మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని పీపీపీ మోడల్లో చేపడితే దాన్ని జగన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొంటే అరెస్టులు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా లేకుండా చేస్తారని శ్రీరామ్ అన్నారు.





అమరావతి టూ బెంగళూరు జాతీయ ఆర్థిక కారిడార్ గ్రీన్ ఫీల్డ్ హైవే 544జీ నిర్మాణ పనులను పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, రాజ్‌పత్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ ఎండీ జగదీష్ కదం, కుటుంబ సభ్యులు,హైవే అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

## మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్‌లో టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడారు. విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చలు తీసకుంటున్నారన్నారు. ఆయన పాలనలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఉపశమనంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారన్నారు. గత పాలకుల హయాంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ఏర్పడిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్‌కు రూ.1.50కే పరిమితం చేసిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో గృహ వినియోగదారులకు యూనిట్‌కు రూ.5.19 చార్జీలు వసూలు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.70కి తగ్గించింది. పరిశ్రమలు, వ్యాపారాలు, గృహ వినియోగదారులపై పడిన విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టారన్నారు. సోలార్, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం చేసిన అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించారన్నారు. సోలార్ పవర్ పేరుతో రైతుల భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసి సబ్సిడీల పేరుతో సుమారు రూ.20 వేల కోట్ల భారం మోపిన అంశాలపై కూడా దృష్టి సారించామన్నారు.

# వింజమూరు ఎంపీపీ మరోసారి టీడీపీ కైవశం

## ఎంపీపీగా వనిపెంట హైమావతి ఏకగ్రీవ ఎన్నిక

వింజమూరు, (చైతన్యరథం): రాజకీయ నాటకీయ పరిణామాల మధ్య గత వారం రోజులు జరుగుతున్న హైడ్రామాకు తెరదించుతూ, వింజమూరు ఎంపీపీ ఎన్నిక భారీ బందోబస్తు మధ్య జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు గారి సమక్షంలో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి నిర్మలాదేవి, ఆధ్వర్యంలో జరిగింది. వింజమూరు మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీలు ఉండగా, సెగ్మెంట్ వన్ ఆనంగి రమణయ్య, సెగ్మెంట్ 3 వనిపెంట హైమావతి, సెగ్మెంట్ 5 సాధ మౌనిక, కాటేపల్లి పల్లా పురుషోత్తం, శంఖవరం బసిరెడ్డి సుమలత, బుక్కాపురం కాటం ప్రసన్న,ఆరు మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. ఫోరం సరిపోవడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. వింజమూరు నడి మూరు సెగ్మెంట్ 3ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతిని ఎంపీపీగా వింజమూరు సెగ్మెంట్ 1 నుండి ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య ప్రతిపాదించగా, శంఖవరం ఎంపీటీసీ సభ్యురాలు ఉపాధ్యక్షురాలు బసిరెడ్డి సుమలత బలపరిచింది. ఒకే నామినేషన్ రావడంతో, పోటీ లేకపోవడంతో, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. గత వారం రోజులుగా వైసిపి, టిడిపి ఇరువర్గాలు క్యాంపులు నడిపారు. టిడిపి ఎం పీ టీ సీ లను వైసిపి నాయకులు కిడ్నాప్ చేశారు. అయినప్పటికీ 6 మంది ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉండి తెలుగుదేశం పార్టీని గెలిపించారు. కలిగిరి సి ఐ వెంకటనారాయణ సమక్షంలో ఎస్సై వీర ప్రతాప్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం వనిపెంట హైమావతి రిటర్నింగ్ అధికారి నుండి డిక్లరేషన్ ఫారం ను అందుకున్నారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారి నిర్మలాదేవి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పలువురు నాయకులు ఎంపీపీ వనిపెంట హైమావతిని, వనిపెంట సుబ్బారెడ్డిని మిగిలిన ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందరికీ శుభాకాంక్షలు తెలిపి, అండగా నిలిచిన ఎంపీటీసీలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం



తిరుపతి, (చైతన్యరథం): ప్రజాసంక్షేమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని యాదవ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతిలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల పైన విద్యుత్ చార్జీల భారం పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 2019లో చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే ముందు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉన్నదని చెప్పారు. జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గిచేస్తామని ప్రగల్బాలు పలికి అధికారంలో ఉన్న ఐదేళ్ల పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి దాదాపు 32 వేల కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్తు కొనుగోలు చేసి వాళ్ళ జేబులు నింపుకున్నారన్నారు. గత పాలకుల నిర్ణయాలతో అప్పులపాలు చేశారని మూర్ఖపు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొని 1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్తు చార్జీలు పెంచమని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు.




ప్రొద్దుటూరు మండల పరిధిలోని గోపవరం గ్రామం నందు స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభలో పాల్గొన్న మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సుధాకర్ అంజి సుబ్బరావు భాస్కర్ సుబ్బ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంప్రదాయం, భక్తి, సంస్కృతి సమ్మేళనం రంగుల మహోత్సవం



పెనుగంచిప్రోలు, (చైతన్యరథం): "శ్రీ లక్ష్మ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం అనేది కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది మన సంప్రదాయం, భక్తి, సంస్కృతి సఅబశ్రీశ్రీమ్మేళఅబశ్రీశ్రీనానికి ప్రతీక. తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవం ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తోందని, ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పెనుగంచిప్రోలు పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్యతోలిసి ఎంపీ కేశినేని శివనాథ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



## దేవుడినీ వదిలిపెట్టరా పిటిషనర్‌పై మండిపడిన కోర్టు

శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలి పెట్టలేదంటూ ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ (విద్యుత్ సాయంతో బంగారు పూత పూయడం) కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ పేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474. 90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్కు ఇప్పటికే బంగారం అప్పగించాడు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకరీ దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

## డాక్టర్ అవతారమెత్తిన స్వీపర్

- నెటిజన్ల వత్తిడితో చర్యలు తీసుకుంటామన్న అధికారులు
- చికిత్స కోసం వచ్చిన వ్యక్తికి వైద్యులకు బదులు పారిశుధ్య కార్మికురాలు వైద్యం

చేసిన ఘటన తమిళనాడులోని ప్రభుత్వ ఆస్పత్రిలో వెలుగులోకి వచ్చింది. అయితే.. ఆ సమయంలో డాక్టర్, నర్సులు డ్యూటీలో ఉండటం గమనార్హం. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాణిపేట జిల్లాలోని కలవాయి ప్రాంతంలో ఆదివారం జరిగిన ఓ ప్రమాదంలో రాజేంద్రన్ అనే వ్యక్తి గాయపడ్డాడు. చికిత్స కోసం స్థానికుల సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాడు. వైద్యులు, నర్సులు విధుల్లో ఉన్నప్పటికీ.. ఆస్పత్రిలో పని చేస్తోన్న పారిశుధ్య కార్మికురాలు కలైసెల్వి అతడికి చికిత్స చేసి, గాయాలకు కుట్లు వేసింది. ఘటనా స్థలంలో ఉన్న ఓ వ్యక్తి ఈ వ్యవహారాన్ని వీడియో తీసి, సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ గా మారింది. దీంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది కొరత, వైద్యుల నిర్లక్ష్యం, భద్రత వంటి విషయాలపై నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేశారు. సదరు వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై తమిళనాడు వైద్య సేవల సంయుక్త డైరెక్టర్ తీర్థలింగం స్పందిస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా పారిశుధ్య కార్మికురాలు వైద్యం చేయడంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలోని వైద్యులపైనా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



# పీవోకేను భారత్‌లో విలీనం చేయాలి

### బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్ మన్ కీలక వ్యాఖ్యలు

జమ్మూకశ్మీర్ అంశంపై బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్ మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకే సహా జమ్మూకశ్మీర్ మొత్తం భారత్‌లో అంతర్భాగంగా ఉండాలని అభిలషించారు. ఈ విషయంలో భారత్ వైఖరితో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పారు. కశ్మీర్లో వ్యతిరేకించానని.. ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానని అన్నారు. ఆర్టికల్ 370 రద్దును ఇప్పుడు కాదు, 1992లో కశ్మీరీ పండితుల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగిన హై టీ కార్యక్రమంలో భాగంగా బ్రిటన్ ఎంపీ ఈ వ్యాఖ్యలు చేశారు. పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్



ఉగ్రవాదాన్ని విస్తరిస్తుండడం సరైన చర్య కాదని బాబ్ బ్లాక్మన్ అన్నారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్ పరిస్థితులు మెరుగుపడుతుండడంతో అక్కడ శాంతి నెలకొందని తాను భావించానని.. కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు. భారత సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురయ్యే అవకాశం ఉంటుందని పాక్‌ను హెచ్చరించారు.

### అమెరికాలో హైదరాబాద్ యువతి హత్యకేసులో

# తమిళనాడులో అనుమానితుడి అరెస్టు



అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో కీలక పరిణామం


చోటుచేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆమె మాజీ బాయ్ ఫ్రెండ్ అర్జున్ శర్మను ఇంటర్ పోల్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతడిపై అమెరికా పోలీసులు అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. 27 ఏళ్ల నిఖిత మేరీల్యాండ్లో అనుమానాస్పద రీతిలో మృతిచెందిన సంగతి తెలిసిందే. గత డిసెంబరు 31 నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3న అర్జున్ శర్మ అపార్ట్మెంట్‌లో గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు అమెరికా పోలీసులు తెలిపారు. అర్జున్ శర్మనే ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, నిఖిత అదృశ్యంపై జనవరి 2న అర్జున్ స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం. గమనార్హం. అదే రోజున అతడు భారత్‌కు తిరిగి వచ్చినట్లు అమెరికా పోలీసులు గుర్తించారు. అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. అర్జున్ శర్మ ఆచూకీ కోసం యూఎస్ ఫెడరల్ ఏజెన్సీలు భారత అధికారులతో సంప్రదింపులు జరిపాయి. ఈ క్రమంలో నిఘా అధికారుల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో ఇంటర్పోల్ పోలీసులు తమిళనాడులో అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అతడిని అమెరికాకు అప్పగించేందుకు అధికారిక ప్రక్రియ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. నిఖిత మృతి వార్త తెలియగానే ఆమె తండ్రి ఆనంద్ కన్నీరుమున్నీరయ్యారు. తన కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేయాలని అభ్యర్థించారు. ఇక, మీడియాలో వస్తున్నట్లుగా అనుమానితుడు అర్జున్ శర్మ.. తన కుమార్తె మాజీ బాయ్ ఫ్రెండ్ కాదని తెలిపారు. అతడు చాలా మంది నుంచి అప్పులు తీసుకున్నట్లు చెప్పారు.

## రాజకీయ చదరంగంలో లేడీసింగం బదిలీ

### పావును చేసిన ఉన్నతాధికారులు



లేడీ సింగంగా సోషల్ మీడియాలో వైరలైన ఐపీఎస్ అధికారిణి ఇషా సింగ్ బదిలీ అయ్యారు. ఆమెను పుదుచ్చేరి నుంచి ఢిల్లీకి బదిలీ చేస్తూ.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమెతోపాటు కేంద్ర పాలిత ప్రాంతాల కేడర్కు చెందిన మొత్తం ఏడుగురు ఐపీఎస్‌లను ఢిల్లీకి బదిలీ అయ్యారు. టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్‌తో వివాదం నేపథ్యంలో ఇషా సింగ్ పేరు వైరలైంది. గతేడాది సెప్టెంబర్లో టీవీకే చీఫ్ విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. అనంతరం పుదుచ్చేరిలో నిర్వహించిన మరో బహిరంగ కార్యక్రమంలో పోలీసులు ప్రజల హాజరుపై కఠిన ఆంక్షలు విధించారు. కాగా వేదిక వద్దకు విజయ్ చేరుకున్న అనంతరం టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ వేదిక వద్ద స్థలం ఉందని... లోపలికి రావాలని మైకులో ప్రజలకు సూచించారు. దీంతో అక్కడే ఉన్న ఐపీఎస్ అధికారిణి ఇషా సింగ్ ఆయన నుంచి మైకు లాక్కొన్నారు. 《కరూర్ తొక్కిసలాటలో 41 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అప్పుడే మరిచిపోయారా? ఎందుకు ఎక్కువమంది ప్రజలను వేదిక వద్దకు రమ్మని పిలుస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్మీడియాలో వైరల్గా మారింది. దీంతో టీవీకే నేత తీరుపై నెటిజన్లు విమర్శలు వ్యక్తంచేశారు. జన సమీకరణ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఐపీఎస్ అధికారిణి చూపిన ధైర్యాన్ని కొనియాడుతూ.. ఆమెను లేడీ సింగంగా అభివర్ణించారు.



## తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మావే

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధీమా

తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఈ ఏడాది జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయేదే విజయమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా పల్లత్తివయల్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా మారిందని, ఇక్కడి మంత్రులపై అవినీతి కేసులున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా 20 శాతం కమీషన్ డీఎంకే నేతలకు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మరోవైపు మహిళలకు భద్రత లేదని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉద్యోగులు, నర్సులు వీధుల్లోకి వచ్చి తమ డిమాండ్ల కోసం పోరాడే పరిస్థితి నెలకొందని విమర్శించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమిళ భాషాభివృద్ధికి పెద్ద ఎత్తున కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# నేను చెప్పినట్టు చేయకపోతే..

**వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ హెచ్చరిక..**



వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డిల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తూ ఆ దేశ సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఆమె వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. వెనెజువెలా అభివృద్ధికి తాను సూచించిన ప్రణాళికను అమలు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెనెజువెలా అభివృద్ధికి తాను సూచించిన ప్రణాళికను అమలుచేయాలని, లేకపోతే డిల్సీ రోడ్రిగ్స్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. నికోలస్ మదురో కంటే దారుణమైన శిక్ష విధిస్తామని హెచ్చరించారు. తాను చెప్పినట్లు చేస్తే వెనెజువెలాకు ఇకపై అమెరికా సైన్యాన్ని పంపనని ట్రంప్ మాటిచ్చారు. కాగా, వెనెజువెలా చమురు రంగాన్ని మాత్రం నియంత్రిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి రుబియో స్పష్టం చేశారు. వెనెజువెలాను నేరుగా పరిపాలించబోమని, ఆ దేశ రోజువారీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోబోమని అమెరికా విదేశాంగ మంత్రి రుబియో తేల్చి చెప్పారు. వెనెజువెలా ప్రజలు మేలు కోసం ఆ దేశ చమురు పరిశ్రమలో మార్పులు తీసుకొస్తామని ప్రకటించారు.

# బంగ్లాలో మరో హిందువు హత్య

**- మూడు వారాల్లో ఐదో ఘటన**



ఢాకా: బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై హత్యాకాండలు ఆగడం లేదు. సోమవారం సాయంత్రం 5.45 గంటల ప్రాంతంలో అందరూ చూస్తుండగానే మరో హిందూ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతిచెందగా.. దుండగులు పరారయ్యారు. బంగ్లాదేశ్‌లోని జస్సోర్ జిల్లా కేశబ్పూర్ ఉప జిల్లా వార్డు నెంబర్-17లోని కొపలియా బజార్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మృతుని కేశబ్పూర్ ఉపజిల్లాలోని అరువా గ్రామానికి చెందిన రాణాప్రతాప్ (45)గా గుర్తించారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. మార్కెట్‌కు వచ్చిన రాణా ప్రతాప్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలిసిన మణిరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపామని, నిందితుల కోసం గాలిస్తున్నామని ఆఫీసర్ ఇన్‌ఛార్జి రజివుల్లా ఖాన్ తెలిపారు. కొద్దికాలంగా దేశవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తరహా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గత మూడు వారాల్లో ఇది ఐదోసారి.

# భారత్‌పై ట్రంప్ గరం..సుంకాలు విధిస్తామని హెచ్చరిక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. రష్యాతో భారత్ స్నేహంగా ఉండటాన్ని.. మరీ ముఖ్యంగా చమురు దిగుమతి చేసుకోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎలాగైనా రష్యా నుంచి భారత్‌ను దూరం చేయాలని భావిస్తున్నారు. అధిక సుంకాలు విధిస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే భారత్ నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న చాలా వస్తువులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. భారత వ్యాపారాన్ని దెబ్బ తీసేలా దారుణంగా వ్యవహరిస్తున్నారు. మరోసారి భారత్, రష్యా వాణిజ్య ఒప్పందాలపై ఆయన ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైట్ హౌస్.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఆడియోను సోమవారం మీడియాకు విడుదల చేసింది. ఆ ఆడియో లో ఏముందంటే..‘ అమెరికాతో భారత్ వాణిజ్య లావాదేవీలు కొనసాగిస్తోంది. భారత్ వాణిజ్య లావాదేవీలపై త్వరలో సుంకాలు పెంచుతా. భారత్ నన్ను సంతోషపెట్టాలని కోరుకుంటోంది. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ప్రధాని మోదీకి తెలుసు. నన్ను సంతోషపెట్టడం భారత్‌కు చాలా ముఖ్యం’ అని చెప్పుకొచ్చారు. కాగా, గతంలో భారత్‌పై అమెరికా 50 శాతం టారిఫ్‌లు విధించింది. ఇందులో 25 శాతం టారిఫ్‌లు కేవలం రష్యాతో ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న కారణంగా విధించింది. డొనాల్డ్ ట్రంప్ చెబుతున్న దాని ప్రకారం అమెరికా అత్యధిక టారిఫ్‌లు వేసిన దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటున్న నేపథ్యంలో బైలెటెరల్ ట్రేడ్ అగ్రిమెంట్స్ (బీటీఏ) చేసుకోవాలని ఇండియా చూస్తోంది. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది. ఏం జరుగుతుందో చూడాలి.



# చేతులకు బేడీలతో జైలుకు మదురో

మిలిటరీ ఆపరేషన్‌తో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అపహరించిన అమెరికా.. ఆయనను కరుడు గట్టిన నేరస్థుడి మాదిరిగా చేతులకు బేడీలు వేసి జైలుకు తరలించింది. చేతులకు బేడీలు, తలపై నల్లని వస్త్రంలాంటి టోపీతో ఉన్న మదురోను రెండువైపులా ఇద్దరు అధికారులు పట్టుకొని జైల్లోకి నడిపించుకొని తీసుకెళ్తున్న వీడియోను అమెరికా మీడియా ప్రసారం చేసింది.

# అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి



వాషింగ్టన్: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసంపై దాడి జరిగింది. ఒహాయోలోని ఆయన నివాసంపై సోమవారం ఈ దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ దాడిలో ఆయన ఇంటి అద్దాలు పగిలాయి. వాన్స్, ఆయన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి చేశారా, వేరే కారణం ఏదైనా ఉందా అనే దానిపై విచారణ జరుగుతోంది. ఈ ఘటనపై ఉపాధ్యక్షుడు కానీ, వైట్ హౌస్ కానీ వెంటనే స్పందించలేదు.

# మచాడో అధ్యక్ష పదవిని చేజార్చిన ‘నోబెల్’

**- ట్రంప్ నిర్ణయానికి కారణమిదేనా?**




వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించగానే ప్రతిపక్ష నేత మారియా కొరీనా మచాడో చేసిన ప్రకటన ఆసక్తి కలిగించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తోన్న స్వేచ్ఛ లభించింది. దేశాన్ని తిరిగి నిర్మిస్తాం: అంటూ అధికారం అందుకునేందుకు సిద్ధమనే సంకేతాలు పంపించారామె. కానీ, ఆమె కలలను ట్రంప్ కల్లలు చేశారు. అధ్యక్ష బాధ్యతలను మచాడోకు అప్పగించేందుకు విముఖత వ్యక్తం చేశారు. దేశంలో ఆమెకు సరైన మద్దతు లేదని ట్రంప్ చెప్పినప్పటికీ.. అసలు కారణం మచాడో అందుకున్న నోబెల్ బహుమతే అనే ప్రచారం జరుగుతోంది. దీనిపై వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించిన కథనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతేడాది నోబెల్ కమిటీ మచాడోకు శాంతి బహుమతి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాన్ని ఆమె అంగీకరించడం ట్రంప్ నకు కోపం తెప్పించిందని వైట్ హౌస్ వర్గాలు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. ఆ బహుమతిని స్వీకరించడమే ఆమె చేసిన పాపం. నోబెల్ కమిటీ ప్రకటించగానే ఆమె దాన్ని తిరస్కరించాల్సింది. ఆ పురస్కారానికి ట్రంప్ మాత్రమే అర్హుడని చెప్పాల్సింది. అలా చేసుంటే ఈ రోజు కచ్చితంగా వెనెజువెలా అధ్యక్షురాలు అయ్యేవారు అని సదరు వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది. వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలను తాత్కాలికంగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇందుకు అమెరికా కూడా సుముఖత వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వెనెజువెలా బాధ్యతలను వేరేవారికి అప్పగించే ఛాన్స్ తీసుకోం. అది ఆ దేశ ప్రజలకు మంచిది కాదు అని ట్రంప్ వెల్లడించారు. చమురు పరిశ్రమలోని రిపబ్లికన్లతో, వాలేట్‌తోనూ ఆమెకు మంచి సంబంధాలే ఉన్నట్లు సమాచారం. దీనినిబట్టి వెనెజువెలా అధ్యక్షురాలిగా డెల్సీ కొనసాగే అవకాశం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, మదురో నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఆమె చేసిన ప్రకటన అమెరికా అధ్యక్షుడిని అసహనానికి గురిచేసింది. ఈ పరిణామాలతో వెనెజువెలా పాలనపై ట్రంప్ నిర్ణయం ఎలా ఉంటుందోనన్న ఆసక్తి నెలకొంది.

# అమెరికాలో భారత యువతి హత్య

**- చంపేసి భారత్‌కు వచ్చిన మాజీ ప్రియుడు**

**- అప్పు తిరిగి ఇచేయమన్నందుకు ఘాతుకం**

అమెరికాలో ఓ భారతీయ యువతి మాజీ ప్రియుడి చేతిలో దారుణ హత్యకు గురైంది. మాజీ ప్రియుడు ఆమెను అతి దారుణంగా కత్తితో పొడిచి చంపేశాడు. కేసును తప్పుదోవ పట్టించడానికి ఓ పెద్ద ప్లానే వేశాడు. అయితే అతడి ప్లాన్ వర్కవుట్ కాలేదు. పోలీసులు మర్డర్ కేసును ఇట్టే ఛేదించారు. సంఘటనకు సంబంధించి పోలీ సులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఇల్లీకాట్ సిటీకి చెందిన 27 ఏళ్ల నిఖిత గోదిశాల డేటా అండ్ స్ట్రాటజీ అనలిస్ట్‌గా పని చేస్తోంది. కొన్ని నెలల క్రితం వరకు ఆమె అర్జున్ శర్మ అనే 26 ఏళ్ల యువకుడితో రిలేషన్‌లో ఉండేది. కొన్ని కారణాల వల్ల ఇద్దరూ విడిపోయారు. డబ్బు విషయంలో గొడవ కారణంగా నికిత మాజీ ప్రియుడు అర్జున్ శర్మ ఆమెను హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అమెరికా పోలీసులు, నికిత కజిన్ సరస్వతి తెలిపిన వివరాల మేరకు.. అర్జున్ శర్మ నికిత నుంచి ఏకంగా 4500 డాలర్లు అప్పుగా తీసుకున్నాడు. మన కరెన్సీలో అయితే నాలుగు లక్షల రూపాయలకు పైమాటే. అర్జున్ 4500 డాలర్లలో 3500 డాలర్లు తిరిగి ఇచ్చేశాడు. మిగిలిన 1000 డాలర్లు కూడా తిరిగి ఇవ్వాలని నికిత అడిగింది. దీంతో అతడు నికిత మర్డర్‌కు ప్లాన్ చేశాడు. డిసెంబర్ 31వ తేదీన నికిత



మేరీల్యాండ్ సిటీలోని అర్జున్ శర్మ ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు వెళ్లింది. అక్కడ డబ్బుల విషయంలో ఇద్దరికీ గొడవ జరిగింది. నికితకు తిరిగి ఇచ్చిన 3,500 డాలర్లను అర్జున్ బెదిరించి అక్రమంగా బదిలీ చేయించుకున్నాడు. తర్వాత అతి దారుణంగా కత్తితో పొడిచి పొడిచి నికితను చంపేశాడు. జనవరి 2న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నికిత కనిపించటం లేదంటూ ఫిర్యాదు చేశాడు. అదే రోజు అమెరికా నుంచి ఇండియాకు పారిపోయాడు. ఇండియాకు పారిపోయే ముందు అర్జున్ ఇచ్చిన ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు ఫైల్ చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జనవరి 3వ తేదీన అర్జున్ ఇంట్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అర్జున్ ఫ్లాట్‌లో నిఖిత శవం వెలుగు చూసింది. అయితే నిఖిత గురించి మిస్సింగ్ కేసు ఫైల్ చేసిన తర్వాత అర్జున్ చాలా తెలివిగా అదే రోజు ఇండియాకు వచ్చేశాడు. హౌవర్డ్ కౌంటీ పోలీసులు అర్జున్ ఎక్కడ ఉన్నాడో కనిపెట్టి అతడిని అరెస్ట్ చేసే పనిలో ఉన్నారు. ఇండియన్ ఎంబసీ నిఖిత కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరుపుతోంది.

## విజయ్ హజారే ట్రోఫీలో..

# కీలక మ్యాచ్‌లకు కెప్టెన్‌గా శ్రేయస్

టీమిండియా స్టార్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ చాలా కాలం తర్వాత మైదానంలో అడుగుపెట్టనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా ముంబై తరపున రెండు మ్యాచ్‌లు ఆడనున్నాడు. శ్రేయస్ తన పునరాగమనంలో ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయస్ కంటే ముందు కెప్టెన్ గా ఉన్న శార్దూల్ ఠాకూర్‌కు పిక్కకు గాయమైంది. దీంతో అతడు ఈ టోర్నీకి దూరం కావడంతో కెప్టెన్సీ బాధ్యతలన అయ్యర్‌కు అప్పగిస్తూ ముంబై క్రికెట్ అసోషియేషన్(ఎంసీఏ) నిర్ణయం తీసుకుంది.

ఈ విషయాన్ని ఎంసీఏ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉన్మేష్ ఖాన్విల్కార్ ధ్రువీకరించారు. జనవరి 6న హిమాచల్ ప్రదేశ్‌తో, జనవరి 8న పంజాబ్‌తో ముంబై తలపడనుంది. ఈ టోర్నీలో ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు సాధించిన ముంబై ఎలైట్ గ్రూప్ సిలో.. 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. హిమచల్‌ప్రదేశ్, పంజాబ్ మ్యాచ్‌ల్లో కనీసం ఒక్క దాంట్లోనైనా గెలిస్తేనే ముంబై నాకౌట్ దశకు అర్హత సాధిస్తుంది. అలాంటి కీలకమైన ఈ రెండు మ్యాచులకు అయ్యర్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

ఇక అయ్యర్ ఆరోగ్యం విషయానికి వస్తే... ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన సందర్భంలో తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ అందుకునే ప్రయత్నంలో శ్రేయస్ పొత్తి కడుపు భాగంలో తీవ్ర గాయమైంది. అంతేకాక కడుపులో అంతర్గత రక్తస్రావం జరిగింది. వెంటనే సిడ్నీలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఐసీయూలో చికిత్స అందించారు. మూడు రోజుల తర్వాత శ్రేయస్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. అనంతరం డిసెంబర్ 25న బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో చేరిన శ్రేయస్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో హై-ఇంటెన్సిటీ టెస్టులను విజయవంతంగా అతడు పూర్తి చేసుకున్నాడు.

దీంతో అయ్యర్ దాదాపుగా పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లే. మరోవైపు త్వరలో



న్యూజిలాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు ఎంపిక చేసిన 15 మంది సభ్యుల జట్టులో అయ్యర్ కూడా ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ ఈ సిరీస్‌కు ముందు మ్యాచ్ ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే అతడు కివీస్‌తో మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడని జట్టు ఎంపిక సందర్భంగా సెలక్టర్లు స్పష్టం చేశారు. దీంతో హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లు ముంబైతోపాటు.. శ్రేయస్ అయ్యర్‌కు కీలకం కానున్నాయి. ఇందులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడితేనే అతడికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తుంది.

# జో రూట్ అద్భుత శతకం

### ఇంగ్లాండ్ 384 ఆలౌట్ - ఆస్ట్రేలియా 166/2, సెంచరీ ముంగిట హెడ్

యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టులో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ అద్భుత సెంచరీ సాధించాడు. ఇప్పటికే 3-1తేడాతో సిరీస్ కోల్పోయిన ఇంగ్లండ్.. ఈ టెస్టులో గెలిచి పరువు దక్కించుకోవాలని భావిస్తోంది. తొలి రోజు టాస్ గెలిచి బ్యాటింగ్‌కి దిగిన ఇంగ్లండ్ బ్యాటర్లు ఒకానొక దశలో 57/3తో కష్టాల్లో పడ్డ ఆ జట్టును.. జో రూట్(160), హ్యారీ బ్రూక్(84) ఆదుకున్నారు. వరుణుడు ఆటంకం కలిగించడంతో 211/3తో తొలిరోజు ఆటను ముగించిన ఇంగ్లండ్ జట్టు.. రెండో రోజు సోమవారం 97.3 ఓవర్లలో 384 పరుగులు చేసి ఆలౌటైంది. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్(160) అద్భుత శతకంతో రాణించాడు. హ్యారీ బ్రూక్(84) తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. జెమీ స్మిత్(46) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లంతా పరుగులు సాధించడంలో విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో నెసర్ 4, స్టార్క్, బోలాండ్ తలో రెండు, గ్రీన్, లబుషేర్ చెరొక వికెట్ పడగొట్టారు.

రెండోరోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు 34.1 ఓవర్లకు 2 వైట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. ఆసీస్ జట్టు ఇంకా 218 పరుగుల వెనకంజలో ఉంది. ఆసీస్‌కు బ్యాటింగ్ లో శుభారంభం దక్కింది. జేక్ వెదర్లాడ్, ట్రావిస్ హెడ్ మొదటి వికెట్‌కు 74 బంతుల్లో 57 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. అనంతరం జేక్ వెదర్లాడ్ (21: 36 బంతుల్లో, 4 ఫోర్లు) బెనోక్స్ బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. ట్రావిస్ హెడ్ సెంచరీకి చేరువలో (91: 97 బంతుల్లో 15 ఫోర్లు) ఉన్నాడు. లబుషేన్ తృటిలో హాఫ్ సెంచరీ (48, 68 బంతుల్లో, 7 ఫోర్లు) చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. నైట్ వాచ్‌మాన్‌గా వచ్చిన మిచెల్ నీసర్ (1) క్రీజులో ఉన్నాడు. నిలిచాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్ రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.



**రికీ పాంటింగ్ సరసన జో రూట్..**

రూట్ అద్భుత సెంచరీతో దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ సరసన నిలిచాడు. ఇది అతడికి 41వ సెంచరీ. రికీ పాంటింగ్ 168 మ్యాచుల్లో ఈ ఘనతను సాధిస్తే.. రూట్ 163 మ్యాచుల్లోనే సాధించడం విశేషం. అలాగే జో రూట్‌కు 2026 క్యాలెండర్ ఇయర్‌లో ఇదే మొదటి సెంచరీ. టెస్టుల్లో అత్యధిక శతకాలు నమోదు చేసిన బ్యాటర్ల జాబితాలో అతడు మూడో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు దక్షిణాఫ్రికా మాజీ బ్యాటర్ జాక్వస్ కలీస్ (166 మ్యాచుల్లో 45 సెంచరీలు) ఉన్నాడు. మొదటి స్థానంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ (200 మ్యాచుల్లో 51 సెంచరీలు) ఉన్నాడు.

# షమీకి ఈసీ నోటీసులు



టీమిండియా పేసర్ మహమ్మద్ షమీ, అతడి సోదరుడు మహమ్మద్ కైఫ్ కు ఎన్నికల కమిషన్ (ఈసీ) సమన్లు జారీ చేసింది. బెంగాల్లో ఎన్నికల వేళ.. చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. షమీ ఓటరు మ్యాపింగుకు సంబంధించిన పలు విషయాలపై స్పష్టత ఇవ్వడానికి అతడు సోమవారం ఈసీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నందున విచారణకు షమీ హాజరు కాలేకపోయాడు. దీంతో జనవరి 9-11 మధ్యలో అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ముందు హాజరు కావాలని ఈసీ తాజాగా సమన్లు జారీ చేసింది.

షమీ యూపీలోని అమ్రోహాలో జన్మించినప్పటికీ.. చాలా ఏళ్లుగా కోల్‌కతాలో స్థిరపడ్డాడు. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసీ) వార్డు నంబర్ 93లో ఓటరుగా ఉన్నాడు. ఇది రాస్‌బిహారీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఇటీవల చేపట్టిన సర్ ప్రక్రియలో షమి ఓటర్ మ్యాపింగ్‌కు సంబంధించి సమగ్ర సమాచారం లేకపోవడంతో ఈ విషయంపై విచారణ జరిపేందుకు హాజరు కావాల్సిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశించింది. సర్ ప్రక్రియలో భాగంగా తృణమూల్ ఎంపీ, నటుడు దేవ్‌కు కూడా ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది.

## పీటీపీఏ నుంచి వైదొలగిన జకోవిచ్



ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ (పీటీపీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్. తాజాగా ప్రకటించాడు. అసోషియేషన్లో పారదర్శకత లోపించడం వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఎక్స్‌లో పోస్ట్ పెట్టాడు. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ ను స్థాపించినప్పుడు వాసెక్, నేనూ చూపించిన దార్శనికత.. ఆటగాళ్లకు బలమైన, స్వతంత్ర గళాన్ని అందించిందని చెప్పేందుకు నేను గర్విస్తున్నాను. కానీ... ప్రస్తుతం సంస్థ నడుస్తున్న విధానాలతో నేను ఇకపై ఏకీభవించలేనని స్పష్టమైందని జకోవిచ్ పేర్కొన్నాడు. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ అనేది పురుష, మహిళా టెన్నిస్ ఆటగాళ్ల సంఘం. దీన్ని 2019లో వాసెక్ పోస్పిసిల్, నొవాక్ జకోవిచ్ స్థాపించారు.

## నీరజ్ సొంత క్రీడాసంస్థ



ఒలింపిక్ స్వర్ణపతక విజేత, భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా సొంత క్రీడా సంస్థను ప్రారంభించారు. జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ సంస్థ నుంచి విడిపోయి 'వెల్ స్పోర్ట్స్' అనే క్రీడా సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన కెరీర్లో జేఎస్‌డబ్ల్యూ నిర్ణయాత్మక పాత్ర పోషించిందని తెలిపారు. దాని నుంచి నేర్చుకున్న విలువలనే తన తదుపరి ప్రయాణంలోనూ కొనసాగిస్తానన్నారు. కాగా నీరజ్ 2016 నుంచి జేఎస్‌డబ్ల్యూతో కలిసి పనిచేస్తున్నారు. దశాబ్ద కాలం పాటు నీరజ్‌తో కలిసి పనిచేయడం తమకు మంచి అనుభవమని, భవిష్యత్తులో అతడు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ సీఈఓ దివ్యాంశు సింగ్ పేర్కొన్నారు.

## బంగ్లాలో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం




తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వంఆదేశాలు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి వల్ల హిందువులపై వరుస దాడులు జరుగుతున్నాయి. దీంతో ఐపీఎల్‌లో ఆ దేశానికి చెందిన ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తీసుకోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆ ఆటగాడిని రిలీజ్ చేయమని కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీని బీసీసీఐ ఆదేశించింది. ఐపీఎల్ మినీ వేలం 2026లో ముస్తాఫిజుర్‌ను రూ.9.20 కోట్ల భారీ ధరకు దక్కించుకున్న కేకేఆర్.. బీసీసీఐ ఆదేశాలతో అతన్ని విడుదల చేసింది.

ఇందుకు ప్రతిగా బంగ్లాదేశ్ ప్రభుత్వం తాజాగా తమ దేశంలో ఐపీఎల్‌పై నిషేధం విధించింది. అలాగే.. వచ్చే నెలలో భారత్, శ్రీలంక వేదికగా జరిగే టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భారత్ వెలుపల నిర్వహించాలని ఐసీసీని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీకి (బీసీబీ) విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే.



## జన నాయకుడు ఎఫెక్ట్...
# టాప్ ట్రెండింగ్‌లో 'భగవంత్ కేసరి'

కోలీవుడ్ దళపతి విజయ్ హీరోగా హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన 'జన నాయగన్' మూవీ జనవరి 9వ తేదీన రిలీజ్ కానుంది. తెలుగులో 'జన నాయకుడు' గా ఈ సినిమా రానుంది. ఈ చిత్రానికి మాతృక నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి రూపొందించిన 'భగవంత్ కేసరి' అని ప్రచారం సాగుతోంది. 'జన నాయకుడు' ట్రైలర్ చూస్తే అది నిజమే అనిపిస్తోంది. దాంతో 'జన నాయకుడు' విడుదలవుతున్న సమయంలో 'భగవంత్ కేసరి'ని ఓటీటీలో జనం ఆసక్తిగా చూడడం విశేషంగా మారింది. ఓ సినిమా ఓటీటీలోకి వచ్చి ఇన్ని రోజులయిన తరువాత కూడా ఇంత ఆదరణ పొందడం అన్నది 'భగవంత్ కేసరి'కే చూస్తున్నామని అమెజాన్ ప్రైమ్ వెల్లడించింది... అలా ప్రస్తుతం అమెజాన్ లో స్ట్రీమింగ్ అవుతున్న నంబర్ వన్ మూవీగా 'భగవంత్ కేసరి' నిలవడం విశేషంగా మారింది.

జన నాయకుడు సినిమా కారణంగా భగవంత్ కేసరికి ఓ స్పెషల్ క్రేజ్ రావడం పట్ల సినీఫ్యాన్స్ లో ప్రత్యేకమైన చర్చ సాగుతోంది... విజయ్ రాజకీయరంగంలో అడుగు పెట్టి రాబోయే తమిళనాడు ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నారు. అందువల్ల తమిళనాట జన నాయగన్ కోసం ఆయన ఫ్యాన్స్ తోపాటు, ఇతర మూవీ అభిమానులు సైతం ఆసక్తి ఎదురుచూడడం సహజమే. అయితే భగవంత్ కేసరి సినిమాను యథతథంగా అనుసరించకుండా కొన్ని మార్పులు, చేర్పులు చేసినట్టు తెలుస్తోంది... విజయ్ ఇమేజ్ కు తగ్గట్టుగా, అందులోనూ ఆయన పొలిటికల్ కెరీర్ కు కలసి వచ్చేలా జన నాయకుడు సినిమా ద్వితీయార్థాన్ని మార్చివేశారని తెలుస్తోంది.

విజయ్ హీరోగా నటించడం వల్ల 'జన నాయగన్' మూవీకి విశేషమైన క్రేజ్ ఉన్న మాట వాస్తవమే... ఇక తమిళ నాట ఈ సంక్రాంతికి జన నాయగన్‌తో పాటు 'పరాశక్తి' మాత్రమే రిలీజ్ అవుతోంది... అందువల్ల తమిళ చిత్రసీమలో 'జన నాయగన్' భారీఓపెనింగ్స్ సాధిస్తుందని అంటున్నారు. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు. మమిత బైజూ కీలకపాత్రలో నటించారు. ఇక ఈ సినిమా ట్రైలర్ 24 గంటల వ్యవధిలో 71 మిలియన్ వ్యూస్ సాధించి, టాప్ ఫైవ్ ఇండియన్ మూవీస్ లో ఒకటిగా నిలచింది... ఇప్పటికీ ప్రభాస్ 'సలార్' 119 మిలియన్ వ్యూస్ తో నంబర్ వన్ ప్లేస్ లోనే నిలచింది... దాని తరువాతి స్థానాల్లో కేజీఎఫ్-2, పుష్ప-2, ఃఆదిపురుష్ః చిత్రాలు ఉన్నాయి.

ఇంత క్రేజ్ ఉన్న ఃజన నాయగన్ఃను ఫిబ్రవరి 6వ తేదీనే ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారని విశేషంగా వినిపిస్తోంది... నెలలోపే ఃజన నాయగన్ః ఓటీటీలో ప్రత్యక్షం కాబోవడంపై పలు రకాలుగా వినిపిస్తోంది... సినిమాలో దమ్ము లేదా అన్నది కొందరిమాట... అదేం కాదు- ఏప్రిల్-మే నెలల్లో తమిళనాట అసెంబ్లీ ఎన్నికలు సాగనున్నాయి... ఈ నేపథ్యం లోనే ఓ పథకం ప్రకారం ముందుగానే సినిమాను ఓటీటీలో రిలీజ్ చేస్తున్నారని వినిపిస్తోంది... అలా చేయడం వల్ల విజయ్ పార్టీ ఃతమిళగా వేట్రి కళగంఃకి మంచి ఆదరణ లభిస్తోందనీ కొందరు చెబుతున్నారు... మరి వీటిలో నిజానిజాలేవో కానీ, జనవరి 9న రాబోతున్న ఃజన నాయగన్ః ఏ తీరున జనాలను ఆకట్టుకుంటుందో చూడాలి.

# నటి రాశికి అనసూయ క్షమాపణలు



సీనియర్ నటి రాశికి పాపులర్ యాంకర్, నటి అనసూయ క్షమాపణలు చెప్పింది. గతంలో ఓ టీవీ షోలో నటి రాశిని ఉద్దేశించి, 'రాశి ఫలాలు' అంటూ అనసూయ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. తోటి నటి గురించి డబుల్ మీనింగ్ డైలాగ్స్ చెప్పిన అనసూయ ఇవాళ స్త్రీల గురించి, వారి ఆత్మాభిమానం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ కొందరు ఆనాటి వ్యాఖ్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ వీడియో క్లిప్పింగ్ వైరల్ కావడంతో రాశి సైతం దీనిపై స్పందించింది. అనసూయ ఆ రోజున ఎలాంటి సంబంధం లేని తనను సంభోదించిన తీరు బాధకు గురిచేసిందని రాశి ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో అనసూయ మరింతగా ట్రోలింగ్ కు గురైంది. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దాడిని నివారించడం కోసం అనసూయ తిరిగి రంగంలోకి దిగింది. స్వయంగా రాశిని ఉద్దేశించి, తాను చేసిన తప్పుకు క్షమాపణలు కోరింది.

ఈ మేరకు సోషల్ మీడియాలో అనసూయ క్షమాపణలు చెబుతూ పోస్ట్ పెట్టింది. మూడు సంవత్సరాల క్రితం ఒక షోలో మీ పేరును నా ద్వారా డబుల్ మీనింగ్ డైలాగ్స్ తో చెప్పించారు. నిజానికి అలా రాసిన డైరెక్టర్ ను నేను ఆ రోజే నిలదీసి ఉండాల్సింది. కానీ అప్పటికి నాకు ఉన్నటువంటి శక్తి అందుకు సహకరించలేదు. అది పొరపాటే. దయచేసి నా క్షమాపణలను స్వీకరించండి. మనుషుల్లో మార్పు సహజం. అందుకే నేను ఆ షోలో ద్వంద్వార్థపు మాటలను ఖండించడంతో పాటు దాన్ని విడిచి వచ్చేశాననే విషయం మీరు గ్రహించగలరు. మహిళ భద్రత గురించి నేను గట్టిగా మాట్లాడుతున్నందుకు నా పై హేట్ క్యాంపైన్ నడిపిస్తున్నారు. నన్ను షేమ్ చేయడానికి చేస్తున్న ఈ కథనాలు మీకు ఎంత ఇబ్బందికరంగా ఉన్నయో ఊహించగలను. ఆ కార్యక్రమ దర్శక,నిర్మాతలు మీకు క్షమాపణలు చెప్పినా చెప్పకపోయినా నా బాధ్యతగా నా తప్పుని అంగీకరిస్తూ మీకు క్షమా పణలు చెబుతున్నాను..అని అనసూయ పేర్కొంది. మరి రాశీ ఈ విషయంపై ఎలా స్పందిస్తుందో చూడాలి.

## హైదరాబాద్‌లో
# 'డ్రాగన్'

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న 'డ్రాగన్' మూవీ మళ్ళీ లైన్ లోకి వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన యాక్షన్ ఘట్టాలను హైదరాబాద్ శివార్లలోని ఓ స్టూడియోలో చిత్రీకరిస్తున్నట్టు తెలిసింది. ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్  ఇందులో హీరోయిన్ గా నటిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మిస్తోంది. సినిమా సెట్స్ పై ఉండగా కొన్ని రకాల సమస్యలు రావడంతో ప్రాజెక్ట్ కు మధ్యలో బ్రేక్ పడిందనే భావనకు ఇటు ప్రేక్షకులు, అటు ఎన్టీఆర్ అభిమానులు వచ్చారు. అయితే మొత్తానికి వాటన్నింటినీ పరిష్కరించుకుని చిత్ర బృందం షూటింగ్ స్టార్ట్ చేసింది.

ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో జరుగుతున్న ఫైటింగ్ సీన్స్ పూర్తి కాగానే విదేశాలలో షూటింగ్ చేస్తారని తెలుస్తోంది. అందుకోసమే ఇటీవల సినిమాటోగ్రాఫర్ భువన గౌడ జోర్డాన్ వెళ్ళి అక్కడ కొన్ని లొకేషన్స్‌ను ఫైనలేజ్ చేశారని వార్తలు వచ్చాయి.  ఈ ఏడాదిలోనే 'డ్రాగన్'గా ఎన్టీఆర్ తన అభిమానులను పలకరించనున్నాడు.

# మెగాస్టార్‌కు సర్జరీ?

మెగాస్టార్ చిరంజీవికి సర్జరీ జరిగినట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఆయన మోకాలి నొప్పితో బాధపడుతున్నారట. సర్జరీ కోసం విదేశాలకు వెళ్లాలని వైద్యులు తెలిపినా.. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా షూటింగ్ మిగిలి ఉండడంతో దాన్ని ఫినిష్ చేయడానికి కొంత సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మోకాలి నొప్పితోనే ఈ సినిమాలో చిరు డ్యాన్స్ చేసినట్లు సమాచారం. ఇక సినిమా షూటింగ్ అయ్యాక ఇప్పుడు సర్జరీ చేయించుకున్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. అందుతున్న సమాచారం ప్రకారం చిరు సర్జరీ విజయవంతంగా పూర్తయినట్టు తెలుస్తోంది. దీంతో మెగా అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. చిరు త్వరగా కోలుకొని ఇండియా తిరిగి రావాలని దేవుడికి ప్రార్ధనలు చేస్తున్నారు. ఇక 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా రిలీజ్ కు ఇంకా వారం సమయమే ఉంది. దీంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగాన్ని పెంచేశారు. ఈవారంలోనే ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జరగబోతున్న విషయం విదితమే. ఆ ఈవెంట్ లోపు చిరు ఇండియాకు చేరుకుంటాడని తెలుస్తోంది. కేవలం ఈవెంట్స్ మాత్రమే కాకుండా అనిల్ తో కలిసి అన్ని ప్రమోషన్స్ కి చిరు అటెండ్ కానున్నాడు.



# రణ్‌వీర్, కల్యాణి ప్రియదర్శన్ కాంబోలో 'ప్రళయ్'?

గత ఏడాది ధురంధర్, లోకా సినిమాలతో సంచలన విజయాలు అందుకున్న రణ్‌వీర్ సింగ్, కల్యాణి ప్రియదర్శన్ కాంబినేషన్ కుదిరిందా.. ఈ వార్త ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రణవీర్ సింగ్ హీరోగా నటిస్తున్న జాంబీ థ్రిల్లర్ 'ప్రళయ్' సినిమాలో హీరోయిన్‌గా కల్యాణి ప్రియదర్శన్ పేరు ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. జై మెహతా దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా ఈ ఏడాది సమ్మర్‌లో షూటింగ్ ప్రారంభం కానుంది.

ఇటీవల విడుదలైన 'ధురంధర్' ఘనవిజయం సాధించడంతో రణవీర్ సింగ్ తన కెరీర్ విషయంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారని టాక్. ఇప్పటికే ప్రకటించిన 'డాన్ 3'ని కొంతకాలం పక్కన పెట్టి, డిఫరెంట్ కాన్సెప్ట్ ఉన్న సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నారట. అందులో భాగంగానే జాంబీ జానర్ లో తెరకెక్కుతున్న 'ప్రళయ్'పై ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. మరో వైపు, 'లోకా: చాప్టర్ 1' సినిమా కల్యాణి ప్రియదర్శన్ కెరీర్‌లో ఒక పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలి చింది.ఆమె నటనకు మంచి రివ్యూస్ రావడంతో పాటు, సినిమా బాక్సా ఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లు సాధించింది. ప్రస్తుతం నటనకు స్కోప్ ఉన్న పాత్రల కోసం చూస్తున్న కల్యాణికి, 'ప్రళయ్' లాంటి సినిమా బాలీవుడ్ ఎంట్రీకి మంచి అవకాశంగా మారవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. 'ప్రళయ్' సినిమా కోసం బాలీవుడ్, సౌత్ నుంచి పలువురు హీరోయిన్ల పేర్లను పరిశీలించిన మేకర్స్ చివరికి 'లోకా: చాప్టర్ 1'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న కల్యాణిపైనే ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఆ సినిమాలో ఆమె నటనకు వచ్చిన ప్రశంసలు, బాక్సాఫీస్ వద్ద సినిమా సాధించిన విజయం ఈ నిర్ణయానికి కారణంగా చెబుతున్నారు. తమ తమ ఇండస్ట్రీల్లో మంచి హిట్స్‌తో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఈ సమయంలో రణవీర్ సింగ్, కల్యాణి ప్రియదర్శన్ కాంబినేషన్ నిజమైతే, 'ప్రళయ్'పై హైప్ మరింత పెరగడం ఖాయం.

